


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ : విశాఖపట్నం పబ్లిషర్ : కంచర్ల ఉపేంద్ర సంపుటి : 01 సంచిక : 43 శనివారం 27 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : కంచర్ల అచ్యుతరావు పేజీలు : 12 వెల రూ :7.00

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గూంటూరు, ప్రకాశం,నెల్లూరూ, కర్నూలు, ఆనంతపురం ,చిత్తూరు కడప, హైదరాబాద్

## ఫార్మా రంగంపై ట్రంప్ బాంబ్

బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాలపై
100 శాతం సుంకాలు
అక్టోబర్ 1 నుంచి అమల్లోకి..
భారత్‌పై ప్రభావం తక్కువే..



2లో

## రాష్ట్రానికి మరో రెండు యూనివర్సిటీలు



**రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీ : సిఎం చంద్రబాబు**

**నియోజకవర్గాల అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టిసారించాలి**

**4.7 లక్షల ఉద్యోగాలు కల్పించాం**

**అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి (మనసులోమాట)సెప్టెంబర్26: రాష్ట్రంలో లాజిస్టిక్స్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. లాజిస్టిక్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కేటాయించేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై శుక్రవారం శాసనసభలో జరిగిన చర్చలో సిఎం మాట్లాడారు. లాజిస్టిక్స్ కల్పనతో ఆర్థికాభివృద్ధి జరుగుతుందని వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా వంటి వాటిని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే రంగాలను విస్తృతం చేయాల్సి ఉందన్నారు. దేశంలో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షలు కోట్లుగా ఉందని, జిడిపిలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని సిఎం వెల్లడించారు. రవాణా రంగంలో రహదారి ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందన్నారు. వస్తు రవాణా తూర్పు కోస్తా తీరంలోనే మన రాష్ట్రం కీలకంగా మారిందని, లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్స్‌లో రైలు, రోడ్డు, జలరవాణా తోపాటు పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందన్నారు. మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా కార్గో రవాణా చేస్తే వ్యయం తగ్గుతుందని ఆయన తెలిపారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టిమ్‌లో మౌలిక సదుపాయాలే మిగతా 2

## బీహార్ మహిళల ఖాతాల్లో 10వేలు

**ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ప్రారంభం**
**వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని**



2లో

## ఏయూలో విద్యార్థుల ఆందోళన



విశాఖపట్నం,(మనసులోమాట)సెప్టెంబర్26: ఏయూ లో విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉధృతమైంది. శాతవాహన హాస్టల్లో బీఎడ్ చదువుతున్న విద్యార్థి సాయివెంకట మణికంఠ గుండెపోటుతో చనిపోయాడు. దీంతో ఏయూలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. ఏయూ డిస్పెన్సరీలో సరైన పరికరాలు లేవని, అంబులెన్స్ లో ఆక్సిజన్ ప్రాథమిక మిగతా 2

## ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ: మంత్రి నారా లోకేశ్



అమరావతి,(మనసులోమాట)సెప్టెంబర్26: అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీలో 2019-24 నడుమ జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ శాసనసభలో మిగతా 2

## వాంగ్‌చుక్ అరెస్టు

**లడఖ్ అల్లర్ల వెనుక వాంగ్ చుక**
**పాత్ర ఉందన్న హెూం మంత్రిత్వ శాఖ**
**ఎన్ఎస్ఏ చట్టం కింద అదుపులోకి తీసుకున్న పోలీసులు**



2లో







మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## బీహార్ మహిళల ఖాతాల్లో 10వేలు

పాట్నా, సెప్టెంబర్ 26: పాట్నా: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ఆర్జేడీపై తీవ్ర విమర్శలు చేశారు. తమ పాలనలో బీహార్ మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, లాలూ ప్రసాద్ నేతృత్వంలోని పార్టీ, దాని మిత్రదేశాలు తూర్పు రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి రాకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజననఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించిన తర్వాత మోడీ బీహార్ మహిళలను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ యోజన కింద రాష్ట్రంలోని 75 లక్షల మంది మహిళలు జీవనోపాధి కార్యకలాపాల కోసం ఒక్కొక్కరికి రూ. 10,000 అందుకున్నారని తెలిపారు. "ఆర్జేడీ పాలనలో బీహార్ మహిళలు చాలా బాధపడ్డారు.. రోడ్లు లేవు, శాంతిభద్రతలు దయనీయంగా ఉన్నాయి.. కానీ ఇప్పుడు నితీష్ కుమార్ ప్రభుత్వంలో చట్టబద్ధమైన పాలన నడుస్తున్నందున మహిళలు సురక్షితంగా, భద్రంగా ఉన్నారని భావిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారుఅందువల్లే ఆర్జేడీ, దాని మిత్రదేశాలు ఎప్పటికీ అధికారంలోకి రాకుండా చూసుకోవాలి" అని మోడీ పిలుపునిచ్చారు. బీహార్‌లోని ఎన్‌డీఏ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం కృషి చేస్తోందని చెబుతూ, రాష్ట్రంలో త్వరలో దేశంలోనే అత్యధిక సంఖ్యలో 'లఖ్‌పతి దీదీలు' ఉంటారని వెల్లడించారు. ఈ పథకం కింద 75 లక్షల మంది లబ్ధిదారులకు అదనంగా రూ. 2 లక్షలు, వ్యవస్థాపక నైపుణ్యాల మెరుగుదలకు శిక్షణ లభిస్తాయని సూచించారు. "బీహార్ మహిళలకు ఇప్పుడు ఇద్దరు సోదరులు ఉన్నారు, నితీష్, మోడీ, వారు వారి అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నారు" అని తెలిపారు. ఉజ్వల యోజన, 8.5 కోట్ల మంది బీహార్ ప్రజలకు ఉచిత రేషన్, ఆయుష్మాన్ భారత్(వంటి కార్యక్రమాలు రాష్ట్ర నివాసితుల జీవితాలను మెరుగుపరిచాయని ప్రధాని మోదీ అన్నారు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ కొత్త పథకాన్ని ప్రారంభించడం ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. ఎందుకంటే ఓటర్లలో మహిళలు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. ఈ ఏడాది చివర్లో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే.

## ఏయూలో విద్యార్థుల ఆందోళన

మొదటి పేజీ తరువాయి

చికిత్సకు సంబంధించిన పరికరాలు లేవని అవి ఉండి ఉంటే విద్యార్థి చనిపోయేవాడు కాదని దానికి కారణమైన వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్ లు రాజీనామా చేయాలని విద్యార్థుల ఆందోళన చేపడుతున్నారు. వారికి మద్దతుగా ఏబీవీపీ రంగంగలోకి దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. వీసీ బంగ్లా ముందు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగిన విద్యార్థులును అదుపుచేయడానికి పోలీసులు వచ్చారు. లోపలికి వెల్లకుండా తాళ్లతో అడ్డుకున్నారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. అనవసరంగా ఓ నిండుప్రాణాన్ని అధికారులు బలితీసుకున్నారని ఆవేదన చెందారు.సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధోళనకు దిగిన ఏయూ విద్యార్థులు నిరసన విరమించారు. జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా కోపరేటివ్ సొసైటీ అధికారిణి త్రివేణి వర్సిటీకి వచ్చి విద్యార్థులతో చర్చించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, మరొక వైద్య నిపుణుడితో కలిసి కమిటీ వేస్తున్నట్లు ఆమె చెప్పారు. దసరా సెలవులు పూర్తయ్యేలోగా డిస్పెన్సరీకి సంబంధించి అన్నీ పూర్తి స్థాయిలో సమకూర్చేందుకు అంగీకరించారు. విద్యార్థులు 10 డిమాండ్లు తమ ముందుంచారని, వాటిని పరిశీలించి దసరా సెలవులు పూర్తయ్యేలోపు పరిష్కరిస్తామని వీసీ హామీ ఇచ్చారు.

# ఫార్మా రంగంపై ట్రంప్ బాంబ్

న్యూఢిల్లీ, (మనసులోమాట)సెప్టెంబర్26: అక్టోబర్ 1 నుంచి అమెరికా దిగుమతి చేసుకోబోయే బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాలపై 100 శాతం సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్‌లో ప్రకటించారు. 'అమెరికాలో కర్మాగారాలు నిర్మించే కంపెనీలు కాకుండా మిగతా కంపెనీలు ఉత్పత్తి చేసే బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాలపై 100 శాతం దిగుమతి పన్ను విధిస్తా' అని పేర్కొన్నారు.ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభించినా లేదా నిర్మాణంలో ఉన్నా ఈ సుంకాలు వర్తించవని తెలిపారు. దేశీయ తయారీని ప్రోత్సహించడం, ప్రభుత్వ బడ్జెట్ లోటును తగ్గించడంతో పాటు జాతీయ భద్రత కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధ్యక్షుడు వివరించారు. ఔషధాలు మాత్రమే కాకుండా కిచెన్ కేబినేట్స్, ఫర్నిచర్, భారీ ట్రక్కుల వంటి వస్తువులు దిగుమతి చేసుకున్నా సుంకాలు వర్తిస్తాయన్నారు.కొత్తగా విధించిన సుంకాలను అక్టోబర్ 1నుంచి



అమలు చేయనున్నారు. ఈ సుంకాలతో భారతీయ ఫార్మా రంగం మాత్రమే కాకుండా ప్రపంచ ఫార్మా రంగం కుదుపునకు గురికావడం ఖాయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే అనేక రకాల ఉత్పత్తులపై సుంకాలు వేసిన ట్రంప్ తాజాగా ఔషధాలను కూడా వదలకపోవడం గమనార్హం.

### భారతీయ ఫార్మా రంగానికి నష్టం లేదు

ట్రంప్ తాజాగా జారీ చేసిన ఉత్తర్వులతో భారతీయ ఫార్మా రంగానికి ఇప్పటికిప్పుడు వచ్చిన నష్టమేమీ లేదని కొద్ది మంది చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనలో బ్రాండెడ్, పేటెంట్ మందులకే సుంకాలు వర్తిస్తాయన్నారు. భారత్ ఎక్కువగా జనరిక్ మందులనే అమెరికాకు ఎగుమతి చేస్తుంది.

జనరిక్ ఉత్పత్తులకు సుంకాల నుంచి మినహాయింపును ఇచ్చినా ఫార్మా రంగం వల్ల అమెరికా జాతీయ భద్రత ప్రమాదంలో పడిందని ట్రంప్ ప్రకటించారు. దీంతో ఔషధ కంపెనీలపై అక్కడి ప్రభుత్వం దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది.భారతీయ ఫార్మా రంగంపై ఇప్పటికిప్పుడు ప్రభావం పడకపోయినా కానీ భవిష్యత్‌లో ప్రభావం పడే అవకాశం ఉంది. చాలా మట్టుకు భారతీయ ఫార్మా కంపెనీలకు అమెరికానే అతిపెద్ద మార్కెట్. ఫార్మాస్యూటికల్స్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లెక్కల ప్రకారం.. 2024 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తం 27.9 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేయగా.. అందులో 9 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులు అగ్రరాజ్యానికే వెళ్లాయి. అమెరికాలో వినియోగించే జనరిక్ మందుల్లో 45 శాతానికి పైగా భారతీయ కంపెనీలకు చెందినవే కావడం గమనార్హం.

## రాష్ట్రానికి మరోరెండు యూనివర్సిటీలు

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, ఇందుకోసం బ్లూప్రింట్ తయారుచేసి వ్యయం తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు సిఎం పేర్కొన్నారు. లాజిస్టిక్స్ అంశంలో మెర్స్ అండ్ మార్క్స్ సంస్థ రాష్ట్రానికి సహకారం అందించేందుకు ముందుకొచ్చిందన్నారు. ప్రస్తుతం 3 లక్షల మంది ఎలాంటి శిక్షణ లేకుండానే లాజిస్టిక్స్ రంగంలో పనిచేస్తున్నారన్నారు.

15 నెలల కూటమి పాలనలో ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో కలిపి మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామని సిఎం చంద్రబాబు శాసనసభ వేదికగా వెల్లడించారు. మెగా డిఎస్సి ద్వారా 15,941, వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100, స్కిల్ డెవలప్‌మెంట్, జాబ్ మేళాల ద్వారా 92,149, వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా 5,500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు సిఎం తెలిపారు. ప్రైవేటు రంగంలో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం, ఐటి, ఎంఎస్ఎంఇలు, పునరుత్పాదక విద్యుత్ రంగాల్లో కలిపి 3.48 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించినట్లు సిఎం తెలిపారు. ఉద్యోగుల వివరాలన్నింటినీ త్వరలో పోర్టల్ ద్వారా కూడా వెల్లడిస్తామన్నారు.

విశాఖలో ఏవియేషన్ యూనివర్సిటీ

విశాఖపట్నంలో ఏవియేషన్ రంగంలోనూ ఒక యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తాము భావిస్తున్నట్లు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏరోస్పేస్, డిఫెన్స్, ఆటోమొబైల్, ఎనర్జీ, ఆగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటి లైఫ్ సైన్సెస్ రంగాలపై దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. 2026 నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఆపరేషనల్ ఎయిర్‌పోర్టుగా మారుతుందన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో 14,966 కిలోమీటర్ల రహదారులను రూ.4,500 కోట్లతో త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు. హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు నగరాలను కలుపుతూ ఎలివేటెడ్ హైస్పీడ్ కారిడార్ (బుల్లెట్ ట్రైన్) ప్రాజెక్టు కూడా వస్తుందన్నారునియోజకవర్గాల్లో జరిగే జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ల ప్రాజెక్టులపై స్థానిక ప్రజా ప్రతినిధులు శ్రద్ధపెట్టాలని, అవి మనవి కావనే అభిప్రాయంతో ఆయా పనులపై అశ్రద్ధ చేయొద్దని ఎమ్మెల్యేలు, మంత్రులకు సిఎం సూచించారు. రైల్వేల్లో హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగుతున్నాయన్నారు.

## ఎస్కేయూ అక్రమాలపై విచారణకు కమిటీ: మంత్రి నారా లోకేశ్

మొదటి పేజీ తరువాయి

తెలిపారు. కంప్యూటర్ల కొనుగోలులో దుర్వినియోగం, యూనివర్సిటీ వాహనాలను వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం, నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు, నియామకాలు, రిక్రూట్‌మెంట్‌లో రూల్స్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంపై కమిటీ వేస్తామన్నారు. వంద రోజుల్లో నివేదిక తెప్పించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభ్యులు ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ... పారదర్శకంగా విశ్వవిద్యాలయాలు నడిపించాలనే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ఉందని తెలిపారు. గురువారం ఆంధ్రా యూనివర్సిటీలో ఒక విద్యార్థి ఫిట్స్‌తో చనిపోయారని.. దీనిపై కొన్ని విద్యార్థి సంఘాలు ఆందోళన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వపరంగా ఎలాంటి తప్పు లేకపోయినా రాజకీయాలు చేయడం సరికాదని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా యూనివర్సిటీ వీసీలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రా యూనివర్సిటీని టాప్ -100 వర్సిటీల్లో ఒకటిగా తీర్చిదిద్దే బాధ్యతను ముఖ్యమంత్రి తనకు అప్పగించారని పేర్కొన్నారు. కొంతమంది వారి స్వార్థం కోసం కావాలని విశ్వవిద్యాలయాల్లో గొడవలు సృష్టించడం బాధాకరమన్నారు.పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలురాష్ట్రంలో భవనాలు లేని పాలిటెక్నిక్ కళాశాలలకు నూతన భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లు మంత్రి నారా లోకేశ్ (%చీుఖీు ూశీనివంష్ట్ర%) శాసనసభలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రెండు కళాశాలల భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. చోడవరం, పొన్నూరు, బేతంచర్ల, మైదుకూరు, గుంతకల్లు కాలేజీలకు భూములు కేటాయించామని.. మచిలీపట్నం, కేఆర్ పురం, అనపర్తిలో త్వరలో కేటాయిస్తామని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎంపీ లాడ్స్, సీఎస్ఆర్ నిధులను అనుసంధానించి సొంత భవనాల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పాలిటెక్నిక్‌లలో అడ్మిషన్లు 70శాతంగా ఉన్నాయన్నారు. కన్వెన్షనల్ కోర్సులకు ఎవరూ రావడం లేదని.. వాటిని రీడిజైన్ చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

## వాంగ్‌చుక్ అరెస్టు

లడఖ్,(మనసులోమాట)సెప్టెంబర్26: లడఖ్ ప్రత్యేక రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి విరమించిన ప్రముఖ పర్యావరణ వేత్త సోనమ్ వాంగ్ చుక్‌ను శుక్రవారం జాతీయ భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) కింద లేహ్‌లో పోలీసులు అరెస్ట్ చేశారు. బుధవారం లేహ్‌లో తీవ్ర స్థాయిలో అల్లర్లు జరిగాయి. ఈ అల్లర్లలో నలుగురు చనిపోగా.. 70 మందికి పైగా గాయపడ్డారు. ఈ హింసాత్మక అల్లర్లకు సోనమ్ వాంగ్ చుక్ వ్యాఖ్యలే కారణమని హోం మంత్రిత్వ శాఖ ఆరోపించిందిసరైన నిబంధనలు పాటించడం లేదంటూ వాంగ్ చుక్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ గురువారం చర్యలు తీసుకుంది. ఎన్జీవో పనితీరులో తీవ్ర ఆర్థిక అవకతవకలను గుర్తించామని ఫారిన్ ఫండింగ్ లైసెన్స్‌ను రద్దు చేసిందిహోం మంత్రిత్వ శాఖ చర్యలపై వాంగ్‌చుక్ అసహనం వ్యక్తం చేశారు. సమస్యకు పరిష్కారం చూపకుండా ఇలా చేయడం తెలివి తక్కువ పనిఅంటూ ఆరోపించారు. కాగా శుక్రవారం పోలీసులు జాతీయ భద్రత చట్టం ఎన్ఎస్ఏ చట్టం కింద ఆయన్ను అరెస్ట్ చేయడం గమనార్హం. ఈ చట్టం కింద అరెస్ట్ అయినవారికి బెయిల్ లభించడం చాలా కష్టం.

### తిరుపతి ప్రసాదం వివాదంలో
## హైకోర్టు తీర్పుపై 'సుప్రీం' స్టే



-న్యూఢిల్లీ (మనసులోమాట)సెప్టెంబర్26: తిరుమల తిరుపతి దేవస్థానంలో 'ప్రసాదం' తయారీకి 'కల్తీ నెయ్యి' వినియోగించారనే వివాదంపై దర్యాప్తులో సిబిఐ.. సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించిందని పేర్కొంటూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు శుక్రవారం సస్పెండ్ చేసింది. సిట్‌లో లేని అధికారి విచారణలో పాల్గనడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీన్ని విచారించిన హైకోర్టు సిబిఐ డైరెక్టరు నేతృత్వంలో సిట్‌ను తప్పుపడుతూ ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సిబిఐ సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవారు నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించింది. సిబిఐ డైరెక్టరుపై చర్య తీసుకుంటూ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె వినోద్ చంద్రన్, ఎన్‌వి అంజరియాతో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసింది. 'మొత్తం దర్యాప్తును సిబిఐ డైరెక్టరు పర్యవేక్షిస్తున్నప్పుడు, సిట్ దర్యాప్తును మరొక అధికారికి అప్పగించడంలో తప్పు లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. 'సిట్ ఒక నిర్దిష్ట అధికారిని నియమించాలనుకుంటే, దానిలో తప్పు ఏమిటి' అని ధర్మాసనం ప్రశ్నించింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సిబిఐ డైరెక్టరు, సిట్‌తో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించారని పేర్కొన్నారు. అనంతరం ప్రతివాదులు తమ కౌంటర్ దాఖలు చేయాలని ధర్మాసనం సూచించింది.

## ట్రంప్‌తో పాక్ ప్రధాని భేటీ -

వాషింగ్టన్ (మనసులోమాట)సెప్టెంబర్26: అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ గురువారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్క్ రూబియో కూడా పాల్గన్నారు. ఈరోజు గొప్ప నాయకులు వస్తున్నారు, వారితో ఇక్కడే సమావేశం జరుగుతుందంటూ సమావేశానికి ముందు ట్రంప్ విలేకర్లతో వ్యాఖ్యానించారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంగళవారమే ట్రంప్, షరీఫ్ సమావేశమయ్యారు. అమెరికా, పాకిస్తాన్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో దాదాపు గంటా 20 నిముషాలు పాటు ఈ సమావేశం సాగింది. ఓవల్ ఆఫీసులో జరిగిన ఈ సమావేశానికి మీడియాను దూరంగా వుంచారు. అమెరికా అధ్యక్షుడితో షరీఫ్ మొదటి సమావేశం ఇదే. 2019లో ఇమ్రాన్ ఖాన్ తర్వాత ఇంతవరకు పాక్ ప్రధాని ఎవరూ ఓవల్ ఆఫీసులో అడుగుపెట్టలేదు. ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లతో పాటు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

# బీసీ కోటాకు జీవో

**42% రిజర్వేషన్లు కల్పిస్తూ బీసీ సంక్షేమశాఖ ప్రత్యేక ఉత్తర్వులు**

**పంచాయతీరాజ్ శాఖ నుంచీ నోటిఫికేషన్ జారీ**

**ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లకు ప్రత్యేక మార్గదర్శకాలు**

హైదరాబాద్,(మనసులోమాట)సెప్టెంబర్26: బీసీ సామాజికవర్గాల దశాబ్దాల కల నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. బీసీ రిజర్వేషన్లపై చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేకమైన జీవో నెంబర్ 09ను జారీ చేసింది. ఈ నిర్ణయంతో దాదాపు రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమమైంకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నాటి నుంచి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తుంది. ప్రత్యేక జీవో విడుదలతో ప్రభుత్వం చేసిన కృషికి ఫలితం లభించ నున్నది. బీసీలకు రిజర్వేషన్ అమలే లక్ష్యంగా రాష్ట్రంలో బీసీల సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యంపై ప్రభుత్వం లోతైన అధ్యయనం చేప ట్టింఈ క్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ బుసాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలోని ఏక సభ్య కమిషన్ బీసీల వెనుకబాటుతనంపై సమగ్ర అధ్య యనం చేసి, కీలక సిఫార్సులు చేసింది. రాష్ట్ర జనాభాలో బీసీలు 56.33 శాతం ఉన్నప్పటికీ, వారికి రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉంద ని కమిషన్ నివేదిక వెల్లడించింది. 2024, ఫిబ్రవరిలో నిర్వహించిన సామాజిక, -ఆర్థిక, విద్యా, రాజకీయ, కుల సర్వే సైతం రాష్ట్రంలో బీసీల జనాభా 56.33 శాతంగా ఉందని, కానీ స్థానిక సంస్థల్లో వారికి కేవలం 34 శాతం రిజర్వేషన్లు మాత్రమే లభిస్తున్నాయని తేల్చిందిభారత రాజ్యాంగంలోని అధికరణలు 243డీ (6), 243టీ(6) స్థానిక పంచాయతీలు, మున్సిపాలిటీల్లో బీసీలకు సీట్లు, చైర్‌పర్సన్ స్థానాల్లో రిజర్వేషన్లు కల్పించే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి కల్పిస్తున్నాయి. ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, 'తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (రిజర్వేషన్స్ ఆఫ్ సీట్స్ ఇన్ రూరల్ అండ్ అర్బన్ లోకల్ బాడీస్) బిల్లు, 2025 (ఎల్‌ఏ బిల్ నెం.04 ఆఫ్ 2025)'ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. దీనికి అన్ని రాజకీయ పార్టీల నుంచి ఏకగ్రీవ మద్దతు లభించడంతో, రిజర్వేషన్లు చట్టబద్ధత పొందాయి. పంచాయతీలు, మున్సిపాలిటీల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన, బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా, రాజకీయ వెనుకబాటుత నం నివారణ, బీసీల శ్రేయస్సు, సాధికారత, సమాన హక్కులు సాధించడమే లక్ష్యంగా ప్ర భుత్వం జీవో విడుదల చేసింది. ఈ 42 శాతం రిజర్వేషన్లు గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లతో పాటు పట్టణ స్థానిక సంస్థలైన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూడా వర్తిస్తాయి.దీని ద్వారా బీసీ వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు ఎన్నికై, స్థానిక పరిపాలనలో క్రియాశీలకంగా పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఇది ప్రజాస్వామ్య వికేంద్రీకరణను మరింత బలోపేతం చేస్తుందని, పాలనలో బీసీల భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా మరింత సమగ్రమైన, సమర్థవంతమైన పాలన సాధ్యమవు తుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.పంచాయతీరాజ్ శాఖ సైతం..రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నం.41 ద్వారా మండల ప్రజా పరిషత్‌లు(ఎంపీపీ), జిల్లా ప్రజా పరిషత్‌లు(జడ్పీపీ) చేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారుబీసీ సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం సీట్లు, పదవులు రిజర్వ్ చేయనున్నట్టు జీవోలో పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబాటుతనం, కోటా స్వభావం, చిక్కులపై సమకాలీన కఠినమైన విచారణ నిర్వహించడానికి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఈ రిజర్వేషన్లు ఖరారు చేసినట్టు తెలిపారుతెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం- సెక్షన్లు 9, 17, 146, 147, 175, 176లను సవరించడం ద్వారా ఈ రిజర్వేషన్లను కల్పించినట్టు స్పష్టం చేశారు. ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, జడ్పీ చైర్‌పర్సన్లకు ఎస్టీ, ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు ఆయా వర్గాల జనాభా నిష్పత్తి ఆధారంగా కేటాయించనున్నట్టు వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తిని 2011 జనాభా లెక్కల ఆధారంగా, బీసీ జనాభా నిష్పత్తిని 2024 సీపెక్ సర్వే నివేదిక ఆధారంగా నిర్ణయిస్తారని పేర్కొన్నారుసీట్ల రిజర్వేషన్ మొదటి సాధారణ ఎన్నికల నుంచి రొటేషన్ పద్ధతిలో జరుగుతుంది. రాబోయే ఎన్నికలను చట్టం ప్రకారం రెండో సాధారణ ఎన్నికలుగా పరిగణిస్తారు. 2019 ఎన్నికల తర్వాత కొత్తగా నోటిఫై చేసిన స్థానాలకు, ప్రస్తుత ఎన్నికలను మొదటి సాధారణ ఎన్నికలుగా పరిగణిస్తారు. గతంలో చేసిన రిజర్వేషన్లు పరిగణనలోకి రావని ఉత్తర్వుల్లో పేర్కొన్నారుఅదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలలోని మహిళలకు రిజర్వేషన్లు లాటరీ పద్ధతి ద్వారా కేటాయించను న్నట్టు జీవోలో స్పష్టం చేశారు. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని డైరెక్టర్, రాష్ట్ర ఎన్నికల అథారిటీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అథారిటీలను ఆదేశించారు.

**సర్పంచ్, వార్డు మెంబర్లకు జీవో నం.42**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పంచాయతీరాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. జీవో నం.42 ద్వారా సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), వెనుకబడిన తరగతులు (బీసీ), మహిళలకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సర్పంచులు, వార్డు మెంబర్లకు ఎస్టీ, ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు సీపెక్ సర్వే నివేదిక జనాభా



సర్పంచులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తిని 2011 జనాభా లెక్కల ఆధారంగా, బీసీ జనాభా నిష్పత్తిని 2024 సీపెక్ సర్వే నివేదిక ఆధారంగా నిర్ణయిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీల్లోని మహిళలకు రిజర్వేషన్లు లాటరీ పద్ధతి ద్వారా కేటాయించనున్నట్టు జీవోలో స్పష్టం చేశారు. దీనికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని డైరెక్టర్, రాష్ట్ర ఎన్నికల అథారిటీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, హైదరాబాద్, జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అథారిటీలను ఆదేశించారునేడు కీలక సమావేశం.. ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేయడం ద్వారా బీసీ రిజర్వేషన్లపై స్పష్టత రావడంతో, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధమైంది. శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సహా ఉన్నతాధికారులు హాజరుకానున్నారుపంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే రాష్ట్రంలో గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత ప్రణాళికను విడుదల చేసింది. తెలంగాణలో 12,760 పంచాయతీలు, 1,12,534 వార్డులు, 565 జడ్పీటీసీలు, 5,763 ఎంపీటీసీ స్థానాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నారు. అనంతరం పరోక్షంగా 565 మండల పరిషత్‌లు, 31 జిల్లా పరిషత్‌లకు చైర్‌పర్సన్ల ఎన్నికలను నిర్వహిస్తారు. కాగా ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు చేయడానికి వీలుగా, పంచాయత్‌రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలు ఈ జీవోను అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్, ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయం. బీసీలను రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో అభివృద్ధి చేయాలన్న కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనం. అగ్రవర్ణమైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం బీసీ రిజర్వేషన్ల అమలుకు అహర్నిశలు కృషిచేశారు. బీసీ సమాజం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరఫున వారికి కృతజ్ఞతలు. ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా, సామాజిక న్యాయాన్ని సాధించేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ, ప్రభుత్వం జీఓ ఇవ్వడం చరిత్రలో మరో మైలురాయి. ఇది వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి, రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్‌కు భరోసా. ఇకపై స్థానిక సంస్థల్లో బీసీలకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి.

## భారత సైన్యానికి
# మరింత 'తేజస్సు'



దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్26: భారత సైన్యానికి మరింత గగనతల 'తేజస్సు' రానుంది. ఇందుకోసం తేలికపాటి స్వదేశీ యుద్ధ విమానాలైన (ఎల్‌సీఏ) తేజస్‌లను కొనుగోలు చేసేందుకు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్)తో రక్షణశాఖ గురువారం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.62,370 కోట్లు. ఒప్పందంలో భాగంగా మొత్తం 97 ఎంకే1ఏ విమానాలను హెచ్‌ఏఎల్ అందించనుంది. ఇందులో ఫైటర్ జెట్లు 68, శిక్షణకు వినియోగించే రెండు సీట్ల విమానాలు 29 ఉన్నాయి. 2027-28 నుంచి ఈ విమానాల అందజేత ప్రారంభమవుతుంది. ఆరేళ్లలో అన్ని విమానాలు భారత సైన్యానికి అందుతాయి. శుక్రవారం నుంచి నిష్క్రమించనున్న మిగ్-21 యుద్ధ విమానాల స్థానంలో వీటిని సైన్యం వినియోగించనుంది. హెచ్‌ఏఎల్‌తో రక్షణశాఖకు ఇది రెండో ఒప్పందం. రూ.48వేల కోట్లతో 83 తేజస్ యుద్ధ విమానాల సమీకరణకు 2021 ఫిబ్రవరిలో తొలి ఒప్పందం కుదిరింది. ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) నుంచి ఆమోదం లభించిన నెల రోజుల్లో ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు రక్షణశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ ఒప్పందంవల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా 11,750 ఉద్యోగాల సృష్టి జరుగుతుందని తెలిపింది.

# అమెరికా ప్రసంగం వివాదం..
## హైకోర్టులో రాహుల్ గాంధీకి చుక్కెదురు



దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్26: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. తన వ్యాఖ్యలపై దర్యాప్తునకు వారణాసి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో రాహుల్ వ్యాఖ్యలపై విచారణకు మార్గం సుగమమయ్యింది. గతేడాది అమెరికా పర్యటనలో ఓ వర్గాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై వారణాసి ప్రత్యేక కోర్టు రివిజన్ పిటిషన్‌ను స్వీకరించింది. దీనిని సవాలు చేస్తూ రాహుల్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా..తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం దానిని తోసిపుచ్చిందిఅమెరికా పర్యటనలో భాగంగా గతేడాది వర్జీనియాలో భారతీయ సంతతి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ గాంధీ కొన్ని వర్గాలు, భాషలు, మతాలను ఆర్‌ఎస్‌ఎస్ అభద్రతా భావానికి గురిచేస్తోందని ఆరోపించారు. ఇలా భారత్‌లో మత స్వేచ్ఛపైనే పోరాటం జరుగుతోందని, రాజకీయాల గురించి కాదన్నారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. ముందు కూర్చొన్న వారిలో తలపాగాతో ఉన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ- సిక్కులు తలపాగాలు, కడియాలు ధరించవచ్చా? వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా? అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకూ ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. ఈ వ్యాఖ్యలను భాజపా తీవ్రంగా తప్పుపట్టింది.

# చాలా దేశాల్లో
# అవసరమైనంత శ్రామిక శక్తి లేదు
## విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్




దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్26: ప్రపంచ దేశాలకు గ్లోబల్ వర్క్‌ఫోర్స్ అవసరం ఉందని.. దానినుంచి అవి తప్పించుకోలేవని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ వ్యాఖ్యానించారు. చాలా దేశాల్లో జనాభా పరిస్థితుల కారణంగా డిమాండ్‌ను కూడా పూర్తి చేసుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎట్ ది ఆర్ట్ ఆఫ్ డెవలప్‌మెంట్: ఎయిడ్, ట్రేడ్, అండ్ డెవలప్‌మెంట్' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు"గ్లోబల్ వర్క్‌ఫోర్స్ ఎక్కడ ఉండాలన్నది రాజకీయంగా చర్చనీయాంశం. కానీ, దానికి ప్రత్యామ్నాయం లేదు. ఆయా దేశాల్లో డిమాండ్.. అక్కడి జనాభాను చూడండి. అందుకే చాలాచోట్ల డిమాండ్‌కు తగినంత శ్రామికశక్తి లేదు. ఇది వాస్తవం. దానినుంచి మీరు తప్పించుకోలేరు. అందుకే మనం మరింత సమర్థవంతమైన, సమకాలీన శ్రామిక శక్తిని సృష్టించాలి. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ ముందున్న అతిపెద్ద సవాలు ఇదిభారత సైన్యానికి మరింత 'తేజస్సుప్రపంచంలోని దేశాల మధ్య విభిన్నమైన వాణిజ్య ఒప్పందాలను మనం చూడబోతున్నాం. ఇతర పరిస్థితుల్లో తీసుకోలేని నిర్ణయాలను కూడా అమలుచేయడం చూడబోతున్నాం. భౌతిక, డిజిటల్ కారణాలతో నేడు వాణిజ్యం చాలా సులభమైపోయింది. మెరుగైన రోడ్లు, షిప్పింగ్, ఎన్నడూ లేనంత సరళమైన వాణిజ్య విధానాలు ఉన్నాయి" అని పేర్కొన్నారు. ప్రపంచం గత మూడు నాలుగేళ్లుగా పంపిణీ వ్యవస్థలు, ఉత్పత్తి సోర్సుల విషయంలో ఆందోళన చెందుతోందన్నారు.

# వీలైనంత త్వరలోనే అమెరికాతో ఒప్పందం: వాణిజ్య శాఖ

దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్26: భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంకుదుర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నాయని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు పేర్కొందివాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు వాణిజ్య శాఖ వెల్లడించింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హొవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికికి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు





గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

# నిన్ను సీఎంను చేయమంటావా.. మరో వివాదంలో అజిత్ పవార్



మహారాష్ట్ర (మనసులోమాట)సెప్టెంబర్26: మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరోసారి ఇబ్బందికర పరిస్థితుల్లో చిక్కుకున్నారు. ఇటీవల ఓ మహిళా ఐపీఎస్ అధికారితో వివాదం, గోవా మాజీ సీఎం, దివంగత నేత మనోహర్ పారికర్ఎవరంటూ ప్రశ్నించి.. ఇరకాటంలో పడిన విషయం తెలిసిందే. తాజాగా వరద బాధితులను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి విమర్శలకు దారితీశాయి.అసలేమైందంటే? ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలు వరదల్లో చిక్కుకున్నాయి. వరద బాధితులను పరామర్శించేందుకు ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ధారాశివ్ జిల్లాలోని ఓ గ్రామానికి వెళ్లారు. వారిని పరామర్శిస్తున్న సమయంలో 'వరద బాధిత రైతులకు రుణమాఫీ చేస్తారా?' అని ఓ రైతు ఆయనను అభ్యర్థించాడు. దీంతో ఆగ్రహానికి గురైన పవార్ నిన్ను సీఎంను చేయమంటావా? అంటూ అసహనం వ్యక్తంచేశారు.' రైతులకు రుణమాఫీ చేయాలా? వద్దా? అనే విషయం మాకు తెలియదా? మేమేమైనా ఆటలాడడానికి ఇక్కడ ఉన్నామా' అంటూ ప్రశ్నించారుఉదయం నిద్రలేచినప్పటి నుంచి తాను ప్రజల గురించే పని చేస్తానని.. అటువంటి తనను ప్రశ్నిస్తారా అంటూ అసహనం వ్యక్తంచేశారు. ఇప్పటికే 'లడ్కీ బహిన్ యోజన' పథకం కింద రూ.45,000 కోట్లు ఇస్తున్నామని.. రైతులకు విద్యుత్తు ఛార్జీలను మాఫీ చేశామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2,215 కోట్ల సహాయాన్ని ప్రకటించిందన్నారు. ఇంకా తాను పరిశీలించాల్సిన ప్రాంతాలు చాలా ఉన్నాయంటూ అక్కడినుంచి వెళ్లిపోయారు. దీంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారిందిమహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, ఐపీఎస్ అధికారిణి అంజనా కృష్ణల మధ్య జరిగిన వాగ్వాదం ఇటీవల వైరల్‌గా మారింది. సోలాపుర్‌లోని ఓ గ్రామంలో అక్రమ ఇసుక తవ్వకాలకు వ్యతిరేకంగా ఐపీఎస్ అధికారిణి అంజనా కృష్ణ చర్యలు తీసుకోవడమే ఈ వివాదానికి కారణమని తెలిసింది. అనంతరం పుణెలోని కేశవ్‌నగర్‌లో జరిగిన మరో కార్యక్రమంలో గోవా మాజీ సీఎం, దివంగత నేత మనోహర్ పారికర్ ఎవరంటూ ప్రశ్నించి వార్తల్లో నిలిచారు.

## అమెరికా విశ్వవిద్యాలయాలకూ
# హెచ్-1బీ కష్టాలు..



అమెరికా(మనసులోమాట)సెప్టెంబర్26: హెచ్-1బీ వీసా ఫీజు ట్రంప్ సర్కారు భారీగా పెంచడంతో అమెరికాలోని ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలకూ కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చే పరిశోధనల నిధులకు కోతపడటంతో ఇబ్బంది పడుతున్న ఈ విద్యాసంస్థలు తాజా నిర్ణయం మోయలేని ఆర్థిక భారమైందిఅమెరికాలో సాఫ్ట్‌వేర్, ఆర్థిక సేవల కంపెనీలే కాదు.. మెడికల్ స్కూల్స్, స్టేట్ యూనివర్సిటీలు, ఐవీ లీగ్ స్కూల్స్ ఈ రకం వీసాలపై ఆధారపడుతున్నాయి. ప్రఖ్యాత స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం ఆ దేశంలో విద్యాసంస్థల్లో మరెవరూ వాడనన్ని హెచ్-1బీ వీసాలను వినియోగిస్తోంది. ఇక్కడ సిబ్బందిలో 500 మందికి ఈ రకం వీసాలున్నాయి. ఈ విశ్వవిద్యాలయం ఏటా 270 మందిని సగటున ఈ వీసాపై నియమించుకొంటోందని గణాంకాలు చెబుతున్నాయి. కొత్తగా పెరిగిన ఫీజు ప్రకారం వీసాలకే 27 మిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందిఇక కొలంబియా విశ్వవిద్యాలయం, ది యూనివర్శిటీ ఆఫ్ మిషిగన్, హార్వర్డ్, వాషింగ్టన్ విశ్వవిద్యాలయం ఏటా వందల సంఖ్యలో విదేశీ సిబ్బందిని నియమించుకొంటున్నాయి. ప్రస్తుత విధానమే కొనసాగితే ఒక్కో విద్యాసంస్థపై ఏటా 10-20 మిలియన్ డాలర్ల అదనపు భారం తప్పదుచాలా విశ్వవిద్యాలయాలు విదేశాలకు చెందిన ప్రతిభావంతులను సిబ్బందిగా, పరిశోధకులుగా, బోధనా సిబ్బందిగా నియమించుకోవాల్సి ఉంటుంది. అలా వచ్చిన వారిలో చాలా మంది అమెరికా పౌరసత్వం స్వీకరిస్తున్నారు. 2023 గణాంకాల ప్రకారం 58శాతం మంది పోస్ట్ డాక్టోరల్ సిబ్బంది ఈ వీసాలతో వచ్చినవారే. ఈ విషయాన్ని నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. పైగా విశ్వవిద్యాలయాల హెచ్-1బీ దరఖాస్తులకు లాటరీ విధానం నుంచి మినహాయింపు ఉంది.సుంకాలపై డొనాల్డ్ ట్రంప్ మరో బాంబు.. వాటిపై 100 శాతఏటా ఇలాస్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం సగటున 272, యూనివర్శిటీ ఆఫ్ మిషిగన్ 224, సెయింట్ లూయిస్‌లోని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం 156, కొలంబియా విశ్వవిద్యాలయం 153, యూనివర్శిటీ ఆఫ్ మేరీల్యాండ్ 149, హార్వర్డ్ విశ్వవిద్యాలయం 114 మందిని నియమించుకొంటున్నాయి.

# ట్రాఫిక్ జరిమానాలకు బిల్‌బోర్డు..
## బెంగళూరులో వినూత్న ప్రయోగం

దిల్లీ,(మనసులోమాట)సెప్టెంబర్26: ఐటీ సంస్థలకు నెలవైన బెంగళూరు ఈ మధ్య తరచూ వార్తల్లో నిలిస్తోంది. ట్రాఫిక్ రద్దీపై తీవ్ర విమర్శలు వస్తుండడం, అక్కడి రోడ్ల పరిస్థితిపై ఇటీవల ఓ కంపెనీ సీఈవో పెట్టిన పోస్టు నెట్టింట చర్చకు దారితీసిన సంగతి తెలిసిందే. తాజాగా బెంగళూరు ట్రినిటీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన బిల్‌బోర్డ్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారిందిదేశంలోనే తొలి ఏఐ ఆధారిత బిల్‌బోర్డ్‌ను ఇక్కడ ఏర్పాటు చేశారు. ఇది పెండింగ్‌లో వాహనాలకు సంబంధించిన ట్రాఫిక్ జరిమానాలు, కాలం చెల్లిన సర్టిఫికెట్లు, గడువు ముగిసిన ఇన్సూరెన్స్ వివరాలను చూపిస్తుంది. ఏఐ కెమెరాలను ఉపయోగించి ఇది 100 మీటర్ల పరిధిలోని వాహనాల నంబర్ ప్లేట్‌లను స్కాన్ చేస్తుంది. %వాూనాూచీ% డేటాబేస్ నుంచి కేవలం 10 సెకన్లలోనే వివరాలను సేకరించి స్క్రీన్‌పై ప్రదర్శిస్తుంది. ట్రాఫిక్ నిబంధనలు పాటించిన వాహనాలను ప్రత్యేకంగా హైలైట్ చేసి బాధ్యతాయుతమైన డ్రైవింగ్‌ను ప్రోత్సహిస్తోంది. కార్స్24, క్రాష్‌ఫ్రీ ఇండియా సహకారంతో బెంగళూరు ట్రాఫిక్ పోలీసులు దీన్ని ఏర్పాటు చేశారు. బెంగళూరులో ట్రాఫిక్ ఉల్లంఘనల తీవ్రత దృష్ట్యా ఈ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అధికారులు చెప్పారు. ఈ బిల్‌బోర్డు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. "రోడ్డుపై





గుంతలను ట్రాక్ చేయడం, అంబులెన్స్‌ల మానిటరింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌ను గుర్తించడం" వంటి సదుపాయాలను కూడా చేర్చాలని కొందరు సూచిస్తున్నారు. "బెంగళూరులో ట్రినిటీ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కొత్త బిల్‌బోర్డు హైటెక్ 'వాల్ ఆఫ్ షేమ్' లాంటిది. %వాూనాూచీ% డేటాబేస్‌ని చూపిస్తూ 4%ఖ%లో డ్రైవర్లను చెమటలు పట్టిస్తోంది. ఇక ముందు ఎవరి వాహనంపై ఎక్కువ జరిమానాలు ఉన్నాయో లీడర్‌బోర్డ్ పెడితే సరిపోతుంది" అని మరో యూజర్ వ్యంగ్యంగా రాశారు.

# ఇంధన ఎగుమతులపై రష్యా నిషేధం.
## ఉక్రెయిన్ దాడుల ఎఫెక్ట్..



రష్యా,(మనసులోమాట)సెప్టెంబర్26: ఉక్రెయిన్ డ్రోన్లు నిరంతరం ఇంధన సరఫరా వ్యవస్థలపై దాడులు చేయడంతో రష్యాలో చమురుకు కొరత ఏర్పడింది. దీంతో అన్నిరకాల చమురు ఎగుమతులను నిలిపివేయాలని క్రెమ్లిన్ ఆదేశించింది ఈ నిషేధం సంవత్సరం చివరి వరకు అమల్లో ఉండనుందికీవ్ ఎండాకాలం మొత్తం రష్యాచమురు శుద్ధి కేంద్రాలు, పంపింగ్ కేంద్రాలు, ఇంధన సరఫరా రైళ్లను టార్గెట్ చేసింది. సాధారణంగా ఆ సీజన్‌లోనే ప్రజలు ఎక్కువగా ప్రయాణాలు చేస్తుంటారు. దీంతో ఇంధన డిమాండ్ విపరీతంగా ఉంటుంది. ఆ దేశంలో కొరతను సృష్టించడమే లక్ష్యంగా ఉక్రెయిన్ దాడులు ప్లాన్ చేసింది.మరోవైపు రష్యా అధికారులు మాత్రం ఈ నిషేధానికి రవాణా వ్యవస్థల్లో కొరతను కారణంగా చెబుతున్నారు. పెట్రోల్, డీజిల్ మునుపటిలా సరఫరా చేస్తామని చెప్పారు. ఇంకోవైపు ఉక్రెయిన్ మాత్రం తాము రష్యాలోని పలు ఇంధన ఉత్పత్తి కేంద్రాలు, పంపింగ్ స్టేషన్లను ధ్వంసం చేసినట్లు చెబుతోంది. దక్షిణ రష్యాలో గ్యాజ్‌ప్రోమ్ నిర్వహిస్తున్న ఓ భారీ చమురు శుద్ధి కేంద్రాన్ని ఇటీవలే ఉక్రెయిన్ డ్రోన్లు ధ్వంసం చేశాయి.ఇంధన కొరతను ఎదుర్కొనేందుకు రష్యా నుంచి ఎగుమతి అయ్యే పెట్రోల్‌లో మార్చిలో కొంత బ్యాన్ విధించింది. దానిని మళ్లీ జులైలో విస్తరించింది. తాజాగా గురువారం ఆ దేశ డిప్యూటీ పీఎం అలెగ్జాండర్ నొవాక్ ఈ నిషేధాన్ని మరోసారి పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ఇక డీజిల్‌లో కొంతమేరకు ఎగుమతిని కూడా ఆపినట్లు పేర్కొన్నారు. ఇక దేశంలోని చాలా ప్రాంతాల్లో వినియోగదారులకు డీజిల్, పెట్రోల్ నిర్దేశించినంతే ఇస్తున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఇక క్రిమియాలో సగం పెట్రోల్ పంపులు నిల్వలు లేక మూతపడినట్లు వెల్లడించింది. చాలా చోట్ల వాహనాలు ఇంధనం కోసం బారులుతీరి ఉన్నాయి.

## విప్రో ఆవరణలోకి
# వాహనాలను అనుమతించలేం..



బెంగళూరు,(మనసులోమాట)సెప్టెంబర్26:: బెంగళూరులోని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వాహన రద్దీని నియంత్రించేందుకు విప్రో ఆవరణలో వాహనాలను అనుమతించాలని కోరుతూ కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ఇటీవల రాసిన లేఖకు ఆ సంస్థ అధినేత అజీమ్ ప్రేమ్‌జీ తాజాగా స్పందించారు. "సర్జాపురలోని విప్రో ఆవరణ పూర్తిగా ప్రైవేట్ ఆస్తి. ఎస్ఈజెడ్ నిబంధనల ప్రకారం ప్రపంచస్థాయి వినియోగదారులకు ఇక్కడ ప్రత్యేక భద్రత కల్పిస్తున్నాం. ఆ నిబంధనలను సడలించటం చట్టబద్ధమైన సవాళ్లకు దారి తీస్తుంది. అందువల్ల వాహనాలను అనుమతించడం సాధ్యం కాదు. అయితే, బలమైన ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా ఉన్న బెంగళూరులో ఓఆర్ఆర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహకారాన్ని అందించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. నగర రవాణా వ్యవస్థ నిర్వహణకు ప్రపంచ స్థాయి నిపుణులతో అధ్యయనాలు చేపట్టేందుకు, స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికలు రచించేందుకు ప్రభుత్వంతో కలిసి పని చేస్తాం" అని పేర్కొన్నారు. కాగా, ఓఆర్ఆర్ రహదారుల్లో గుంతల కారణంగా విలువైన సమయం వృథా అవుతోందని, రాష్ట్రం నుంచి వెళ్లిపోతామని బ్లాక్‌బక్ సీఈవో చేసిన వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే.

# భారత్‌తో కాల్పుల విరమణలో ట్రంప్ కీలక పాత్ర - పాక్ కొత్త రాగం

పాకిస్థాన్ (మనసులోమాట)సెప్టెంబర్26: భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న వాదనను భారత్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కొత్త రాగం అందుకున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడంలో ట్రంప్ సాయం చేశారని, తద్వారా దక్షిణాసియాలో భారీ విపత్తును నివారించారని ఓ ప్రకటనలో కొనియాడారు"పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ ఆసిం మునీర్‌తో కలిసి అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించుకునే అంశాలతోపాటు గాజాలో ఇజ్రాయెల్ యుద్ధం, ఉగ్రవాదంపైపోరులో సహకారం వంటి అంశాలపై చర్చించారు. తెగువ చూపించి పాక్-భారత్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందానికి అధ్యక్షుడు ట్రంప్ సాయం చేయడంతోపాటు ముస్లిం దేశాధినేతలతో సంప్రదింపులు జరిపి గాజాలో సంక్షోభం ముగింపు, పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు కృషి చేశారు" అని తాజా ప్రకటనలో ట్రంప్‌పై పాకిస్థాన్ ప్రశంసలు కురిపించిందిఈ సందర్భంగా తమ దేశంలో కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అమెరికాను ప్రధాని షరీఫ్ కోరినట్లు పేర్కొంది. అంతేకాకుండా వీలునుబట్టి పాకిస్థాన్‌లో పర్యటించాలని ఆహ్వానించినట్లు తెలిపింది. ఇదిలాఉంటే, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ సైనికాధికారుల విజ్ఞప్తి మేరకే కాల్పుల విరమణకు అంగీకరించామని భారత్ పదే పదే స్పష్టం చేస్తోంది. ఇందులో మూడో దేశం జోక్యం లేదని ఉద్ఘాటిస్తోంది. ఇదే విషయంపై పలు వేదికలపై ట్రంప్ చేస్తున్న వాదనలనూ ఖండిస్తోంది. అయినప్పటికీ.. తాజాగా పాకిస్థాన్ కూడా ట్రంప్ వాదనను సమర్థిస్తూ మాట్లాడటం గమనార్హం.





మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
EDITORIAL

## స్వదేశీ బాటన సవాళ్లు దూరం!

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వరుసగా భారత్‌కు షాక్‌లు ఇస్తూ నిర్ణయాలు తీసుకోవడం పరిపాటిగా మారిపోయింది. ఇప్పటికే 50 శాతం సుంకాలు విధించిన అమెరికా తాజాగా భారత ఉద్యోగులను టార్గెట్ చేస్తూ హెచ్ 1 వీసా ఫీజులను లక్ష డాలర్లకు పెంచు తూ తీసుకున్న నిర్ణయం భారతీయ ఐటీ కంపెనీలు, ఉద్యోగులను కష్టాల్లో పడేలా చేసింది. ఈ నేపథ్యంలోనే ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో 'స్వదేశీ'ని మరో సారి పునరుజ్జీవింప చేశారు. తన ప్రసంగంలో విదేశం కంటే స్వదేశీనే ప్రోత్సహిం చాలని పదే పదే పేర్కొన్న మోదీ తదనంతరం 'ఆత్మనిర్భర్ భారత్', 'స్వదేశీ 2.0' అని పిలుపునిచ్చారు.విదేశీ వస్తువులపై ఆధారపడటమే మనకు పెద్ద శత్రువు అని పేర్కొన్నారు. ఇక దసరా సందర్భంగా నవరాత్రుల్లో మొదటి రోజు నుంచే 'బచత్ ఉత్సవ్' (సేవింగ్స్ ఫెస్టివల్) ప్రారంభిస్తామని ప్రకటించారు. దీనిని జీఎస్టీ 2.0 సంస్కరణలతో కలిపి, విదేశీ వస్తువులను తిరస్కరించి స్వదేశీ ఉత్పత్తులు వాడమని సూచించారు. కానీ మోదీ ఇచ్చిన పిలుపు నిజంగా ప్రజల కోసమా లేకుంటే తన అవసరాల కోసమా అనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారిపోయింది. ఎం దుకంటే ఇక్కడ మోదీ నిత్యం ధరించే దుస్తుల దగ్గర నుంచి తినే ఆహారం వరకు అన్నీ విదేశాల నుంచి ఉత్పత్తి అవుతున్నవే కావడం గమనార్హం. ఆయన ధరించే సూ ట్స్, షూస్, ఫర్ఫ్యూమ్ స్ప్రేల నుంచి తాగే పానీయాలు, వాడే వాహనాల దాకా అన్నీ విదేశాల నుంచి వచ్చినవే. దీంతో మోదీ మాట్లాడిన మాటలపై ఆలోచించాల్సిన అవసరముందిమధ్యతరగతికి మేలేనాఅమెరికా అధ్యక్షుడు ట్రంప్ వీసాల పేరుతో అక్కడ పనిచేస్తున్న భారతీయులను ఉద్యోగాల నుంచి తొలగించి ఇక్కడికి పంపుతున్నారన్న కోపం మోదీకి 'స్వదేశీ' మంత్రం జ్ఞాపకం వచ్చేలా చేసిందా?అన్న అనుమానం రాక మానదు. ఎందుకంటే పేదలు, సాధారణ, దిగువ మధ్యతరగతి ప్రజలు ఎలాగూ... అత్యంత ఖరీదైన విలాసవంతమైన వస్తువులు కొనలేరు. విమా నాలు ఎక్కలేరు. వ్యాపార ప్రకటన వల్ల ఎంత గాఢమైన కోరికలు వారికి కలిగినా బలవంతంగా ఆ కోర్కెలు దిగమింగుకోవడమే తప్ప మధ్య, దిగువ తరగతికి చేయ డానికి ఏం లేదు. ఇప్పటికీ మన దేశంలో నూటికి 90 శాతం ప్రజలు.. ఉప్పు, పప్పు, వంట నూనె, కూరగాయలు, గ్యాస్, మం దులు, ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం మొదలైనవి అందుబాటు ధరల్లో దొరికితే చాలు అనుకునే పేద, మధ్యతరగతి వాళ్లే ఎక్కువగా ఉన్నారు. 2017లో తమ ఆర్థిక అవసరాల కోసం బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో గత 8 ఏళ్ళుగా సామాన్య ప్రజలు నలిగిపోయిన మాట వాస్తవం. ప్రజల రక్త, మాంసాలను వివిధ ట్యాక్స్‌ల రూపంలో పిండి.. అదానీ, అంబానీ లాం టి కార్పొరేట్ కంపెనీల ఓనర్లకే సకలం సమకూర్చారని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. జీఎస్టీతో రాష్ట్రాల ఆదాయాన్ని నిలువు దోపిడి చేయడమే గాక, గవర్నర్ల పాలనలతో రాష్ట్ర ప్రభుత్వాలను భ్రష్టు పట్టించారు. అయితే ట్రంప్ హెచ్చరికలతో ఇంతకాలానికి స్వదేశీ వస్తువులను మాత్ర మే వాడాలి అనే భావన ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కలగడం గొప్ప విషయమనే చెప్పొచ్చు. పిలుపు సరైనదట్రంప్ హెచ్చరికలతోనైనా మోదీ ఇంతకాలానికి 'స్వదేశీ' పిలుపు ఇవ్వడం వ్యూ హాత్మకంగా సరైనదే అని చెప్పొచ్చు.

దసరా ప్రత్యేకం

## నవరాత్రుల్లో ఐదవ రోజు

## లలితా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ

విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తున్నారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనమిస్తారు. అమ్మవారి అలంకారాలలో లలితా త్రిపుర సుందరీ దేవికి ప్రత్యేకత ఉంది. త్రిమూర్తుల కన్నా పూర్వం నుంచే ఉన్నది కాబట్టి త్రిపురసుందరి అని పిలవబడుతోంది.శ్రీదేవి యే శ్రీ చక్ర అధిష్టాన శక్తి గా పంచదశాక్షరీ మహా మంత్రాధి దేవతగా తనను కొలిచే భక్తుల్ని ఉపాసకుల్ని అనుగ్రహిస్తోంది. లక్ష్మీ దేవి , సరస్వతిదేవి ఇరువైపులా వింజామరలతో సేవిస్తుండగా చిరుమందహాసంతో భక్తిపావనాన్ని చిందే చెరుకుగడను చేతబట్టుకుని శివుని వృక్ష స్థలం పై కూర్చుని దేవి దర్శనమిస్తుంది. దర్శన సమయంలో పరమేశ్వరుడు త్రిపురేశ్వరుడిగా, అమ్మవారు త్రిపురసందరీదేవిగా భక్తుల చేత పూజలందుకుంటారు.ఇవాళ కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. క్యూ లైన్‌లన్నీ భక్తులతో నిండిపోయాయిమరోవైపు విజయవాడ కనకదుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించారు. ఆనవాయితీ ప్రకారం ముఖ్యమంత్రి అమ్మవారి జన్మనక్షత్రమైన మూలానక్షత్రం నాడు ఆలయానికి వచ్చి





సరస్వతీదేవిని దర్శించుకున్నారు. వేదపండితులు జగన్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దుర్గగుడి ధర్మకర్తల మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలనునసరించి అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు. అంతరాలయంలో ప్రధానార్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఆశీర్వాద మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు

# కలల తీరంలో కల్యాణ వైభోగం

పెళ్లంటే.. పందిళ్లు, సందళ్లు, తప్పెట్లు, తాళాలు తలంబ్రాలు.. అనేది ఓల్డ్ ట్రెండ్. ప్రీ వెడ్డింగ్ షూట్‌లు, హల్దీ కార్యక్రమాలు, ఖరీదైన ఫంక్షన్ హాళ్లు, లెక్కకుమించి వంటకాలు.. అంతకుమించి వెడ్డింగ్ డెస్టినేషన్స్ అనేది ప్రస్తుత ట్రెండ్. సెలబ్రిటీలే కాదు సామాన్యులు కూడా వెడ్డింగ్ డెస్టినేషన్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. సిటీ లైఫ్ నుంచి దూరంగా వివాహ వేడుకలు జరుపుకుంటూ, అద్భుతమైన అందాల నడుమ అందమైన జ్ఞాపకాలను సొంతం చేసుకుంటున్నారు. అందమైన కలల తీరంలో ఏడడుగులు వేస్తూ జీవితంలో మరిచిపోలేని వేడుకగా మధురానుభూతి పొందుతున్నారు. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కొనసాగుతుండటంతో కొన్ని అందమైన డెస్టినేషన్స్‌పై ఓ లుక్కేద్దామా..పెళ్లి అంటే భారతీయ సమాజంలో ఒక పెద్ద పండుగ. సందడి, కోలాహలం, బంధుమిత్రుల రాకపోకలు, విశేషమైన ఆచార వ్యవహారాలు ప్రత్యేకమైన వన్నె తెస్తున్నాయి. ఖరీదైన బట్టలు, ఆభరణాలు, కార్ల బుకింగ్స్ వంటి వాటికోసం భారీగా ఖర్చు పెడుతున్నారు. ఈ క్రమంలో వెడ్డింగ్ డెస్టినేషన్స్ బాగా ఊపందుకుంది.మనదేశంలో డెస్టినేషన్ వెడ్డింగ్స్‌కు జైపూర్, ఉదయపూర్, గోవా లాంటివి కేరాఫ్‌గా నిలుస్తున్నాయి. దీంతోపాటు అందమైన బీచ్‌లు, హిల్ స్టేషన్లు, ప్రముఖ పర్యాటక ప్రాంతాలు వెడ్డింగ్స్‌కు అడ్డాగా మారుతున్నాయి. పచ్చని కొండలు.. వంపులు తిరిగే రోడ్లు, పైనుంచి ఆకాశగంగలా కురిసే జలపాతాలు లాంటివి ఆకట్టుకోవడంతో కాబోయే వధూవరులు క్యూ కడుతున్నారు.ఉదయపూర్ సో స్పెషల్: మనదేశంలో అన్ని డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రదేశాలలో ఉదయపూర్‌ది ప్రత్యేక స్థానం. ఇది



స్నేహపూర్వక వివాహాలకు ప్రసిద్ధ నగరం. ఇక్కడ స్పష్టమైన నీలి ఆకాశం, అద్భుతమైన రాజభవనాలు, సరస్సులు వివాహ వేడుకకు అత్యంత అద్భుతమైన సెట్టింగ్‌గా మారుతున్నాయి.జైపూర్‌లో విలాసవంతంగా: పురాతన రాజభవనాలు, అద్భుతమైన కోటలు, గొప్ప భవనాలతో రాజస్థాన్‌లోని జైపూర్ అత్యంత విలాసవంతమైన వివాహ వేడుకలకు బెస్ట్ డెస్టినేషన్ వెడ్డింగ్ ప్లేస్‌గా కనిపిస్తుంది.వివాహాన్ని ఇక్కడ రాయల్‌గా చేసుకోవచ్చు. ఇక్కడ రాతితో చెక్కబడిన గోడలు, స్తంభాలు వివాహ ఫొటోగ్రఫీని ఎంతో అద్భుతంగా మారుస్తాయి. దీనికి తోడు స్థానిక పగిడి-వాలాలు, మెహందీ కళాకారులు, జానపద నృత్యకారులు, సారంగి వాద్యకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారుకేరళ బోట్ హౌస్‌లో: డెస్టినేషన్ వెడ్డింగ్‌కి కేరళ కూడా బెస్ట్ ఛాయిస్. అతిథులను మంత్రముగ్ధులను చేసే అనేక రిసార్ట్‌లు ఇక్కడ ఉన్నాయి. అరటి ఆకులపై దక్షిణ భారత వంటకాలను వడ్డించడం, సాంప్రదాయ హౌస్‌బోట్‌లో పార్టీని నిర్వహించడం ద్వారా వివాహ వేడుక గొప్ప అనుభూతిగా మిగిలిపోతుంఐలాండ్‌లో అందంగా: పట్టణాలకు దూరంగా ఏదైనా ఐలాండ్‌లో పెళ్లి వేడుక జరుపుకోవాలనుకుంటే అండమాన్ నికోబార్ మంచి డెస్టినేషన్. ఇక్కడ చాలా ప్రాంతాలు పర్యాటకులకు అందుబాటులో లేనప్పటికీ.. హేవ్‌లాక్ ద్వీపంలో వివాహం చేసుకోవడానికి అనేక సముద్రతీర రిసార్ట్‌లు ఉన్నాయి. చుట్టూ నీరు, ఆహ్లాదభరితమైన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ పెళ్లి వేడుకను జరుపుకోవచ్చుగోవాలో సహజమైన బీచ్‌లు: మీరు సముద్రాన్ని ఇష్టపడి ఏదో ఒక బీచ్‌లో వివాహం చేసుకోవాలనుకుంటే.. డెస్టినేషన్ వెడ్డింగ్‌కు గోవా బెటర్ ఆప్షన్. ఇక్కడి సహజమైన బీచ్‌లు, అద్భుతమైన సూర్యాస్తమయాలు, చారిత్రాత్మక చర్చిలు, అందమైన రిసార్టులు, పచ్చని అడవులు వివాహ ఫొటోగ్రఫీకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.ఆగ్రా ప్రేమికుల స్వర్గధామం: డెస్టినేషన్ వెడ్డింగ్‌కు యూపీలోని ఆగ్రా కూడా ఉత్తమ ఎంపిక. ఇక్కడ ఉన్న తాజ్‌మహల్ మీలో సరికొత్త ప్రేమను కలిగిస్తుంది. వివాహ సమయంలో మూడు ముళ్లు వేయడానికి సిద్ధమవుతున్నప్పుడు.. మిమ్మల్ని మీ ప్రియమైన వారిని ఈ ప్రాంతం మరింత దగ్గర చేస్తుంది.

# ఎగ్జిమా.. కనిపించే శత్రువు



ఎగ్జిమా.. ఎండు గజ్జి.. ఈ సమస్య మానసికంగా, శరీరకంగా వేధించే అతి పెద్ద సమస్య. ఒక్కసారి చర్మాన్ని పట్టిందంటే జీవితకాలం తగ్గకుండా తీవ్రమైన దురదతో వేధిస్తుంది. గోకటం మొదలెడితే చేయిని ఆపడం ఉండదు. చర్మాన్ని గోకటం వల్ల చర్మం గీసుకుపోవడం.. వాపు సహజం. కానీ ఇన్‌ఫెక్షన్ తలెత్తి పొక్కులు ఏర్పడతాయి. అవి పగిలి నీరుపడుతుందిక్రమంగా ఎండిపోయి.. చర్మం గరుకుగా అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చర్మం మరింత దెబ్బతినకుండా, ఇన్‌ఫెక్షన్లు తలెత్తకుండా చూసుకోవడానికి ప్రయత్నించడం ముఖ్యం. ఎండు గజ్జి వస్తే.. ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకుందాం..దురద పుడితే గోకకుండా ఎలా ఉంటాం? ఇక గజ్జిలోనైతే అది మరింత కష్టం. అయినా కూడా వీలైనంత వరకు గోకకుండా ఉండేందుకు ప్రయత్నించాలి. గోళ్లతో గోకటానికి బదులు వేలి చివర్లతో నొక్కి పట్టొచ్చు. లేదా రుద్దొచ్చు. గజ్జి ఉన్న చోటును చూడకుండా ఉండడమూ మేలు చేస్తుంది. చూడకపోతే గోకాలనే ఆలోచనా తగ్గుతుంది.

**చర్మం పొడిబారకుండా..**

దెబ్బతిన్న చర్మం తేమను సరిగా పట్టి ఉంచలేదు. కాబట్టి అక్కడ రోజుకు చాలాసార్లు మందంగా మాయిశ్చరైజర్ రాసుకోవడం మేలు చేస్తుంది. ఇది తేమను పట్టి ఉంచటం ద్వారా హాయిని కలిగిస్తుంది. దురద భావన తగ్గుతుంది. మినరల్ నూనె, పెట్రోలియం జెల్లీ వంటివి రాసుకోవడం ఉపయోగపడతాయి. వీటిల్లో చర్మానికి సరిపోయినవి ఎంచుకోవాలి.

**గోరువెచ్చటి నీటితో..**

ఓట్స్‌లోని ప్రత్యేక రసాయన మిశ్రమాలు చర్మం పైపొరను బలోపేతం చేస్తాయి. కాబట్టి ఓట్స్ అటుకులను మెత్తగా పొడి చేసి, గోరు వెచ్చటి నీటిలో కలిపి పది నిమిషాల సేపు స్నానం చేయడం మంచిది. స్నానం పూర్తయ్యాక తువ్వాలుతో అద్దుకొని, చర్మం పొడిగా ఉండేలా చేసుకోవాలి. ఆ వెంటనే మాయిశ్చరైజర్ రాసుకోవాలి.

**తడిలేకుండా..**

దురద తీవ్రంగా ఉన్నప్పుడు తడి పొర హాయిని కలిగిస్తుంది. ఇది ఉబ్బిన చర్మానికి సాంత్వన చేకూరుస్తుంది. తేమను పట్టి ఉంచుతుంది. బ్యాండేజీ గుడ్డను గోరు వెచ్చటి నీటిలో ముంచి, దాన్ని గజ్జి ఉన్నచోట పెట్టి నెమ్మదిగా అదమాలి. దీని మీద పొడి బట్టను గానీ బ్యాండేజీ గుడ్డను కానీ చుట్టాలి. కొద్ది గంటల పాటు అలాగే ఉంచితే మంచి ఫలితం కనిపిస్తుంది. రాత్రంత ఉంచినా మేలే. అయితే తడి ఆరకుండా చూసుకోవాలి.

**అలర్జీ మందులు**

దురద మరీ ఎక్కువగా ఉంటే సిట్రిజిన్, ఫెక్సోఫెనడైన్ వంటి యాంటీహిస్టమిన్ మాత్రలు వాడుకోవచ్చు. ఇవి తాత్కాలిక ఉపశమనం కలిగిస్తాయి. అయితే డైఫెనీడ్రమైన్ మందు నిద్రమత్తు కలిగిస్తుంది. ఇలాంటి మందులను పడుకునేటప్పుడు వేసుకోవాలి. వీటిని వేసుకుని వాహనాలు నడపటం వంటి పనులు చేయొద్దు.

**మానసిక ఒత్తిడితో**

మానసిక ఒత్తిడి వల్ల కూడా ఎగ్జిమా పెరుగుతుంది. ఒత్తిడికి లోనైనప్పుడు కార్టిజోల్ హార్మోన్ పెద్ద ఎత్తున విడుదలవుతుంది. ఇది అన్ని అవయవాలతో పాటు చర్మానికీ చేరుకొని, ప్రభావం చూపుతుంది. మరోవైపు అలర్జీని తెచ్చిపెట్టే హిస్టమిన్లూ విడుదలవుతాయి. ఇవి దురదను పుట్టించి, ఎగ్జిమాకు దారితీస్తాయిఅలాగే ఒత్తిడి ప్రతిస్పందనలో భాగంగా పుట్టుకొచ్చే ఇమ్యునోగ్లోబులిన్ ఇ కూడా దురదను మరింత ఎక్కువ చేస్తుంది. మొత్తం మీద మానసిక ఒత్తిడి మూలంగా ఒంట్లో తలెత్తే ప్రతిచర్యలు చర్మం మీదా ప్రభావం చూపుతాయి. లోపల ఒత్తిడిని ఇలా బయటకు ప్రతిబింబించేలా చేస్తాయి.

**లక్షణాలు**

బ్యాక్టీరియా వంటి హానికారకాలు శరీరంలోకి ప్రవేశించకుండా చర్మం కోట గోడలా అడ్డుకుంటుంది. చర్మం మీద మంచి చేసే సూక్ష్మక్రిములతో పాటు నూనెలు, తేమ కూడా ఉంటాయి. ఇవన్నీ చర్మం ఆరోగ్యానికి తోడ్పడతాయి.కార్టిజోల్ హార్మోన్ చర్మం నూనెల ఉత్పత్తినీ దెబ్బతీస్తుంది. దీంతో చర్మం పొడిబారి, చికాకు పుడుతుంది. ఎండుగజ్జి గలవారిలో చర్మం పొడిబారటం, గరుకుగా అవ్వటం, దురద, దద్దు, వాపు, అక్కడక్కడా మందం కావడం వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. ఒత్తిడి పెరుగుతున్నకొద్దీ ఇవి ఎక్కువవుతుంటాయి.

**జాగ్రత్తలు..**

కఠినమైన, మరీ ఘాటు వాసనలతో కూడిన సబ్బుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇవి చర్మం నుంచి సహజ నూనెలను ఎక్కువగా తొలగిస్తాయి. వీటిల్లోని వాసనలు, రంగులు, సుగంధ ద్రవ్యాలు దురద, అలర్జీకి కారణం కావొచ్చు. కాబట్టి స్నానానికి మృదువైన సబ్బులు వాడుకోవాలి. బిగుతైనవి, అలాగే గరుకుగా ఉండే ఉన్ని దుస్తులు చర్మానికి చికాకు కలిగిస్తాయి. అందువల్ల వదులైన దుస్తులు వేసుకోవాలి. మెత్తటి, నూలు దుస్తులైతే మరీ మంచిది గజ్జి ఉన్నవారికి చెమట మరిన్ని చిక్కులు తెచ్చిపెడుతుంది. కాబట్టి గదిలో ఫ్యాన్, ఏసీ వేసుకోవాలి. గాలి ఆడే దుస్తులు ధరించాలి.వేడి, పొడి గాలి చర్మం నుంచి తేమను లాగేస్తుంది. ఇది దురద పుట్టేలా చేస్తుంది. అందువల్ల వీలైతే ఇంట్లో హ్యూమిడిఫర్ పరికరం అమర్చుకోవాలి. ఇది నీటి ఆవిరిని గాలిలోకి వెదజల్లుతుంది. ఇలా చర్మ సంరక్షణకు తోడ్పడుతుంది. వ ా న ని క ఒత్తిడిని తగ్గించుకోవడం ముఖ్యం. ప్రతికూల ఆలోచనలు దూరం చేయడం కోసం యోగా, ప్రాణాయామం వంటి పద్ధతులతో మనసు ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలి. అవసరమైతే మానసిక నిపుణుల సాయం తీసుకోవాలి. మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసే ప్రొబయాటిక్స్‌ను ఆహారంలో చేర్చుకోవటం ఉపయోగపడుతుంది. ఇవి గజ్జి అదుపులో ఉండటానికి, లక్షణాలు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రొబయాటిక్స్ రోగనిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి. అలర్జీలను నియంత్రిస్తాయి. మనం రోజూ వాడే పెరుగు, మజ్జిగ ప్రొబయాటిక్స్‌గా ఉపయోగపడతాయి. ఇవి మంచి బ్యాక్టీరియా వృద్ధికి ఎంతగానో తోడ్పడతాయి. కె.క్రాంతి వర్మ కన్సల్టెంట్ డెర్మటాలజిస్ట్ రెనోవా హాస్పిటల్స్, సనత్ నగర్, హైదరాబాదఎండుగజ్జి, మానసిక ఆరోగ్యం, భావోద్వేగ సమస్యలకు దగ్గరి సంబంధం ఉంది. నిజానికి ఎగ్జిమా గలవారిలో 30 శాతానికి పైగా మందిలో ఆందోళన, కుంగుబాటూ కనిపిస్తుంటాయి. పైకి స్పష్టంగా కనిపించే, బాగా దురద పెట్టే దీర్ఘకాల చర్మ సమస్యలేవైనా రోజువారీ జీవితం మీద చాలా ప్రభావం చూపుతాయిఇవి నిద్రను, మూడ్‌ను దెబ్బతీస్తాయి.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
శనివారం 27 సెప్టెంబర్ 2025


## ధైర్యలక్ష్మిగా అలంకరణలో శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు

**తులసిదళాలతో పూజలు**

**దర్శించుకున్న వేలాదిమంది భక్తులు**

**నేడు సంతాన లక్ష్మిగా భక్తులుముందుకు రానున్న అమ్మవారు**




విశాఖపట్నం,(మనసులోమమాట)సెప్టెంబర్26: కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయం దేవీనవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. ఐదోరోజు అమ్మవారు ధైర్యలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం కావడంతో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాదిమంది భక్తులు పెద్ద ఎత్తున తెల్లవారుజాము నుంచే తరలి వచ్చారు. ధైర్యలక్ష్మి అమ్మవారి అలంకరణకు గాను విశాఖకు చెందిన కె.సూర్యభాస్కరరావు రూ.30వేలు విరాళంగా అందించారు. అనంతరం సూర్యభాస్కరరావు కుటుంబ సభ్యులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసారు. ఆలయఅర్చకులు వారికి ఆలయసాంప్రదాయం ప్రకారం తీర్ధప్రసాదాలు అందచేసారు. అమ్మవారిని తులసిదళాలతో అలంకరించారు. ఈకార్యక్రమంలో ఈఓ కె.శోభారాణి, సహాయకార్యనిర్వహనాధికారి కె.రాజేంద్రకుమార్, వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అమ్మవారు శనివారం సంతాన లక్ష్మిగా భక్తులు ముందుకు రానున్నారు. కాగా శరన్నవరాత్రులు సంధర్భంగా అక్టోబర్ 2 వరకూ ఉదయం 6.30 నుండి 9 వరకూ ఆలయంలో నిర్వహించే అమ్మవారి దర్శనములు నిలిపివేయబడును. అలాగే మధ్యహ్నం జరిగే పంచామృతాభిషేకం, ప్రతి మంగళవారం జరుగు అష్టదల పద్మారాధన, శనివారం జరుగు లక్ష తులసి పూజ మొదలగు విశేష సేవలు/పూజలు నిలుపుదల చేయడమైనదని ఈఓ శోభారాణి వెల్లడించారు.

# కార్మికుల పని గంటలు పెంపు రద్దుచేయాలి

**మహిళలకు నైట్ డ్యూటీలు వేయాలన్న నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి**

**డిమాండ్ చేసిన ఐద్వా**

**జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన**

**పనిగంటలు పెంపు నిర్ణయాన్ని చంద్రబాబు సర్కార్ వెనక్కితీసుకోవాలి**




విశాఖపట్నం (మనసులోమాట)సెప్టెంబర్26: కార్మికులకు పనిగంటలు పెంచడాన్ని ఐద్వా ఖండించింది. ఈమేరకు శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహంవద్ద నిరసన చేపట్టారు. మహిళలకు రాత్రివేలల్లో పనిచేయాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేసారు. ఈసంధర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎన్.మాధవి, వై.సత్యవతిలు మాట్లాడుతూ 135ఏల్ల కిందట 18గంటల పనిదినాలను పోరాటాల ఫలితంగా 8గంటలకు తగ్గస్తే మల్లీ దాన్ని ఈప్రభుత్వాలు పెంచడాన్ని తప్పుబట్టారు. చాలీచాలని జీతాలతో బానిసల్లా పనిచేయించుకోవడాన్ని వారు ఖండించారు. పని గంటలు పెంచడం అంటే కార్మికులకు ద్రోహం చేయడమేనన్నారు. బడాదారుల చేతుల్లో శ్రమదోపిడికి గురైన ప్రపంచ కార్మికవర్గం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి నిర్బంధాలను ఎదుర్కొంటూ చేసిన పోరాటాలు, ఉద్యమాలను గుర్తు చేసారు. ఫలితంగా 8 గంటల పని, కనీస వేతనాలు, కార్మిక చట్టాలను సాధించుకున్నామన్నారు. మన పాలకులు స్వార్థంతో ప్రజా సంక్షేమం , ప్రజాస్వామ్యం పక్కకు నెట్టి ధనవంతులు, కార్పోరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ దేశాన్ని తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. ఇప్పటికే మోదీ ప్రభుత్వం ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికుల ఉపాధి, వేతనాలు, రక్షణ, సంక్షేమానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. లేబర్ కోడ్స్ ను దేశంలో ఏరాష్ట్రము అమలు చేయకపోయినా, చంద్రబాబు నాయుడు అత్యంత వేగంగా అమలుకు పూనుకుని కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులను, కష్టజీవులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇందులో భాగంగానే చంద్రబాబు ప్రభుత్వం కార్మికుల పని గంటలను 8 గంటల నుండి 13 గంటలకు పెంచాలని అసెంబ్లీ లో బిల్లు ప్రవేశపెట్టారన్నారు.




ఈ బిల్లు ఆమోదం పొందితే వీరంతా మళ్ళీ బానిసలుగా మారతారని, కుటుంబాలకి, సాంఘిక జీవనానికి దూరమై కార్పొరేట్లకు మరిన్ని లాభాలు సంపాదించే యంత్రాల్లాగ మారుతారని దుయ్యబట్టారు. ఈ రకంగా కార్మికులను 13 గంటలు పని చేయించుకుంటూ వారి రక్తాన్ని పీల్చిపిప్పు చేయాలనుకోవడం మానవహక్కుల ఉల్లంఘనకాదా అని ప్రశ్నించారు. అంతే కాదు మహిళలకు రాత్రి పూట డ్యూటీలు వేయాలని నిర్ణయించిన ప్రభుత్వానికి చట్టప్రకారం మహిళలకి నైట్ డ్యూటీలు వేయకూడదన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. పట్టపగలే మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం రాత్రివేలల్లో ఎలా రక్షణ కల్పిస్తారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఆఫీస్ బేరర్స్ ఆర్.వరలక్ష్మి, డి.కొండమ్మ, సిహెచ్.సుమిత్ర, ఎస్.విజయలక్ష్మి, జి. లక్ష్మీ, కె. అనురాధ, కె.కుమారి,ఆర్.విమల, సుజాత, శారద, భవానీ, బి.సత్యవతి తదితరులు పాల్గొన్నారు

## హాకర్ జోన్ ఏర్పాటు చేసేంత వరకు వ్యాపారాలు చేసుకోనివ్వాలి

**జోన్ 8 వ కార్యాలయం నుంచి చిరు వ్యాపారులు ర్యాలీ**

**కార్పొరేటర్ బల్ల శ్రీనివాస్ కు వినతి**






విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్26: చిరువ్యాపారులకు హాకర్ జోన్లు ఏర్పాటు చేసుకునే వరకూ వారిని వ్యాపారాలు చేసుకోనివ్వాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం జీవీఎంసీ8 'వ జోన్ కార్యాలయం నుంచి ర్యాలీగా వెల్లి కార్పోరేటర్ బల్ల శ్రీనివాస్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఆర్.శ్రీనివాస్, వై రాంబాబు తదితరులు కార్పొరేటర్ తో మాట్లాడారు. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా వీధివ్యాపారుల బడ్డీలను, దుకాణాలను తొలగించడాన్ని వారు తప్పుబట్టారు. జేసీబీలతో దౌర్జన్యంగా వ్యాపార సామగ్రి తీసుకునే సమయం కూడా ఇవ్వకుండా తోపుడు బండ్లను, బళ్ళను, కౌంటర్లను తీవ్ర ధ్వంసం చేశారని వాపోయారు. జీవీఎంసీ అధికారులు చేసిన విధ్వంసం వల్ల రోడ్డుమీద బతికే చిరువ్యాపారులు ఆర్థికంగా తీవ్రనష్టపోయారని వివరించారు. వారి కుటుంబజీవనం దెబ్బతిందని కుటుంబాలు రోడ్డునపడ్డారని తెలిపారు. దసరా పండుగ దగ్గర్లో ఉండడంతో వ్యాపారాలు పోయి ఆర్థిక నష్టం వాటిల్లడం వలన పండుగ కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. చిరువ్యాపారులను ఆదుకోవాలని హాకర్ జోన్లు ఇచ్చేవరకూ వీరిని రోడ్లపై వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో వేపగుంట, నాయుడుతోట జంక్షన్ల చిరువ్యాపారుల సంఘం నాయకులు రాజు, ఈశ్వరావు, కుమారి, ప్రదీప్, శ్రీను, బుజ్జి ,నాని పలువురు వ్యాపారులు పాల్గొన్నారు

**దేవీనవరాత్రులపూజలో**

## మాజీమేయర్ దంపతులు



విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్26: ఆరిలోవ అంబేద్కర్ యువజన సేవాసంఘం ఆద్వర్యంలో దేవీనవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం మాజీమేయర్ గొలగాని వెంకటహరికుమారి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. మహాలక్ష్మి అమ్మవారి అవతారంలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అమ్మవారికి కుంకుమపూజలు ఘనంగా చేసి తీర్ధప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న, సంతోష్, సత్తిబాబు, శివ, అర్జున్, పారిపిల్లి, గోవింద్, సతీష్, అలాగే కమిటీ సభ్యులు, మహిళలు, యువత, పాల్గొన్నారు.

## ఆదర్శ్ మెగా జాబ్ మేళాలో 78 మందికి ఉద్యోగాలు.



పెందుర్తి(మనసులోమా) సెప్టెంబర్ 26: పెందుర్తి ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 128 మంది నిరుద్యోగులు పాల్గొనగా 78 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారుని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఈ ఫ్లోరా తెలియజేశారు.నిర్మాణ్ ఆర్గనైజేషన్ వారి సహకారంతో ఆదర్శ డిగ్రీ కాలేజ్ లో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాలో 8 కంపెనీలు పాల్గనగా అందులో సథర్లాండ్ 16, కాన్సెంట్రిక్స్ 5, యొకోహెూమ 12, టాటా ఎలక్ట్రానిక్స్ 15, ప్రీమియర్ 12, జయభేరి 3, రాయల్ ఎన్ ఫీల్డ్ 10, ఎసిఎన్ ఇన్ఫోటెక్ 5 సెలెక్ట్ అయ్యారు. మొత్తం 78 మందికి ఉపాధి అవకాశం కల్పించాయని ఆదర్శ్ ప్లేస్మెట్ ఆఫీసర్ జి. కమల రాణి తెలిపారు. ఈ సువర్ణ అవకాశన్ని డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులతో పాటు నిరుద్యోగ యువత వినియోగించుకుని ఉద్యోగ%శీ% పొందినందుకు అభినందిస్తూ! ఆదర్శ్ డిగ్రీ కళాశాల ప్లేస్మెంట్స్ ఇవ్వడం లో ఎల్లప్పుడూ ముందు%శీ%టుందని ప్రతి నెల క్యాంపస్ డ్రైవ్ పెడుతున్నామని కళాశాల సెక్రటరీ టి థియోఫిలాస్ వివరించారు. ఈ డ్రైవ్ లో కళాశాల సిబ్బంది ఎ.శ్రీనివాస్ రావు, జి.రవిబాబు, డిటీ.రమ్య, సి హెచ్ సంధ్యా రాణి పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్యశిబిరం



పెందుర్తి(మనసులోమాట) సెప్టెంబరు 26: పెందుర్తి కూడలిలో జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వేగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. తగరపువలస అనిల్ నీరు కొండ వైద్య కళాశాల దంత వైద్యులు శరగడం గ్రీష్మ, అనూష, ఎస్. సరిమిక, ఎస్. లక్ష్మీ, సంజన బ్రుందం పెందుర్తి ప్రజలకు వైద్య సేవలందించారు. పెద్దసంఖ్యలో పాల్గొన్న స్థానికులను పరీక్షించి గార తొలగింపు, కొత్త పళ్లు పెట్టడం, పాడైన పళ్లు తీయడం వంటి వైద్య సేవలను ఉచితంగా అందచేసారు. ఈ సందర్భంగా వేగి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉచిత దంత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించిందని, స్థానికులు ఎక్కువ మంది పాల్గొని వైద్య సేవలను పొందారని తెలియచేసారు. ప్రజోపయోగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## పార్వతీపురం ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించండి

**అసెంబ్లీలో ప్రభుత్వానికి**

**విన్నవించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం(మనసులోమాట) సెప్టెంబరు 26 బీ పార్వతీపురంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అసెంబ్లీలో ఈ సమస్యను ప్రస్తావించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్వతీపురంలో ప్రస్తుతం సరఫరా చేస్తున్న నీరు తాగడానికి కాదు కదా, కనీసం సాధారణ అవసరాలకు వినియోగించడానికి కూడా పనికిరాదని వెల్లడించారు. అలాగే పార్వతీపురం పట్టణానికి 9 మిలియన్ లీటర్లు నీరు అవసరం కాగా ప్రస్తుతం కేవలం 3 మిలియన్ లీటర్లు మాత్రమే సరఫరా చేస్తున్నారని తెలిపారు. 50 ఏళ్ల క్రితం నిర్మించిన తాగునీటి పథకం పూర్తిగా పాడైపోయిందని, అది ఆగిపోతే లక్ష మంది ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందిపడతారని పేర్కొన్నారు. దీనికి సంభందించిన నివేదికను సంభందిత మంత్రికి ఆయన అందచేసారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పార్వతీపురం ప్రజల దాహార్తిని తీర్చాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## గంజాయి స్మగ్లర్ అరెస్ట్...మరొకరు పరారీ

**అరెస్ట్ అయిన వ్యక్తిపై గతంలో గంజాయి కేసులున్నాయి**




కశింకోట(మనసులోమాట) సెప్టెంబర్26: అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసారు. అతని వద్ద నుంచి 30.5కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే...కసింకోట మండలం తాళ్లపాలెం వద్ద శుక్రవారం నిఘా పెట్టిన పోలీసులకు కారులో గంజాయి తరలిస్తున్న వ్యక్తి దొరికాడు. సరిగ్గా గంగాలమ్మ గుడివద్దకు వచ్చే సరికి అనుమానం వచ్చి కారును ఆపారు. అందులో ఏముందోనని తనిఖీలు చేసారు. కారు డిక్కీలో ఉన్న సుమారు 30.5కేజీల గంజాయి తరలిస్తున్నట్టు పట్టబడ్డ ఈశ్వరసాయిసతీష్ తెలిపాడు. మరోవ్యక్తి పోలీసులనుంచి తప్పించుకొని పారిపోయాడు. కారు డిక్కీలో ఉన్న 30.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు కసింకోట సీఐ స్వామినాయుడు తెలిపారు. పరారీలో ఉన్న మరో వ్యక్తి కోసం గాలిస్తున్నామన్నారు. పట్టుపడ్డ నిందితుడు ఈశ్వర సాయి సతీష్‌పై ఇప్పటికే రెండు గంజాయి కేసులు ఉన్నట్లు వెల్లడించారు.

## నా మిత్రుడి ప్రాణం బలిగొన్నారు..



పీఎంపాలెం, (మనసు లోమాట) సెప్టెంబర్26: వాట్సాప్‌లో వచ్చిన సందేశాన్ని ఫార్వార్డ్ చేసినందుకు వైకాపా ప్రభుత్వం తన మిత్రుడైన నలంద కిశోర్ ప్రాణాన్ని బలి తీసుకుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం అమరావతి శాసనసభలో వైకాపా వేధింపులపై జరిగిన చర్చలో గంటా ఈ వ్యాఖ్యలు చేశారుకొవిడ్ సమయంలో అమెరికా నుంచి ఫార్వార్డ్ అయిన వాట్సాప్ మెసేజ్‌ను తన మిత్రుడు (తెదేపా సానుభూతి పరుడు) ఇతర స్నేహితుల చరవాణులకు పంపించారన్నారు. సంబంధిత సందేశం అప్పటి వైకాపా ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జిని కొంత అవమానపరిచేలా ఉందని వెంటనే సీఐడీ కేసు నమోదు చేసి తన మిత్రుడిని అదుపులోకి తీసుకున్నారన్నారు. ఆ సమయంలో కొవిడ్ ప్రభావం తీవ్రంగా ఉన్నా ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ముందుగా విశాఖలో అరెస్టు చేసి కేసును విజయనగరంలో విచారించే అవకాశమున్నా కావాలని ఇరుకైన కారులో కొవిడ్ నిబంధనలు అతిక్రమించి కర్నూలుకు తరలించారన్నారు. దీంతో ఆయన కొవిడ్ బారినపడి చనిపోయారని గుర్తు చేశారు.

## మొదలైంది ప్రగతి పరుగు



విజయనగరం,(మనసులోమాట)సెప్టెంబర్26: జిల్లా ఆర్థిక వ్యవస్థ ప్రగతికి.. వృద్ధి రేటే కొలమానం. అందుబాటులోని వనరులను సద్వినియోగం చేసుకుంటూ జిల్లా స్థూల దేశీయోత్పత్తి(జీడీడీపీ), తలసరి ఆదాయం పెంపునకు యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతోంది. వ్యవసాయం, పరిశ్రమ, సేవా రంగాల్లో గణనీయమైన ప్రగతికి చకచకా అడుగులు పడుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జీడీడీపీ రూ.35,651.54 కోట్లు ఉండగా.. 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి రూ.47,211.64 కోట్లు సాధిస్తామని అంచనా. వార్షిక వృద్ధి రేటు 2023-24లో 8.25 శాతం నమోదవ్వగా, 2025-26 నాటికి 16.91 శాతానికి చేరుకుంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు ఉద్యాన రంగంలో వృద్ధి రెట్టింపు ఉంటుందని అధికారుల అంచనా. అన్నీ అనుకూలిస్తే ఈ రంగంలో రూ.4,315 కోట్లు ఆదాయం వస్తుంది తలసరితలసరి ఆదాయంలో జిల్లాను ముందుకు తీసుకెళ్లేలా రంగాల వారీ ప్రణాళికలు రూపొందించారు. 2023-24లో జిల్లా తలసరి ఆదాయం రూ.1,54,023 కోట్లు. 2025-26 నాటికి రూ.2,03,199కు చేరుకుంటుందని అంచనా. మూడేళ్లలో ఒక్కొక్కరి ఆదాయం రూ.49,176 పెరగనుందని అంచనా వేశారరంగాల వారీ(రూ .కోట్లలో).తయారీ 2,338, ఇంధనం 897, నిర్మాణం 4,354, ఆతిథ్యం 2,503, స్థిరాస్తి 5,391, ప్రజాపాలన 2,362, ఇతర సేవా రంగాల్లో 4,754 సాధించాలని లక్ష్యం నిర్దేశించుకున్నారుప్రతిఫలం దక్కేలా పథకఅభివృద్ధితో పాటు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. జిల్లాలోఎన్టీఆర్ భరోసా : ప్రతి నెలా 2,74,186 మందికి రూ.116.19 కోట్లు చెల్లిస్తున్నారు.స్రీశక్తి : గత నెల రెండో పక్షంలో 11,35,113 మంది మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు. మొత్తం ప్రయాణికుల్లో 65 శాతం మంది మహిళలు రూ.4.264 కోట్లు లబ్ధి పొందారతల్లికి వందనం : 2,19,332 మంది విద్యార్థుల తల్లులు రూ.328 కోట్లు లబ్ధిపొందారు.దీపం-2 : ఇప్పటి వరకు రెండు విడతలుగా 8,83,536 గ్యాస్ సిలెండర్లు ఉచితంగా పంపిణీ చేయడంతో రూ.65.41 కోట్లు లబ్ధి కలిగింఅన్నదాత సుఖీభవ : 2,27,700 రైతులకు తొలి విడతగా రూ.152.45 కోట్లు ప్రభుత్వం జమ చేసింది.సమష్టి కృషితో అభివృదిముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నాం. ఇందుకు అందరి సహకారం అవసరం. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు విజయవంతం చేస్తాం. ఉపాధి అవకాశాల పెంపునకు కొత్త పరిశ్రమలు నెలకొల్పేలా ఔత్సాహికులను ఆహ్వానిస్తున్నాం.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్

విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్26: చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ భద్రతా పరిస్థితులను, సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేసి సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లాగ్ బుక్ నిర్వాహణ మరియు ఇతర అంశాలపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో చర్చించారు. ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామీణ తహశీల్దార్ పాల్ కిరణ్, స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## ఘనంగా ముగిసిన నర్సింగ్ విద్యార్థుల రెండు రోజుల రాష్ట్ర సదస్సు




ఎంవిపి కాలనీ,(మనసులోమాట)సెప్టెంబర్26: ఆంధ్ర విశ్వవిద్యాలయం కన్వెన్షన్ సెంటర్ వేదికగా 31 వ ఎస్ ఎన్ ఏ ఐ ద్వై వార్షిక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి సదస్సు 2025 ఘనంగా ముగిసింది. ట్రైన్డ్ నర్సస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ శాఖ ఈ కార్యక్రమాన్ని లెర్నింగ్ టుడే లీడింగ్ టుమారో ద జర్నీ ఆఫ్ ఏ నర్సింగ్ స్టూడెంట్ అనే అంశంపై సదస్సును నిర్వహించింది. ముందుగా ఫ్లోరెన్స్ నైటేంగిల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన దాదాపు మూడువేల మంది విద్యార్థులు ఉత్సాహంగా రెండు రోజుల రాష్ట్ర సదస్సులో ఉత్సాహంగా భాగస్వాములయ్యారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు డాక్టర్ సి.ఆర్ షంషీర్ బేగం మాట్లాడుతూ విశాఖ వేదికగా నిర్వహించిన రెండు రోజుల సదస్సు విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భాగస్వామ్యం, వారి సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విధానం ఎంతో అభినందనీయమన్నారు. సదస్సును సద్వినియోగం చేసుకొని తమ నైపుణ్యాలను ప్రదర్శించిన తీరును అభిలషనీయమన్నారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ శాఖ కార్యదర్శి ఏపీ ఎన్.ఎం.సి రిజిస్ట్రార్ ఆచార్య కె. సుశీల మాట్లాడుతూ నిత్యం పుస్తకాలతో మమేకమై ఉండే విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక, మేధో పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారన్నారు. పోటీలలో పాల్గొనడం, ప్రతిభ చూపడం వారిలో సామర్థ్యాలను వెలుగులోకి తెచ్చాయన్నారు. భవిష్యత్ తరం నాయకత్వానికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నారన్నారు. టి.ఎన్.ఎ.ఐ ఆంధ్ర ప్రదేశ్ ఎస్.ఎన్.ఎ సలహాదారు డాక్టర్ ఎం.సత్య వల్లి అసోసియేషన్ తరపున భాగస్వాములైన కళాశాలల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రంగోలి, పేపర్ ప్రజెంటేషన్, క్రీడలు, సాంస్కృతి అంశాలలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నారు. విజేతలకు బహుమతులను ప్రధానం చేసారు.కార్యక్రమంలోసమావేశంలో ఎగ్జిక్యూటివ్ సభ్యులు కె.ఝాన్సీ లక్ష్మీభాయి, డి.ఉష పన్నగ వేణి, డాక్టర్ టి. అన్నమ్మ, కె.పద్మావతి, ఆచార్య బి.అనంతమ్మ, కె.వి శ్రీ దేవి, జె.లీల, ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్ పర్సన్ ప్రీతం లూక్స్, కో చైర్ పర్సన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ.. ఇక పది జోన్లు

విశాఖపట్నం(మనసులోమాట)సెప్టెంబర్26: మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలోని జోన్లను నియోజకవర్గాలవారీగా విభజించాలన్న ఎమ్మెల్యేల అభ్యర్థన ఫలించింది. జోన్లను విభజించి, వాటికి వార్డులను కేటాయిస్తూ మున్సిపల్‌శాఖ మెమో విడుదల చేసింది. ఎమ్మెల్యేల ప్రతిపాదనపై ఇటీవల కౌన్సిల్‌లో చర్చించి, కార్పొరేటర్ల అభ్యంతరాలను స్వీకరించిన జీవీఎంసీ అధికారులు భీమిలి, పెందుర్తి నియోజకవర్గాలకు అదనంగా ఒక్కో జోన్ కావాలని కోరారు. దీంతో మొత్తం పది జోన్లుగా జీవీఎంసీని విభజించారు.

**జోన్‌లలో వార్డుల కేటాయింపు ఇలా..**

భీమునిపట్నం: 1,2,3,4 మధురవాడ: భీమిలి నియోజకవర్గంలోని 5, 6, 7, 8, 98 వార్డులు. తూర్పు: 9వ వార్డు నుంచి 23 వరకు(14 మినహా).. అలాగే 28వ వారు

ఉత్తరం: 14, 24, 25, 26, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 53, 54, 55. దక్షిణం: 27, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 41.పశ్చిమం: 40, 52, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 89, 90, 91, 92. పెందుర్తి: 88, 93, 94, 95, 96,




97గాజువాక: 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 86, అగనంపూడి: 77, 78, 79, 85 బీ అనకాపల్లి జోన్‌లో 80, 81, 82, 83

# సీఎం హెచ్చరికతో.. మార్పు వస్తుందా?

శ్రీకాకుళం, (మనసులోమాట)సెప్టెంబర్26: జిల్లాలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో గర్భిణులకు ఇష్టారాజ్యంగా సిజేరియన్లు చేసేస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కొంతమేర సాధారణ ప్రసవాలు జరుగుతున్నా.. ప్రైవేటు ఆస్పత్రుల్లో మాత్రం 90 శాతం సిజేరియన్లు ఉంటున్నాయి. గర్భిణులు పురిటినొప్పులతో ప్రైవేటు ఆస్పత్రికి వెళితే చాలు.. బిడ్డ అడ్డం తిరిగిందని, ఇతరత్రా అనారోగ్య సమస్యలు ఉన్నాయని చెబుతూ.. తల్లీబిడ్డ క్షేమంగా ఉండాలంటే అత్యవసరంగా సిజేరియన్ చేయాల్సిందేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. మరికొందరు వైద్యులు ప్రజల సెంటిమెంట్‌ను ఆసరాగా చేసుకుని ముహూర్తం చూసుకోండి.. దాని ప్రకారం ఆపరేషన్ చేసేద్దామని చెబుతూ సిజేరియన్లను ప్రోత్సహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. జిల్లావైద్య ఆరోగ్యశాఖ కానీ, కలెక్టర్ తదితర అధికారులు కానీ ప్రైవేట ఆస్పత్రులపై నిఘా సారించడం లేదు. నిబంధనలు అమలుపై కనీసస్థాయిలో ఆకస్మిక తనిఖీలు కూడా చేయడం లేదు. దీంతో ప్రైవేటు ఆస్పత్రుల వైద్యులు సిజేరియన్ల పేరుతో గర్భిణుల కుటుంబ సభ్యుల దగ్గర అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లు చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఇదే తంతు జరుగుతున్నా పట్టించుకున్న నాథులు లేరుఇదీ జిల్లాలో పరిస్థితి.జిల్లాలోని ప్రతి వంద ప్రసవాల్లో తొంబై సిజేరియన్‌లే చేస్తున్నారు. సాధారణ ప్రసవం కోసం వైద్యసిబ్బందికి ఆసక్తి చూపకపోవడం.. సిజేరియనే బెటర్ అంటూ చెప్పడంతో గర్భిణులకు 'కోత' తప్పడంలేదు. '2024-25' సంవత్సరంలో

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో 28,846 ప్రసవాలు జరిగాయి. ఇందులో సాధారణ ప్రసవాలు 7,183 కాగా.. 21,663 మందికి సిజేరియన్లు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు 10,323 ప్రసవాలు అయ్యాయి. ఇందులో సాధారణ ప్రసవాలు 2,498 మాత్రమే.




ఏకంగా 7,825 సిజేరియన్లు చేశారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రసవాల గణాంకాలపై అధికారులతో సీఎం చంద్రబాబునాయుడు సమీక్షించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కన్నా ప్రైవేటు ఆస్పత్రుల్లో ఎక్కువగా సిజేరియన్లు జరుగుతున్నట్టు గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత ప్రసవాలకు ప్రాధానమివ్వాలని స్పష్టం చేశారు. కాగా.. సీఎం హెచ్చరికతోనైనా ప్రైవేటు వైద్యుల తీరులో మార్పు వస్తుందా? అన్న చర్చ సాగుతోందిసీఎం ఆదేశం నెరవేరాలంటే.. ఇలా చేయాఆస్పత్రుల్లో ప్రసవాలకు వస్తున్న వారి వివరాలతోపాటు.. ర్యాండమ్‌గా తనిఖీలను వైద్యాధికారుల బృందం చేపట్టాలి. ఇందుకు పక్క జిల్లా వైద్య బృందం వస్తేనే బాగుంటుంది. గర్భిణీకి సంబంధించిన వైద్యపరీక్షలు.. ఇతరత్రా రిపోర్టులను పరిశీలించాలి. నిజంగా సిజేరియన్ అవసరమైతేనే చేశారా? అన్న విషయాన్ని నిర్ధారించాలి. అలా అయితేనే కొన్నాళ్లకైనా సిజేరియన్లకు కట్టడి పడుతుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతినెలా కలెక్టరేట్‌లో ప్రసవాలు, సిజేరియన్లపై అధికారులు సమీక్ష చేపట్టాలి. ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని సూచనలిస్తే సత్వర ఫలితముంటుంది. లేదంటే కోతలకు అడ్డుపడే అవకాశముండదు.

## మాంచి కిక్కిచ్చే.. ట్రెక్కింగ్



విజయనగరం,(మనసులోమాట)సెప్టెంబర్26: :'చెట్టులెక్కగలవా.. ఓ నరహరి పుట్టలెక్కగలవా.. చెట్టులెక్కి.. ఆ చిటారుకొమ్మన చిగురు కోయగలవా..' ఈ పాట వినే ఉంటా రు.. తామూ విని.. చెట్లు, పుట్టలే కాదు కొండకోనల్లో తిరిగేస్తున్నా మంటున్నారు పలువురు యువతీ, యువకులు. ఉమ్మడి జిల్లాతో పాటు అనంత గిరి శిఖరాల వైపునకు అడుగులేస్తూ ఆహ్లాదాన్ని పొందుతున్నారు. ఈ సాహసీకులతో చిన్నారులు, వృద్ధులు సైతం జత కడుతున్నారు. - న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేటఉమ్మడి జిల్లాలో కొండలెక్కువ. గంట్యాడ, నెల్లిమర్ల, పాచిపెంట, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, సీతంపేట తదితర మండలాల్లో వేల కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. ఘాట్ రోడ్లు సైతం కనిపిస్తాయి. ఆహ్లాదకరమైన వాతావరణం వీటి సొంతం. ఉదయం, సాయంత్రం వేళలతో పాటు వర్షాల సమయంలో మేఘాలు గిరిశిఖరాలతో దోబూచులాడుతాయి. వాటిలో లీనమయ్యేందుకు యువత సాహసాలు చేస్తోంది. ఇందులో భాగంగా బృందాలుగా ఏర్పడి ట్రెక్కింగ్ బాట పడుతోంది. చైతన్యం కోసం..విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన 25 మంది సభ్యులు బృందంగా ఏర్పడ్డారు. ఇందులో గృహిణులు, విద్యార్థులు, వ్యాపారస్థులున్నారు. ఎఫ్అండ్‌సీ సంస్థ ఆధ్వర్యంలో వారంతా ఇప్పటికే రామతీర్థం, నరవ, విజ్జీ తదితర కొండలను చుట్టేశారు. సంస్థ వీరికి అవసరమైన సదుపాయాలు కల్పిస్తోంది. ప్రకృతి విశేషాలు, వాతావరణంలో మార్పులు, ఆరోగ్యం, శారీరక వ్యాయామం తదితర అంశాలపై అవగాహన కల్పించడం, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కొండలను ఎక్కుతున్నట్లు సభ్యులు చెబుతున్నారపచ్చదనాన్ని చూపిస్తూ.మన్యంలో ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లు పెరిగారు. గిరిజన తండాలు, అక్కడి జీవన విధానాన్ని తెలియజేస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పెడుతున్నారు. ఇదే క్రమంలో కొండలెక్కుతూ అక్కడి పచ్చదనాన్ని, వివిధ రకాల జంతువులు, పక్షుల చిత్రాలను ప్రజలతో పంచుకుంటున్నారు. సీతంపేట, సాలూరు, గుమ్మలక్ష్మీపురం, కొఠియా ప్రాంతాల్లో వీరుఎక్కువగా ఉన్నారజాగ్రత్తలు తప్పనిసరి.'రామతీర్థం సమీపంలోని బోడికొండలు జారుడు స్వరూపాన్ని కలిగి ఉంటాయి. పార్వతీపురం, నీలావతి, అనంతగిరి, సాలూరులోని కొఠియా గిరులు ప్రమాదకరంగా దర్శనమిస్తుంటాయి. విష పురుగులు, పాములు, నక్కలు, అడవి కుక్కల సంచారం ఎక్కువ. మెంటాడ అడవుల్లో పులులు సంచరిస్తున్నాయనే ప్రచారముంది. స్థానికుల సహకారంతో ఆయా ప్రాంతాలకు వెళ్లడం మంచిది' అని ఐటీడీఏ, పర్యాటక, అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. ట్రెక్కింగ్ షూట్‌తో పాటు షేఫ్టీ త్రెడ్స్, తాళ్లను తీసుకెళ్లాలని పేర్కొంటున్నారుకొత్త అనుభూతి కలుగుతోంది.. ఉద్యోగాలతో ఖాళీ ఉండడం లేదు. దీంతో వారాంతం లేదా పండగలు, ప్రత్యేక రోజుల్లో స్నేహితులతో కలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లడం అలవాటు చేసుకున్నా. ఆహ్లాదంతో పాటు ఆరోగ్యంగా ఉండగలుగుతున్నా. కొండలెక్కిదిగడమే పెద్ద సాహసం. కొత్త అనుభూతి కలుగుతోంది.

# కొత్త గురువులు వస్తున్నారు

శ్రీకాకుళం, మనసులోమాట)సెప్టెంబర్26: వారంతా ఉపాధ్యాయ వృత్తిలో చేరాలని అహర్నిశలు కష్టపడి చదివారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో అర్హత సాధించి.. ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. అమరావతిలోని వెలగపూడి సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా కొత్త ఉపాధ్యాయులు అందరికీ గురువారం నియామక పత్రాలు అందజేశారు. జిల్లాకు సంబంధించిన 673 మంది నూతనోపాధ్యాయులను నియామకపత్రాలు అందుకున్నారు. పాతపట్నం నియోజకవర్గం నుంచి 91 మంది

**నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు**

అభ్యర్థులు డీఎస్సీలో అర్హత సాధించారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు చెందిన 'ఎంఏఆర్' ట్రస్టు ద్వారా శిక్షణ పొందినవారిలో 21 మంది అభ్యర్థులు ఉపాధ్యాయ కొలువు పొందారు. వారిని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తదితరులు అభినందించారు. వారి చేతులమీదుగా కొంతమంది అభ్యర్థులు మరోసారి నియామక పత్రాలు అందుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాకు చెందిన పలువురు కొత్త ఉపాధ్యాయులు మాట్లాడారు. తమ కల నెరవేరిందని, నిరీక్షణ ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. బాధ్యతతో ఉపా ధ్యాయ వృత్తి చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆమదాలవలస, నరసన్నపేట, పలాస ఎమ్మెల్యేలు కూన రవికుమార్, బగ్గు రమణమూర్తి, గౌతు శిరీష పాల్గొన్నారు. మొదటి ప్రయత్నంలోనే. మొదటి ప్రయత్నంలోనే ఉపాధ్యాయ ఉద్యోగం సాధించడం చాలా ఆనందంగా ఉంది. 2018లో బీఈడీ పూర్తి చేశాను. 2019లో జరిగిన డిఎస్సీకి దరఖాస్తు చేశాను. అప్పట్లో మా అబ్బాయికి ఆరోగ్యం బాగా లేనందున పరీక్షకు హాజరుకాలేపోయాను. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకపోవడంతో చాలా బాధ పడ్డాను. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీపై మళ్లీ ఆశలు చిగురించాయి. రోజుకు 12 గంటలపాటు చదివాను. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ బయోలాజీలో అర్హత సాధించాను.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |




# ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్



విజయవాడ(మనసులోమాట)సెప్టెంబర్ 26: ఇంద్రకీలాద్రి అమ్మవారిని రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ దర్శించుకున్నారు. దుర్గ గుడికి చేరుకున్న ఆయనకు దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, దుర్గగుడి ఈవో శీనా నాయక్ స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ ప్రత్యేక పూజలు చేశారు.

# కరెన్సీ నోట్లతో మహాలక్ష్మిగా అలంకరణ

అమలాపురం కలెక్టరేట్ కు వెళ్లేమార్గంలో ఉన్న ఆలయం



అమలాపురం(మనసులోమాట)సెప్టెంబర్26: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీదేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం అమ్మవారితో పాటు ఆలయాన్ని భారీగా కరెన్సీ నోట్ల అలకరించారు. రూ.4కోట్ల41లక్షల 99వేల 999 విలువైన కరెన్సీ నోట్లతో అలంకరణ చేశారు. చూడ్డానికి ఎంతో అద్భుతంగా ఉండడంతో పెద్ద ఎత్తున భక్తులు వాసవీమాతను దర్శించుకునేందుకు వస్తున్నారు. రంగురంగుల నోట్లు విద్యుత్ దీపాల అలంకరణలతో పలువురుని ఆకట్టుంటున్నాయి.

# త్వరలో ధాన్యంకొనుగోలుకేంద్రాలు ఏర్పాటు



తాడేపల్లిగూడెం(మనసులోమాట)సెప్టెంబర్26: ధాన్యం కొనుగోలు కేంద్రాలను అక్టోబర్ 10వ తేదీ లోపు ఏర్పాటు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి వెల్లడించారు. శుక్రవారం తాడేపల్లిగూడెం (%వీ%) మాధవరం కమ్యూనిటీ హాల్లో రైతులతో సమావేశం నిర్వహించారు. ఆర్ఎస్కేలలో నిర్ధారించిన తేమ శాతం మాత్రమే పరిగణలోకి తీసుకుంటామన్నారు. సర్పంచ్ ముప్పిడి సూర్యకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి నారాయణరావు పాల్గొన్నారు.

# రణభేరికి తరలిన యుటిఎఫ్ నేతలు




మొగల్తూరు (మనసులోమాట)సెప్టెంబర్26: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కార నిమిత్తం యుటిఎఫ్ గుంటూరులో నిర్వహించిన రణభేరికి మండల నాయకులు గురువారం తరలి వెళ్లారు. విద్యాశాఖలో ఎదురవుతున్న సమస్యలపై చర్చించడం, ప్రభుత్వం తీసుకుంటున్న వ్యతిరేక విధానాలపై రాబోయే రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరుగుతుందని పలువురు నాయకులు తెలిపారు. రణభేరికి తరలి వెళ్లిన వారిలో మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చింతపల్లి కృష్ణమోహన్, సిహెచ్.శ్రీనివాస్, కెఎన్.గంగరాజు, బి.మీనాక్షి, బి.దుర్గాంబిక ఉన్నారు.

# స్వచ్ఛత వైపు అడుగులు వేయాలి’



కాకినాడ (మనసులోమాట)26:‘జిల్లాలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛతాహీ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొని పరిసరాలను పరివుభ్రం చేశారు. అవగాహన ర్యాలీలు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కాకినాడ ప్రజలందరూ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో స్వచ్ఛతాహీ సేవ స్ఫూర్తితో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణను శుభ్రం చేశారు. చెత్తను తొలగించి మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛతాహీ సేవా స్ఫూర్తితో కనీసం రోజుకో గంటపాటైనా పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. మన ఇంటితోపాటు పని చేసే కార్యాలయాల పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. మన పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు మానసిక ఆరోగ్యం పొందవచ్చని తెలిపారు. స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెసి రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషా, డిఆర్ఓ వెంకటరావు డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవులా నాయక్, సిపిఓ పి.త్రినాథ్, కలెక్టరేట్ ఎఓ ఎస్.రామ్మోహన్‌రావు, వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు. తాళ్లరేవు స్వచ్ఛతాహీ కార్యక్రమంలో భాగంగా కోరంగి పంచాయతీ సీతారామపురంలో గురువారం సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన పారిశుధ్య కార్మికులను సత్కరించారు. తొలుత గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలంటూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ పారిశుధ్య కార్మికులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మణరావు, ఎఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి బిజెవి.రమణ, ఉప సర్పంచ్ కామాడి భైరవమూర్తి, ఎంపిటిసి సభ్యులు పోతుల రత్నకుమారి, టిడిపి నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, అత్తిలి బాబూరావు, వాడ్రేవు వీరబాబు పాల్గొన్నారు. జగ్గంపేట స్థానిక పంచాయితీ కార్యదర్శి జి.శివ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. సచివాలయం వద్ద, సంతమార్కెట్లోని పరిసరాలను పరిశుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎవిఎస్.చంద్రశేఖర్, ఇఓపిఆర్‌డి సత్యనారాయణమూర్తి, సిడిపిఓ ఎం.పూర్ణిమ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, హరిగోపాల్, దేవరపల్లి మూర్తి, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. కరప కరపలో ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓ సలాది శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజలు శ్రమదానం నిర్వహించారు. ప్లాస్టిక్ చెత్త, ఘన వ్యర్థాలను తొలగిస్తూ స్వచ్ఛతపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ ముద్రగడ రమేష్, నాయకులు భోగిరెడ్డి కొండబాబు, బండారు మురళీ, భోగిరెడ్డి గంగాధర్, సొసైటీ ఛైర్మన్ సైనవరపు భవానిశంకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ వర్ధన్, ఎపిఓ ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు. కాకినాడ రూరల్ రమణయపేట పంచాయతీ పరిధి ఎస్ఆర్ఎంటి గెస్ట్ హౌస్ నుంచి సర్పవరం జంక్షన్ వరకు స్వచ్ఛతాహీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్‌మోహన్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఓ లక్ష్మణరావు, ఎంపిడిఓ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. సామర్లకోట స్థానిక సీతారామ కాలనీలోని మున్సిపల్ పార్క్‌లో శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. మున్సిపల్ ఇన్‌ఛార్జ్ ఛైర్‌పర్సన్ గోకిన సునేత్రదేవి, కమిషనర్ శ్రీవిద్య, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు పాలిక కుసుమ, హెచ్‌ఎం తోటకూర సాయిరామకృష్ణ, టిడిపి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, బలుసు వాసు, తదితరులు పాల్గొన్నారు. అలాగే సామర్లకోట రైల్వే స్టేషన్‌లో రైల్వే ఉద్యోగులు, కార్మికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో శ్రమదానం చేశారు. రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏలేశ్వరం మండలంలోని ఎర్రవరం గ్రామంలో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఎంపిడిఓ సిహెచ్.రవికుమార్ వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు, కూటమి నాయకులు బస ప్రసాద్, మైరాల కనకారావు, మండల ఉద్యానవన శాఖ అధికారి కె.దివ్యశ్రీ, కార్యదర్శి రామరాజువర్మ, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. రౌతులపూడి రౌతులపూడి ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి, వైద్యులు స్వాగత్, ఆరోగ్య మిత్ర శ్రీనివాస్ శ్రమదానం చేశారు. గండేపల్లి స్థానిక పిహెచ్‌సి వద్ద శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె.హరికృష్ణసత్యరెడ్డి, డిప్యూటీ ఎంపిడిఓ ఐఎన్.శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు కూతురు మోహన్‌రావు, నాయకులు బొల్లంరెడ్డి రామకృష్ణ రెడ్డి, పరిపాలన అధికారి చంద్రరావు, సెక్రెటరీ వీఆర్.ఫణీంద్రకుమార్, ఎపిఎం సన్యాసిరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పారిశుధ్య కార్మికుడు వెంకన్నను సత్కరించారు.

# ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్త్ క్లబ్



ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెల్త్ క్లబ్

పాలకొల్లు : నేటి యువత జీవన శైలి ఆరోగ్యకరంగా మార్చుకొని ఎటువంటి భవిష్యత్ సమస్యలు రాకుండా జాగ్రత్తపడి, మంచి భవితను భావితరాల వారికి అందించాలని పాలకొల్లు ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ల్యాబ్ టెక్నీషియన్ లెక్చరర్ బి.ప్రేమజ్యోతి పేర్కొన్నారు. కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవం సందర్భంగా మహిళా అధ్యాపకులు, విద్యార్థినులతో కలసి హెల్త్ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం హెల్త్ క్లబ్ ఏర్పాటుకు ఎంతో దోహదపడుతుందని సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ వికె.మల్లేశ్వరరావు అన్నారు. నేటి టీనేజ్ బాలికలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, ఆ సమస్యలకు పరిష్కార మార్గాలు అనే అంశంపై అవగాహనా కార్యక్రమం జరిగింది. వక్తలుగా కళాశాల అధ్యాపకులు బి.శ్రీలక్ష్మి, విబిఎల్ కిషోరి పాల్గొన్నారు. అనంతరం ముఖ్య వక్త బి.ప్రేమ జ్యోతికి తోటి మహిళా అధ్యాపకులచే చిరు సన్మానం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్ ఎఎస్ఎస్.రమణ కుమార్ నిర్వహించారు.

# ఘనంగా జాతీయ సేవా పథకం ఆవిర్భావ సభ



సీతారామపురం (మనసులోమాట)26:‘స్వర్ణాంధ్ర కాలేజీలో జాతీయ సేవా పథకం ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ కెవి.సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవకు ప్రతిరూపం అని, సేవ ద్వారానే విద్య అనేది సార్థకం అవుతుందని చెప్పారు. కళాశాల కోశాధికారి కె.వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ నేటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రేపటి భవిష్యత్తుకు కాబోయే నాయకులని చెప్పారు. కళాశాల డైరెక్టర్ అడ్డాల శ్రీహరి మాట్లాడుతూ నేటి యువత దేశానికి వెన్నెముకని, ఎన్ఎస్ఎస్ సేవ ద్వారా యువత దృఢంగా తయారవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్‌కి, కాలేజీకి ఎన్నో సంవత్సరాలుగా అత్యున్నత సేవలందిస్తున్న బోధనేతర సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ కార్యక్రమాల్లో, అకడమిక్ కార్యక్రమాల్లో అత్యున్నత ప్రతిభ కనబరిచిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ టివివి.ప్రసాద్, ఎస్.కీర్తికుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.గోపీచంద్, ఎస్‌హెచ్ విభాగాధిపతి వి.స్వామినాథం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విశ్వమాణిక్యాలరావు, ఎంవి.కృష్ణమోహన్, వివిధ విభాగాధిపతులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రాపర్తిలో అమ్మవారికి బోనాలు సమర్పణ



పిఠాపురం(మనసులోమాట)సెప్టెంబర్26: కాకినాడ జిల్లాలోని పిఠాపురం మండలం రాపర్తి గ్రామంలో దసరా ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం దుర్గమ్మల్లేశ్వరి అమ్మవారికి 250 బోనాలను గ్రామస్థులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భవానీ మాలాధారణ భక్తులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. జైభవానీ...జైజై భవానీ నామస్మరణతో ప్రాంగణం మార్మోగిపోయింది.

# 21 వాటర్ ప్లాంట్లు సీజ్



గుంటూరు (మనసులోమాట)26: కలుషిత తాగు నీటిని సరఫరా చేస్తున్న 21 మినరల్ వాటర్ ప్లాంట్లను గుంటూరు నగరపాలక సంస్థ సీజ్ చేసింది. నగరంలో కొన్ని ప్రాంతాల్లో కలుషిత నీరు, ఆహారం వల్ల డయేరియా కేసులు నమోదతున్న నేపథ్యంలో నగరంలోని 120 మినరల్ వాటర్ ప్లాంట్లు సరఫరా చేస్తున్న తాగు నీటి నమూనాలను మంగళగిరిలోని ఐపిఎంపిహెచ్ ల్యాబ్, గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలోని రీజినల్ పిహెచ్ లాబరేటరీలో పరీక్షించారు. 21 ప్లాంట్ల నుండి విక్రయించే నీటిలో హానికారిక బ్యాక్టీరియాను గుర్తించినట్లు కమిషనర్ పి.శ్రీనివాసులు తెలిపారు. ఆయా ల్యాబ్ రిపోర్డును ప్రభుత్వానికి పంపారని, ప్రభుత్వం తక్షణమే ఆయా వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించిందని, కలెక్టర్ ఆదేశాల మేరకు వాటర్ ప్లాంట్లు సీజ్ చేశామని పేర్కొన్నారు.గురుశ్రీ మినరల్ వాటర్ ప్లాంట్, ఏ.టి ఆగ్రహారంలోని బాషా కూల్ డ్రింక్, శివనగారాజు కాలనీలోని వాసవి వాటర్ ప్లాంట్, నెహ్రు నగర్‌లోని ఆర్‌కె వాటర్ ప్లాంట్, నగరాలలోని స్వాతి అండ్ ఫుడ్ వాటర్ ప్లాంట్, స్తంబాలగరువులోని ఎలైన్‌ఫ్రెష్ వాటర్, మద్దిరాల కాలనీలోని పరమేష్ హెూల్‌సేల్, సంపత్ నగర్‌లోని నరేష్ షాప్, కొబాల్ట్‌పేటలోని ఉమర్ బాషా ఫ్లేవర్డ్ వాటర్, పలకరూరులోని ఎన్.టి.ఆర్ సుజల ప్లాంట్, హిమని నగర్‌లోని సరస్వతికష స్టోర్, బుడంపాడులోని స్టైన్‌లెస్ స్టీల్ స్టోరేజ్ ట్యాంక్, ఏటుకూరులోని మేఘనషాప్, లాల్‌పురం రోడ్డు 76వ సచివాలయం దగ్గరలోని ప్లాంట్లు సీజ్ అయిన జాబితాలో ఉన్నాయి.

# విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ శిక్షణ



పాలకొల్లు:విద్యార్థులకు నిజ జీవితంలో ఇంటర్న్‌షిప్ ఎంతగానో ఉపయోగపడుతుందని పాలకొల్లు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ఎన్.ప్రసాద్‌కుమార్ తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు వృత్తి నైపుణ్య విద్యలో భాగంగా బిఎఫ్ఎస్ఐ ట్రేడ్ తరుపున పిఎంశ్రీ కింద సమగ్ర శిక్ష ఆధ్వర్యాన గురువారం ఇంటర్న్‌షిప్ శిక్షణ ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా విద్యార్థులు ఈనెల 22న ప్రారంభమైన ఈ ఆచరణాత్మక శిక్షణ అక్టోబర్ 1 వరకు కొనసాగుతుంది. బ్యాంకులో జరిగే అన్ని కార్యకలాపాలను బ్యాంకు ఆఫీసర్లు ద్వారా శిక్షణ పొంది, కస్టమర్లకు బ్యాంకు సేవలను విద్యార్థులు అందిస్తారు. దీని ద్వారా విద్యార్థులలో వృత్తి నైపుణ్యత మెలకువలు వృద్ధి చెందడానికి ఇంటర్న్‌షిప్ అనేది ప్రధాన భూమిక పోషిస్తుందని పాలకొల్లు బిఆర్ ఎంవి మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.ఝాన్సీ లక్ష్మి బారు తెలిపారు. ఇంటర్న్ షిప్ 10 రోజులు బిఎఫ్ఎస్ఐ ట్రేడ్‌కి చెందిన ఒకేషనల్ ట్రైనర్ ఎ.పుష్పమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

# నియంత్రణలో అతిసార

**సర్వజన ఆసుపత్రిలో 91 కేసులు చికిత్స పొందుతున్నారు -నిశితంగా పర్యవేక్షిస్తున్నాం సీఎస్ తో కలెక్టర్ అన్సారియా**



గుంటూరు (మనసులోమాట)26: జిల్లాలో అతిసార వ్యాధి నియంత్రణలో ఉందని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ శుక్రవారం జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 177 కేసులు నమోదు అయ్యాయన్నారు. గుంటూరు పట్టణం నుండి 152 కేసులు రాగా, గ్రామీణ ప్రాంతం నుండి 25 కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి కేసులు నమోదు అయ్యాయని, ఆయా ప్రాంతాలకు ప్రత్యేక అధికారులను నియమించి నిశితంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 91 కేసులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నియంత్రణ చర్యలు పూర్తి స్థాయిలో చేపట్టామని 120 ప్రైవేట్ ఆర్.ఓ ప్లాంట్లను గుంటూరు పట్టణంలో తనిఖీ చేయగా 21 ప్లాంట్లలో హానికారక బ్యాక్టీరియాను గుర్తించడం జరిగిందని, వాటిని తక్షణం సీజ్ చేశామని వివరించారు. గ్రామీణ ప్రాంతంలో 140 ప్రైవేట్ ఆర్.ఓ ప్లాంట్లను తనిఖీ చేయగా 16 నీరు కలుషితం జరిగినట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, దాదాపు 8 వేల గృహాలలో సర్వే చేశామని అన్నారు. నీటి సరఫరాను నిలుపుదల చేసి ప్రత్యేకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. వ్యాధుల విస్తృతికి ప్రమాదకరంగా ఉండవచ్చు అనే బయట ఆహార విక్రయాలు నివారించామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ అతిసార వంటి వ్యాధులు ప్రబలిన తక్షణం ఆయా ప్రాంతాల్లో తాగునీరు నిలుపుదల చేయడం, పారిశుధ్యం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. 24 గంటల్లో అరికట్టుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ లు సంబంధిత మున్సిపల్ కమిషనర్ లను పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర పాలక కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**రజకసత్రంలో ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే నసీర్**

గుంటూరు (మనసులో మాట) :భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం జమీందారీ వ్యవస్థపై ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా నగరంలోని రజకసత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పోరాటం చరితాత్మకమన్నారు. భూమి నాది, పంట నాది .. మీ పెత్తనమేంటని దొరలని ప్రశ్నించిన వీరనారి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడటానికి ధైర్యం కావాలని, అప్పుడే బానిసత్వాన్ని జయించవచ్చని చాటిచెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారంటే ఆమె పోరాటం గొప్పతనం తెలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిశీలకులు గంజం రాఘవేంద్ర, డిప్యూటీ మేయర్ సజీలా, జాగర్లమూడి శ్రీనివాసరావు, కార్పొరేటర్స్ ఇర్రి ధనలక్ష్మి, మీరవాలి,చీష్టి, డివిజన్ అధ్యక్షులు జ్యోతుల



జస్వంత్, జడ సురేష్, మాదాసు శేఖర్, బంతల సాయిబాబు, కలికిపూడి అంకమ్మరావు, దుర్గాప్రసాద్, చట్టా కనకారావు, పొదిలి రమేష్, సంగేపు రాజేష్, మోపిదేవి రాజేష్, దమ్మాటి భాస్కర్, వల్లూరి సాయి చైతన్య, రావూరి మోహన్రావు, రాచకొండ లక్ష్మయ్య, వీరవల్లి బాలచంద్ర, ఈదర నాగేశ్వరరావు, గూడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై తెల్లవారుజామున అగ్నిప్రమాదం



కాకినాడ జిల్లా (మనసులోమాట)26:అన్నవరం రత్నగిరిపై శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం జరిగింది. ఆలయ పడమటి రాజగోపురం వద్ద ఉన్న నాలుగు దుకాణ సముదాయాలలో మంటలు చెలరేగి ఫ్యాన్సీతో పాటు మరో ఐదు దుకాణాలకు వ్యాపించాయి. భద్రతా సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో మంటలను అదుపులోకి తెచ్చారు. విద్యుదాఘాతం కారణమని, దాదాపు రూ.10 లక్షల వరకూ ఆస్తి నష్టం జరిగి ఉండవచ్చునని అంచనా.

# గేట్లన్నీ తెలిచి నీరు విడుదల



విజయపురిసౌత్ (మనసులోమాట)26: నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి ప్రవాహం కొనసాగుతోంది. దీంతో గురువారం సాగర్ ప్రాజెక్టు 26 గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లను 5 అడుగుల వరకు, 4 గేట్లను 10 అడుగుల వరకు ఎత్తి 2,28,330 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 2,93,744 క్యూసెక్కులు వస్తుండగా సాగర్ నుండి మొత్తం ఔట్‌ఫ్లోగా 2,73,169 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. కుడికాల్వకు 9,019 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,130, ఎస్ఎల్‌బిసికి 2,400, వరద కాల్వకు 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 586.70 అడుగుల వద్ద ఉంది. ఇది 303.9495 టీఎంసీలకు సమానం.

# విజయవాడలో షర్మిళ ఆందోళన



విజయవాడ(మనసులోమాట)సెప్టెంబర్26: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజయవాడలో ఆందోళన నిర్వహించారు. ఉల్లి రైతుల సమస్యలను ప్రశ్నిస్తూ శుక్రవారం ఆంధ్రరత్న భవన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మెడలో ఉల్లిపాయల దండతో షర్మిల నినాదాలు చేశారు. సీఎం చంద్రబాబును కలిసేందుకు ట్రాక్టర్‌లో అసెంబ్లీ దగ్గరికి వెళ్లేందుకు షర్మిళ ప్రయత్నం చేశారు. దీంతో ఆమెను పోలీసులు అడ్డుకున్నారు. అయినా ఆమె చంద్రబాబును కలిసి రైతుల సమస్యలు చెప్పేందుకు ముందుకు వెళ్తానని పట్టుబట్టారు. సీఎం చంద్రబాబుని కలిసేంత వరకూ ఆందోళన విరమించేది లేదని షర్మిల హెచ్చరించారు.దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# సమస్యలపై న్యాయవాదుల నిరసన



పెద్దాపురం:"న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బార్ అసోసియేషన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెళ్ళ భాస్కరాచార్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్‌గా నెలకు రూ.5000 ఇచ్చేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.10 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీని నేటికీ అమలు చేయకపోవడం దారుణమన్నారు. పైగా ఆ పథకాన్ని నిలుపుదల చేయడం దుర్మార్గమని అన్నారు. న్యాయవాదులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐలు పెద్దాపురం యూనిట్ నాయకులు ఎస్‌కె.వల్లిబాబు, గణేష్, న్యాయవాదులు కె.వెంకటరాయుడు, పి.దొరబ్బాయి, డికె.జైన్, శ్రీనివాస్, ఎంకె.మొహిద్దీన్, నరసింహారావు, బొండు ప్రసాద్, నాయుడు, టి.నూకరాజు, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

# విజయదశమి నాడు జమ

అమరావతి (మనసులో మాట) : ఏపీ రాష్ట్రంలో ఆటో, క్యాబ్ డ్రైవర్లకు ఏటా రూ.15వేలు ఆర్థిక సాయం అందించేందుకు మొత్తం 3,10,385 మందిని ప్రభుత్వం అర్హులుగా గుర్తించినట్లు సమాచారం. విజయ దశమి నాడు సీఎం చంద్రబాబు అక్టోబర్ 2న అకౌంట్లలోకి డబ్బులు జమ చేయనున్నారు.ఈ పథకం అమలుతో ప్రభుత్వానికి రూ.466 కోట్ల భారం పడుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆటో, క్యాబ్ యజమానే డ్రైవర్ గా ఉండాలని, ఇతర గూడ్స్ వాహనాలకు ఈ స్కీం వర్తించదని ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది

# ఆదిత్యలో ఘనంగా ఫార్మసిస్ట్ డే

సూరంపాలెం (మనసులోమాట)26: లోని ఆదిత్య యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ, ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలల్లో వరల్డ్ ఫార్మసిస్ట్స్ డే వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ అర్బన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ షేక్ పర్వీన్ సుల్తానా పాల్గొని మాట్లాడారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్ పోటీ పరీక్షలకు ఎలా సిద్ధం కావాలి? ప్రభుత్వ రంగంలో లభించే వివిధ ఉద్యోగ అవకాశాలపై ఆమె వివరించారు. వివిధ సెమిస్టర్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పథకాలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. డీన్, స్కూల్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ డి.సతీష్‌కుమార్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ షేక్ పర్వీన్ సుల్తానాను సత్కరించారు. సైబర్ సెక్యూరిటీ ఛాలెంజెస్ ట్రెండ్స్ అండ్ ఫ్యూచర్ డైరెక్షన్స్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ అడ్వకేట్ రాయవరపు ప్రదీప్ పాల్గొని హాకింగ్, సైబర్ క్రైం జరిగిన ఉదంతంపై ఎలా స్పందించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ కంప్లయింట్స్ కమిటీ కో ఆర్డినేటర్ శ్వేత, డాక్టర్ మాధవిలత, డాక్టర్ వైదేహి, విద్యార్థులు పాల్గొన్నారు.



# పని గంటల పెంపుతో ఒత్తిడి

కాకినాడ (మనసులోమాట) 26: :శ్రామిక వర్గాన్ని దోపిడీ చేసేందుకు కూటమి ప్రభుత్వం విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. మోడీ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టానికి అనుగుణంగా చంద్రబాబు కార్మికులకు పని గంటలను పెంచేలా అసెంబ్లీలో నిర్ణయం తీసుకోవడం శోచనీయమని కార్మిక వర్గం ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పెట్టుబడిదారులు, కార్పొరేట్‌లకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని కార్మిక సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు.జిల్లాలో 956 చిన్నా, పెద్ద పరిశ్రమల్లో సుమారు 20 వేల మంది పారిశ్రామిక కార్మికులు పని చేస్తున్నారు. అలాగే దాదాపు 2 వేల మంది కాకినాడ పోర్టు కేంద్రంగా కార్మికులు పనులకు వెళుతున్నారు. జిల్లాలో ఉన్న ఆక్వా ప్రాసెసింగ్ యూనిట్లు, జీడీపిక్కల పరిశ్రమల్లో దాదాపు 10 వేల మంది మహిళలు పనులకు వెళుతున్నారు. వీరందరి పైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం పని గంటల పెంపు భారం ప్రత్యక్షంగా పడుతుంది. భవన నిర్మాణరంగ కార్మికులు, ఆటో డ్రైవర్లు, హమాలీలు, రవాణా రంగ కార్మికులు అసంఘటిత రంగంలో పని చేస్తున్నారు. వీరంతా సుమారు 3 లక్షల మంది ఈ జిల్లాలో ఉన్నారు. వీరందరిపైనా పని గంటల పెంపు భారం పరోక్షంగా పడుతుంది. అనేక మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని చంద్రబాబు 13 గంటలకు పెంచడంతో ఆయా సంస్థల యాజమాన్యాలు సంఘటన కార్మికులతో పాటు పనిచేయాలని అసంఘటన కార్మికులపై ఒత్తిడి



తీసుకొచ్చే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వ నిర్ణయం వలన అదనపు పని గంటలు పనిచేస్తే అదనంగా ఒనగూరే ప్రయోజనం కార్మికులకు ఏమీ ఉండదు. వేతనాలు పెరగవు. ఇప్పటికే అరకొర వేతనాలతో రెక్కలు ముక్కలు చేసుకుని పనిచేస్తున్న కార్మిక వర్గం ఇక నుంచి 13 గంటలు గనుక పని చేస్తే మానసిక ఒత్తిడికి లోనై తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. ఇదే అదునుగా యజమాన్యాలు కార్మికులతో గొడ్డు చాకిరీ చేయించే అవకాశం ఉంది. ఇప్పటికే 8 గంటల పని దినాలకు బదులుగా అనేక చోట్ల, పలు పారిశ్రామిక సంస్థల్లో 10 గంటలకు పైనే కార్మికులతో పనులు చేయించుకుంటున్న పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వమే పని గంటలను పెంచుతూ అధికారికంగా నిర్ణయం తీసుకోవడం వలన యాజమాన్యాలు కార్మికుల శ్రమను మరింతగా దోచుకునే అవకాశం ఉంది.మోడీని ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్న చంద్రబాబుకి కార్మిక వర్గం నుంచి తిరుగుబాటు తప్పేలా కనిపించడం లేదు. పని గంటల పెంపు వలన అనేకమంది నిరుద్యోగులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది. దీని ప్రభావం వలన ప్రతి ముగ్గురిలో ఒకరు ఉద్యోగం కోల్పోతారు. ఇప్పటికే నిరుద్యోగ సమస్య తీవ్ర స్థాయిలో ఉంది. ఉద్యోగ అవకాశాలు కల్పించక పోగా ప్రభుత్వం అనేక మందిని ఇటీవల కాలంలో తొలగించింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ సమస్య మరింత జఠినమవుతుంది. ఆకలి మంటతో నిరుద్యోగ యువత ప్రభుత్వంపై జరగబడే అవకాశాలు ఉంటాయి. రాబోయే రోజుల్లో ఉపాధి అసాధ్యంగా మారుతుంది. ఆర్థిక, సామాజిక సంక్షోభానికి దారితీస్తుంది.కార్మికుల ఆరోగ్యంపై ప్రభావంఅధిక పని గంటలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని వైద్యులు అభిప్రాయపడుతున్నారు. అధిక సమయం పని చేయడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం లేకపోలేదని నిపు ణులు హెచ్చరిస్తున్నారు. బర్న్ అవుట్, డిప్రెషన్, ఆందోళనకు కారణ మవుతాయనే అభిప్రాయాలను మానసిక నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప
శనివారం27 సెప్టెంబర్ 2025

# ఘనంగా సాలికట్ల బ్రహ్మోత్సవాలు

యోగముద్ర అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన మలయప్పస్వామి



తిరుమల(మనసులోమాట)సెప్టెంబర్26 : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారికి సింహవాహనసేవ నిర్వహించారు. మలయప్ప స్వామివారు సింహ వాహనాన్ని అధిరోహించి యోగముద్ర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాడ వీధుల్లో వివిధ కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారి వాహనసేవలో పాల్గొని కర్పూర హారతులు సమర్పించారు. మరోవైపు రాత్రి 7 గంటలకు స్వామివారు ముత్యపు పందిరి వాహనంపై భక్తులకు అభయ ప్రదానం చేయనున్నారు.

# ప్రమాదాల నివారణకు పసుపు రేడియం

## ఆరునెలల్లోనే70ప్రమాదాల15మందిమృతి



బంగారుపాళ్యం(మనసులోమాట)సెప్టెంబర్26: ప్రమాదాల బారినుండి రక్షించేందుకు పోలీసులు కొత్తప్రణాళిక రచించారు. రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా రోడ్డుపై పసుపు చారాలతో కూడిన గళ్లను గీసారు. వివరాల్లోవెల్తే ..చిత్తూరుజిల్లా బంగారుపాళ్యం మండలం మొగిలి నుంచి బెంగళూరు–చెన్నై జాతీయ రహదారిపై వెల్లేటప్పుడు జగమర్ల క్రాస్ వరకు 3.5 కి.మీ. రోడ్డు ప్రమాదకరంగా ఉంటుంది. ఇదంతా ఘాట్ రోడ్డు కావడంతో ఇక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీన్ని ద్రుష్టిలో పెట్టుకొని ప్రమాదాల నివారణ కొరకు ఇలా రోడ్డుపై గళ్లు గీసారు. ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండే ఈ మొగలి ఘాట్ పై ఈగీతలుంటాయి. ఈ ఏడాది మొదటి 6 నెలల్లోనే 70 ప్రమాదాలు జరిగి 15 మంది చనిపోయారు. దీంతో ఈ దారిలో వచ్చేవారిని దూరం నుంచే అలర్ట్ చేసేందుకు ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పసుపు రేడియం పెయింట్‌తో ఇలా ఏర్పాటు చేశారు. ఇవి దూరం నుంచే త్రీడీ ఆకారంలో కనిపించడంతో డ్రైవర్లు నెమ్మదిగా వస్తుంటారు. ఈ ఏర్పాటు తర్వాత ప్రమాదాలు కాస్త

### ఉరవకొండ హాస్పిటల్ వద్ద ఉద్రికత

# బాలుడి మృతదేహంతో బంధువుల ఆందోళన

అనంతపురం జిల్లా (మనసులోమాట)సెప్టెంబర్26:: ఉరవకొండ హాస్పిటల్ వద్ద ఉద్రికత నెలకొంది. వైద్యం అందక బాలుడు మహేష్ కుమార్ మృతి చెందాడని బంధువులు ఆరోపిస్తూ శుక్రవారం హాస్పిటల్ వద్ద ఆందోళన చేపట్టారు. బాలుడి మృతదేహంతో రోడ్డుపై నిరసన చేపట్టారు. ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. బాలుడు మృతి చెందడానికి కారకులు, నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టరు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.



# మంత్రి.. కంత్రి.. జగజ్జంత్రీ



కడప (మనసులోమాట)సెప్టెంబర్26: సుండుపల్లికి చెందిన మంత్రి శివారెడ్డి భూదందాపై రెవెన్యూ అధికారులు నిగ్గు తేల్చారు. తనతో పాటు కుటుంబ సభ్యులు, బినామీల పేర్లతో అక్రమంగా ప్రభుత్వ భూములను కాజేసినట్లు విచారణలో తేల్చారు. దాదాపు 300 ఎకరాల భూముల స్వాహాపై అసెంబ్లీలో శనివారం చర్చకు రానుంది. ఈ మేరకు తెదేపా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ నోటీసును అసెంబ్లీ కార్యదర్శికి అందజేశారు. సుండుపల్లి రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 2169లో ఉన్న అప్పన్నకుంట ఆక్రమణలు, ఈ భూమిలో శివారెడ్డి అక్రమంగా భవనాన్ని నిర్మించడం, దీన్ని తిరిగి ప్రభుత్వానికి చెందిన బీసీ సంక్షేమశాఖ వసతి గృహానికి అద్దెకు ఇవ్వడాన్ని ఈ నోటీసులో ప్రస్తావించారు.మరో నోటీసు కింద మిడితాడు, సుండుపల్లి గ్రామ పంచాయతీల్లో దాదాపు 300 ఎకరాల ఆక్రమణలు జరిగినట్లు తన దృష్టికి వచ్చిందంటూ పేర్కొన్నారు. 26 సర్వే నంబర్ల కింద కాజేసిన భూముల వివరాలను ప్రస్తావించారు. 'ఈనాడు'లో జూన్ 21న 'మంత్రీ.. భాజా భజంత్రీ.. భలే కంత్రీ!' శీర్షికన ప్రచురితమైన కథనంపై గత కలెక్టరు చామకూరి శ్రీధర్ విచారణకు ఆదేశించారు. రాజంపేట సబ్ కలెక్టర్‌తో పాటు సుండుపల్లి తహసీల్దార్ కలిసి చేపట్టిన విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. మంత్రి శివారెడ్డి, భార్య కల్పన, ఇతర కుటుంబ సభ్యుల పేరిట ఉన్న భూముల్ని, వెబ్‌ల్యాండ్‌లో అక్రమ నమోదులను, గయాలు, చెరువు భూముల ఆక్రమణలు ఉన్నట్లు విచారణ నివేదికలో పేర్కొన్నారు. వీటన్నింటినీ రద్దు చేసి తిరిగి 22 (ఎ) జాబితాలో చేర్చాలని సిఫార్సు చేశారు. కథనం అసెంబీల్లో చర్చకు దారి తీసింది. మండలంలో వైకాపా నేతగా చలామణి అవుతూ ఆ పార్టీ హయాంలో మండలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టారనే ఆరోపణలున్నాయి. తనతో పాటు కుటుంబ సభ్యులు, బినామీల పేరిట రాయించేశారు. అసైన్‌మెంట్ కమిటీ సిఫార్సులు లేకున్నా.. తనకు తానుగానే ప్రభుత్వ భూములకు పట్టాలు తీసుకున్నారు. నిషేధిత జాబితాలోని భూములు, చెరువులు, వంకలను చెరబట్టారు. భారీగా భవన నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూముల్లో భవనాలు నిర్మించి సర్కారుకు అద్దెకు సైతం ఇచ్చిన ఘనుడు కూడా. ఇవన్నీ కాపాడుకోవడానికి తెదేపా నేతల పంచన చేరారు. గత కలెక్టర్ సమగ్ర విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు.

# తిరుమలలో బంగారు కొండ



తిరుపతి(మనసులోమాట)సెప్టెంబర్26:శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఒంటినిండా బంగారంతో ఓవ్యక్తి శుక్రవారం ప్రత్యక్షమయ్యాడు. శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులు ఇతన్ని చూసేందుకు పెద్దఎత్తున ఎగబడ్డారు. అతని ఒంటిపై బంగారం అలా ఉందిమరి. హైదరాబాదుకు చెందిన హోప్ ఫౌండేషన్ ఛైర్మన్ విజయ్‌కుమార్ దాదాపు ఆరు కిలోల బంగారు ఆభరాణాలతో ప్రత్యక్షమయ్యారు. అసలే బ్రహ్మోత్సవాల సమయం కావడం, భక్తుల రద్దీ నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలంటూ పోలీసులు ఆయనకు సూచించారు.

# ఒంగోలులో ప్రైవేటు కళాశాల విద్యార్థుల మధ్య ఘర్షణ



ఒంగోలు (మనసులోమాట)సెప్టెంబర్26:: నగరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. విద్యార్థులు మూడు గ్యాంగులుగా విడిపోయి పరస్పరం దాడి చేసుకున్నారు. కళాశాల నాలుగో అంతస్తులో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ దాడిలో పలువురు విద్యార్థులకు గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. క్రికెట్ బెట్టింగుల నేపథ్యంలో ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది.

# బాలయ్య నోటి దూల ఎందుకయ్యా..?



(మనసులోమాట)సెప్టెంబర్26:జగన్, చిరంజీవి పై బాలకృష్ణ అనుచిత వ్యాఖ్యలు వైసీపీ నేతల ఎదురుదాడిబాలకృష్ణ మానసిక రోగి అంటూ వేసిన పోస్టర్ తో ఆందోళన చేపట్టిన వైసీపీ శ్రేణులుఇరకాటంలో కూటమి ప్రభుత్వం అమరావతి (మనసులో మాట) : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నోటి దూల కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టింది. ఒకవైపు మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ను సైకో గాడు అని, మరోవైపు మెగాస్టార్ చిరంజీవి పై గురువారం అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసి రాష్ట్రంలో రాజకీయ రచ్చ లేపారు. అదేవిధంగా తనకు కూడా కూటమి ప్రభుత్వంలో గౌరవం దక్కడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. మాజీ సీఎం ను అసెంబ్లీ సాక్షిగా సైకో గాడు అనడం పట్ల వైసీపీ నేతలు మండిపడుతున్నారు. బాలకృష్ణ ను వైసీపీ కార్యకర్తలు, జగన్ అభిమానులు చేస్తున్న ట్రోల్స్ రెండ్రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల కాలంలో స్తబ్దుగా ఉన్న వైసీపీ శ్రేణులకు బాలకృష్ణ విమర్శనాస్త్రాలు అందించారు. బాలయ్య చేసిన ఈ వ్యాఖ్యలు ఇటు రాజకీయాల్లోనూ.. అటు సినిమా ఇండస్ట్రీలోనూ సంచలనం కలిగిస్తుండగా.. కూటమిలో కుంపట్లకు కారణమవుతుంది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ శ్రేణులు ఆందోళన చేపట్టారు. తిరుపతిలో బాలకృష్ణ మానసిక రోగి అంటూ వేసిన పోస్టర్ తో నిరసన చేశారు. సోషల్ మీడియాలో బాలయ్య పై విమర్శలు తారాస్థాయికి వెళుతున్నాయి. ఈ పరిస్థితులు కూటమిపై ప్రభుత్వంపైనే కాకుండా టీడీపీ జనసేన పార్టీల మధ్య అగాధాన్ని పెంచేలా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనికి ముగింపు బాలకృష్ణ ఇస్తారా.. లేక చంద్రబాబు ఇస్తారో వేచి చూడాలి.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో సినిమా సమస్యలపై అనాటి ముఖ్యమంత్రి జగన్ ను కలిసేందుకు తాడేపల్లి వెళ్లినప్పుడు మొదట ఆయన సుముఖత వ్యక్తం చేయలేదని, చిరంజీవి గట్టిగా అడగడంతో ఆయన దిగి వచ్చారని అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. అయితే బాలకృష్ణ ఈ విషయాన్ని ఖండించారు. అప్పుడెవరూ గట్టిగా అడగలేదన్నారు. అయితే చిరంజీవికి అవమానం జరిగిన మాట మాత్రం వాస్తవం అన్నారు. అయితే చిరంజీవిని అంతమాట అంటావా.. అని ఇప్పుడు మెగాస్టార్ ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. సినిమా ఇండస్ట్రీలో చిరంజీవి, బాలకృష్ణ మధ్య పోటీ దశాబ్దాలుగా ఉంది. ఇప్పుడు కూడా ఇది ఇటువంటి ధోరణి కనిపించింది. ఈ వ్యవహారాలను పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రజలు మాత్రం ఏమయ్యా బాలయ్య .. నోటి దూల ఎందుకయ్యా .., తొందరపాటు తగదయ్యా అంటూ సెలవిస్తున్నారు.




మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

తీవ్ర అల్పపీడనంపై రాష్ట్ర ప్రభుత్వం

# అప్రమత్తం హెూం మంత్రి అనిత సమీక్ష



అమరావతి(మనసులోమాట)సెప్టెంబర్26: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అల్పపీడనం వచ్చే 24 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉన్న నేపథ్యంలో, రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మాట్లాడుతూ, ఎటువంటి అత్యవసర పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, ప్రమాదకర ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వర్షాలు కురుస్తున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా కోస్తాంధ్ర, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ ఎఫ్, ఎస్డీఆర్ ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని హెూం మంత్రి ఆదేశించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, పొంగిపొర్లే కాలువలు, రహదారులు దాటే ప్రయత్నాలు చేయరాదని, ఈదురుగాలులు వీచే సమయంలో చెట్లు, లేదా శిథిల భవనాల వద్ద నిలబడరాదని హెచ్చరించారు. ప్రజలు ప్రభుత్వ సూచనలు పాటించి, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారులను లేదా కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలని అన్నారు.

## ఎమ్మెల్యే మాధవిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలు.. ఇద్దరి అరెస్టు



(మనసులోమాట)సెప్టెంబర్26: కడప నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే మాధవిరెడ్డిపై సామాజిక మాధ్యమాల్లో అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. తెదేపా నుంచి బహిష్కరణకు గురైన విజయలక్ష్మి అనే మహిళ.. ఎమ్మెల్యేపై అసభ్యకర వ్యాఖ్యలు చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. విజయలక్ష్మి వ్యాఖ్యలను ఇస్మాయిల్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో ట్రోల్ చేశాడు. దీంతో వారిద్దరినీ కడప వన్‌టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. సోషల్ మీడియాలో ట్రోల్ చేసిన మరో 15 మంది కోసం పోలీసులు గాలిస్తున్నారు. నిందితులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని పోలీసులు తెలిపారు.

# మిత్రుడి ఇంట.. బాలయ్య సందడి

### అప్పారావు కుటుంబ సభ్యులతో బాలకృష్ణ పాలకొల్లు సాంస్కృతికం,

పాలకొల్లు(మనసులోమాట)సెప్టెంబర్26: సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాలకొల్లులోని తన ఆప్తమిత్రుడు సిద్ధిరెడ్డి అప్పారావు ఇంట సందడి చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యేందుకు పాలకొల్లు వచ్చిన బాలకృష్ణ కల్యాణ వేదిక నుంచి నేరుగా అప్పారావు ఇంటికి వెళ్లి ఆయనతో పాటు కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. రైసుమిల్లరు అయిన అప్పారావు, బాలకృష్ణల మధ్య స్నేహ బంధం 1999 నుంచి కొనసాగుతోంది. నిర్మాత అడ్డాల చంటి తీసిన కృష్ణబాబు సినిమా చిత్రీకరణ సమయంలో బాలకృష్ణ దాదాపు నెలరోజుల పాటు అప్పారావు ఇంట్లో బస చేశారు. హైదరాబాద్ వెళ్లినప్పుడు, షూటింగ్‌ల సమయంలో బాలకృష్ణను కలుస్తానని, ఆయన ఇంట్లో ఏ కార్యక్రమం జరిగినా తప్పక హాజరువుతానని అప్పారావు ’ తెలిపారు.



# పత్రం నకిలీ.. అక్రమాల మకిలీ

మైదుకూరు (మనసులోమాట)సెప్టెంబర్26:మండలం నంద్యాలంపేట విద్యుత్ ఉపకేంద్రంలో పొరుగుసేవల కింద పని చేసే ఆపరేటర్ పోలు చిన్నంకిరెడ్డి ఐటీఐ చదివినట్లుగా నకిలీ విద్యార్హత పత్రంతో ఉద్యోగంలో చేరినట్లు విచారణలో తేలింది. ఈ మేరకు ఎస్పీడీసీఎల్ విజిలెన్స్ లేఖతో పాటు మైదుకూరుకు చెందిన కొందరు సహ చట్టం కింద కోరిన సమాచారం మేరకు తెలంగాణ సాంకేతిక విద్య సంయుక్త సంచాలకులు ఇచ్చిన నివేదికతో బయటపడింది. వైకాపా హయాంలో ఆ పార్టీ నేతలు సూచన మేరకు ఐటీఐ చదివినట్లుగా ఊరూ పేరు లేని విద్యాసంస్థ నుంచి జారీ చేసిన సర్టిఫికెట్‌తో రూ.7 లక్షలు తీసుకుని ఉద్యోగం ఇప్పించినట్లు విచారణలో తేలిం  ఇదే తరహాలో దాసరి సంతోష్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి సైతం నకిలీ సర్టిఫికెట్ కింద ఉద్యోగం పొందినట్లు విచారణలో తేలింది. ఇతని వ్యవహారాన్ని సైతం తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ బయటపెట్టింది. ఇలాంటి వ్యవహారాలు కోకొల్లలుగా బయటికి వస్తుండటంతో అధికారులు ఎస్పీడీసీఎల్‌లోని విజిలెన్స్ ద్వారా విచారణ చేపట్టగా పలువురు అడ్డదారిలో నియామకం పొందినట్లు వెలుగు చూసింది. పులివెందుల నుంచి భారీ సంఖ్యలో ఉన్నట్లు తేలింది.విద్యుత్ ఉపకేంద్రాల్లో ఆపరేటర్లు కరెంటు సరఫరాను పర్యవేక్షించడానికి, నియంత్రించే బాధ్యతలు నిర్వహిస్తుంటారు. వీరిని ఎస్పీడీసీఎల్ పొరుగుసేవల కింద నియామకం చేపట్టి నెలకు రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు చెల్లిస్తున్నారు. వైకాపా హయాంలో ఈ పోస్టులను ఆ పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు పప్పుబెల్లాల్లా విక్రయించారు. ఒక్కో అభ్యర్థి నుంచి రూ.5 లక్షలు నుంచి రూ.10 లక్షలు వరకు వసూళ్లకు పాల్పడ్డారు. ఏ అర్హత లేని వారికి ఊరూ, పేరు లేని విద్యాసంస్థల నుంచి నకిలీ సర్టిఫికెట్లపై నియామకాలు చేపట్టారు. మైదుకూరులో ఇలాంటివి బయటపడగా తెదేపా నేతలు వెలుగులోకి తెచ్చారు. చివరకు జిల్లా అంతటా విచారణ చేపట్టగా దాదాపు 300 మందికిపైగా వైకాపా హయాంలో నియామకాలు చేపట్టగా వీరిలో 100 మంది వరకు నకిలీ సర్టిఫికెట్లపై ఉద్యోగాలు పొందినట్లు తేలింది. వీరిలో సింహభాగం పులివెందులకు చెందిన వ్యక్తులున్నట్లు బయటపడింది. ప్రతి విద్యుత్ సబ్‌స్టేషన్‌కు రోజుకు మూడు పూటల పని చేయడానికి ముగ్గురు, పులివెందులలో ప్రతి 100 విద్యుత్ స్తంభాలకు ఒకరి వంతున నియామకం చేపట్టారు. వీరిలో చాలా మంది బోగస్ అభ్యర్థులుగా తేలడంతో తొలగింపునకు రంగం సిద్ధమవుతోంది. అర్హతలేని అభ్యర్థులను వెంటనే తొలగించడంతో పాటు నియామకం చేపట్టిన, సర్టిఫికెట్లు జారీ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మైదుకూరు డివిజన్ ఈఈ లక్ష్మీపతికి తెదేపా నేతలు పలువురు ఫిర్యాదు చేశారు. వెంటనే చర్యలు చేపట్టకపోతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామంటూ హెచ్చరించారు



ఈఈ లక్ష్మీపతికి ఫిర్యాదు చేస్తున్న తెదేపా నేతలు









# సామాజిక న్యాయానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది



హుజూర్ నగర్, (మనసులోమాట) 26: తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్ కల్పించామని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో చాకలి ఐలమ్మ 135 వ జయంతి సందర్భంగా మాజీ ఎంపీపీ గూడెపు శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్ ప్రారంభించి మాట్లాడారు...చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర చాలా గొప్పదన్నారు. ఆనాటి నిజాం ప్రభుత్వంలో భూసంస్కరణల కోసం వీరోచిత పోరాటం చేశారని వారి చరిత్ర విద్యార్థులకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారుప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మకు గుర్తింపుగా కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే కాకుండా వారి పేరుకు తగ్గట్టుగా వందల కోట్లతో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామి యూనివర్సిటీగా నిలిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ చరిత్రలో మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వంలో తాను చైర్మన్ గా ఉన్నా కమిటీ 3.70 కోట్ల మందిని ఇంటింటి సర్వే నిర్వహించి బిసి కులగణన చేసిందని,రాష్ట్రంలో 50శాతం బీసీలు ఉన్నారన్నారు. ప్రజా ప్రభుత్వం బీసిలకు విద్యలో,ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్, శాసనసభలో బిల్లును ఆమోదించి చట్టం చేశామని బీసీలకు అన్ని విధాల సహాయం చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నామన్నారుబూరుగడ్డ నల్లకట్ట చెరువు తెగినప్పుడు 2.6 కోట్లతో యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేయించమన్నారు. దేవాలయం అభివృద్ధికి 80లక్షల రూపాయలు మంజూరు చేశామని పలు సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాధికా, బెల్లంకొండ విజయలక్ష్మి,సాముల శివారెడ్డి,ఎరగాని నాగన్న గౌడ్,దొంగరి వెంకటేశ్వర్లు,ఈడుపుగంటి సుబ్బారావు, తన్నీరు మల్లికార్జున్,అజీజ్ పాషా, తదితరులు,పాల్గొన్నారు


మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం




# హైదరాబాద్‌లో కుండపోత వాన



హైదరాబాద్, (మనసులోమాట) 26: తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో శుక్రవారం ఉదయం నుంచే భారీ వర్షం కురుస్తోంది. దీంతో వాతావరణ శాఖ హైదరాబాద్ కు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో హైదరాబాద్, తెలంగాణలోని అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ (హెచ్చరించింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరింది. హైదరాబాద్ 48 గంటల వర్ష సూచన ప్రకారం, సెప్టెంబర్ 25, 26 తేదీలలో నగరంలో ఆకాశం మేఘావృతమై తేలికపాటి నుండి మోస్తరు వర్షం పడుతుంది. సెప్టెంబర్ 27, 28 తేదీలలో వర్షం మరింత తీవ్రమవుతుందని పేర్కొంది. ఐఎండీ హైదరాబాద్ వాతావరణ నవీకరణ కూడా ఉష్ణోగ్రతలు 26ళీ%జ,28ళీజ% మధ్య ఉంటాయని, అధిక తేమ ఉంటుందని చెబుతోంది. వారాంతం వరకు వర్షాలు కొనసాగవచ్చు కానీ సెప్టెంబర్ 29 తర్వాత నెమ్మదిగా తగ్గుతాయని వెల్లడించింది.భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి(%జష్ట్రఅవట వీఅఅఱవతీ =వఝత్ష్ట =వ౧౧ఎ%) అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు వరద పీడిత ప్రాంతాలను తనిఖీ చేయాలని, అవసరమైతే ప్రజలను సహాయ శిబిరాలకు తరలించాలని సూచించారు. ట్రాఫిక్ పోలీసులు నీటితో నిండిన రోడ్లపై వాహనాలను ఆపి కాజ్‌వేలను భద్రత కోసం తనిఖీ చేస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ తెగిపోయిన వైర్లను సరిచేస్తోంది. ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే సహాయం చేయడానికి జీహెచ్ఎంసీ హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఎ నుండి రెస్క్యూ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. దసరా సెలవుల్లో కూడా విద్యార్థులను సురక్షితంగా ఉంచడానికి పాఠశాలలు, కళాశాలలను కూడా నిఘా ఉంచుతున్నారు. భారీ వర్షం పడినప్పుడు ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు వెళ్లాలని సూచించారు. తెలంగాణ భారీ వర్షపాతం హెచ్చరిక చురుకుగా ఉన్నందున, పౌరులు జాగ్రత్తగా ఉండాలని, భద్రతా సూచనలను పాటించాలని కోరారు. శనివారం నుండి ఆదివారం వరకు హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాలలో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీహైదరాబాద్ ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది.

## ఆత్మగౌరవానికి శాశ్వత ప్రతీకగా చాకలి ఐలమ్మ: కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల,: తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ విశిష్టమైన పాత్ర పోషించి, మహిళా చైతన్యం, ధైర్యసాహసాలు, బహుజన ఆత్మగౌరవానికి శాశ్వత ప్రతీకగా నిలిచారని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వీరనారి, పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా, ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి గౌరవ నివాళులు అర్పించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ కేవలం ఒక మహిళగా మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతినిధిగా నిలిచారని తెలిపారు. భూస్వాముల అన్యాయాలు, దోపిడీలకు వ్యతిరేకంగా తన ధైర్యాన్ని ఆయుధంగా మార్చుకొని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిరంతర పోరాటం చేసిన శ్రమజీవి యోధురాలిని పేర్కొన్నారు. ఆమె వ్యక్తిగత జీవితంలో ఎదురైన కష్టాలు, అణచివేతలు, అవమానాలను ఎదుర్కొంటూ వెనక్కి తగ్గకుండా, తన ధైర్యసాహసంతోనే సమాజానికి కొత్త మార్గం చూపారని తెలిపారుఆమె చేసిన పోరాటం కేవలం భూస్వాముల అన్యాయాల మీద గెలుపు మాత్రమే కాకుండా, సమాజంలో న్యాయం, సమానత్వం, మహిళా శక్తి విస్తరణకు పునాది వేశారని అన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం,బహుజన గౌరవం, మహిళా హక్కుల సాధన కోసం ఆమె జీవితాన్ని ఒక మార్గదర్శక దీప్తిలా భావించాలని అన్నారు. నేటి యువత,ముఖ్యంగా మహిళలు, చాకలి ఐలమ్మ జీవితం నుంచి ప్రేరణ పొందుతూ, ధైర్యం, పట్టుదల, త్యాగస్ఫూర్తిని తమ జీవితాల్లో ఆచరణలో పెట్టుకోవాలని, సవాళ్లు వచ్చినప్పుడు వెనుకాడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం...

### రైతుల సద్వినియోగం చేసుకోవాలి

### తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



తుంగతుర్తి,(మనసులోమాట) 26: సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తూర్పు గూడెం గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో పశు వైద్య శాఖ వారి సౌజన్యంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న డైరెక్టర్ సెక్రటరీ సురేష్ జిల్లా పశు వైద్య కార్యాలయం సహాయ సంచాలకులు డాక్టర్. వెంకన్న తుంగతుర్తి సహాయ సంచాలకులు డాక్టర్ రవి ప్రసాద్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేష్ పశు వైద్య సిబ్బంది రాజశేఖర్, రవి , గోపాలమిత్రులు శ్రీనివాసరెడ్డి, శ్రీను, లింగయ్య లు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ... పాల ఉత్పత్తి పెంపడానికి, పశువులు ఎద ఎదకి రావడానికి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుంది కావున రైతులు వినియోగించుకోగలరు అని చెప్పారు.ఇట్టి కార్యక్రమంలో ఎదకు రాని పశువులని చూలికట్టని పశువులని గర్భాశయ వ్యాధులు ఉన్న పశువులకి చికిత్స చేయడం జరిగినదని, పాల ఉత్పత్తి పెంపడానికి క్యాల్షియం టానిక్ లో, మినరల్ మిక్చర్ లో ఇవ్వడం జరిగినది. ఈరోజు మొత్తం 56 తెల్ల పశువులు ముద్ద చర్మవ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగినది 32 ఎదకురాని పశువులని చికిత్స చేసే తగు మందులు ఇవ్వడం జరిగినది56 పశువులకి పాల ఉత్పత్తి పెంపడానికి మినరల్ మిక్చర్ మరియు క్యాల్షియం టానిక్ ఇవ్వడం జరిగినది32 దూడలకి నట్టల నివారణ మందు త్రాగించడం జరిగినది. అలాగే కేవలం ఆడ దూడలు మాత్రమే పుట్టించడానికి కావలసిన వీర్యం అందుబాటులో ఉంది. కావున రైతులు వినియోగించుకోగలరు.

## భారీ వర్షాలపై సీఎం సమీక్ష.. కీలక ఆదేశాలు జారీ



హైదరాబాద్, (మనసులోమాట) 26: తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపరిస్థితులపై తెలంగాణ సీఎస్ కె. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పలు జిల్లాల్లో ఈరోజు, రేపు రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు ఆయా జిల్లాల్లో కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రమాదకర పరిస్థితులు ఉన్న చోట ముందస్తు హెచ్చరికలతో ప్రజలను అప్రమత్తం చేయడమే కాకుండా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.హైదరాబాద్ నగరంలో కురుస్తున్న వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను అప్రమత్తంగా ఉంచాలని, భారీగా నీరు చేరే ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకునేలా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తంగా చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ముఖ్యమంత్రి సూచించారు. భారత వాతావరణ శాఖ (%×అఱఱ వీవీవశీఱశ్రీశీస్త్రఱషఱశ్రీ ఐవజుఖుఱీఎవశీ%) నుండి భారీ వర్షపాతం హెచ్చరిక కారణంగా, ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ఉద్యోగులను ఇంటి నుండి పని చేయడానికి అనుమతించాలని సైబరాబాద్ పోలీసులు శుక్రవారం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలకు సూచించారు. శుక్రవారం, శనివారం నగరంలో గంటకు 40 నుండి 50 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా, దీనితో పాటు మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ సహా పలు తెలంగాణ జిల్లాల్లో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి సునీత



హైదరాబాద్,(మనసులోమాట) 26: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీతనియోజకవర్గంలో జరగనున్న ఉప ఎన్నికకు పార్టీ అభ్యర్థిగా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు శుక్రవారం ప్రకటించారు. జూబ్లీహిల్స్ ప్రజల్లో ప్రముఖ వ్యక్తిగా, పార్టీ సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందిన మాగంటి గోపీనాథ్ మరణంతో ఈ స్థానం ఖాళీ అయింది. పార్టీకి, ప్రజలకు ఆయన చేసిన అంకితభావ సేవకు గుర్తింపుగా, కేసీఆర్ తన కుటుంబానికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నారని, సునీతకు ఈ బాధ్యతను అప్పగించారని పార్టీ నోట్‌లో పేర్కొన్నారు. ఈ నిర్ణయం గోపీనాథ్ సేవల పట్ల గౌరవాన్ని, ఆయనను ఎంతో గౌరవించే జూబ్లీహిల్స్(%జీబఎఱశ్రీవవ ౧ఱశ్రీశ్రీం జీశీఅర్‌ఆవఅఎ%) ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని పార్టీ నాయకులు అన్నారు.

# అంగన్వాడీ టీచర్లపై సర్కార్ కర్కశం

### మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, (మనసులోమాట) 26:అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుండటం పట్ల మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తా రు. తమ సమస్యల పరిష్కారం కోసం ఛలో సెక్రెటేరియట్ పిలుపునిచ్చిన అంగన్ వాడీల పట్ల ప్రభుత్వం పోలీసులను ప్రయోగించి, కర్కశంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటూ బీరాలు పలికిన రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీసు స్టేషన్లకు తరలించడం సిగ్గుచేటన్నారుఆడబిడ్డలకు బతుకమ్మ పండుగ సంబరం లేకుండా చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి వారి ఉసురు తగులుతుందన్నారు. అంగన్ వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారు వర్కర్లు కాదని, అంగన్ వాడీ టీచర్లు అని పొస్టును ఉన్నతీకరించి వారి గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్ల వేతనాన్ని 18వేలకు పెంచు తామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రకటించారని, మాయ మాటలు చెప్పి 22 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీ లేదు, గతీ లేదని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు చేసిన అంగన్ వాడీలను వెంటనే విడుదల చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన హరీశ్ డిమాండ్ చేశారు.'బతుకమ్మ'పై ప్రభుత్వ నిర్లక్ష్యంప్రపంచంలోనే పూలను కొలిచే పూజించే గొప్ప పండగ అయిన బతుకమ్మను కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ ప్రాముఖ్యతను, విశిష్టతను తగ్గిస్తుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. బతుకమ్మ ఏర్పాట్లపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు నాడు కేసీఆర్ హయాంలో వెలుగొందిన పండుగ నేడు ఏర్పాట్లు చేయక పండగను వెక్కిరించేలాచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో, పట్టణాలలో పండగ ఏర్పాట్ల సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారని తెలిపారు.

## మహిళల రక్షణకు షీ టీమ్ అవగాహన




%సిద్దిపేట రూరల్,(మనసులోమాట) 26: సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంపూర్ గ్రామంలో షీ టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. మహిళల భద్రత, సైబర్ నేరాలు, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వంటి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అపరిచితుల మాటలు, సోషల్ మీడియాలో అనవసర పరిచయాలు నమ్మవద్దని సూచించారు. స్కూల్ పిల్లల ప్రవర్తన గమనించాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. మహిళలపై వేధింపులు జరిగిన వెంటనే డయల్ 100 లేదా షీ టీమ్ నంబర్ 8712667434 కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### విద్యాభివృద్ధిలో

## తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకం



నిర్మల్,(మనసులోమాట) 26: ప్రతి విద్యార్థి కళాశాలకు తప్పనిసరిగా హాజర్ల అధ్యాపకులు బోధించిన అంశాన్ని సరిగ్గా అర్థం చేసుకోవాలని ఇంటి వద్ద తల్లిదండ్రులు సూచనలు పాటించాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తూకారం అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్మల్ డిగ్రీ కళాశాలలో పోషకుల సమావేశం నిర్వహించి విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రగతి నివేదికలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కళాశాలకు పిల్లలు వచ్చే విధంగా చూడాలని సూచించారు కళాశాల అభివృద్ధికి తల్లిదండ్రులు సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త విజయలక్ష్మి కళాశాల అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు

## బతుకమ్మ చీరల పంపిణీలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

జెజ్జంకి,(మనసులోమాట) 26:బతుకమ్మ పండుగ ఏర్పాట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, బతుకమ్మ చీరలను ఆడపడుచులకు అందించడంలో విఫలమయిందని బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ లింగాల నిర్మలలక్ష్మణ్ అన్నారు. శుక్రవారం పత్రిక సమాజంలో మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను ప్రపంచానికి చాటి చెప్పారా రాష్ట్ర పండుగగా జరుపుకున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2017 నుంచి ప్రతి ఏడాది మహిళలకు బతుకమ్మ చీరలను కానుకగా అందించిందన్నారు.

# జీఎస్టీ తగ్గింపు ఫలితాలు వినియోగదారులకి అందేలా పర్యవేక్షించాలి

జగిత్యాల అర్బన్, (మనసులోమాట) 26: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం వల్ల కలిగే ఫలితాలు వినియోగదారునికి అందే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఇందిరా భవన్లో మంగళ వారం విలేకరుల సమా వేశంల మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం పన్నుల విధానం సరళీ కృతం చేయాలని, వినియోగదారుల పై పన్ను భారం తగ్గించాలనే లక్ష్యం తో పన్నుల విధానం రూపొందించారన్నారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన జీ ఎస్ టి పన్నుల విధానం పై వాస్తవాలను గ్రహించడం సంతోషకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం జీ ఎస్టీ పన్నులు ఇప్పుడు తగ్గించామని చెప్తున్నారంటే గతంలో అధిక పన్నుల భారం వేశామని చెప్పకనే చెప్తోందన్నారు. వినియో గదారులు ఎనిమిదేళ్లుగా ఆర్థిక భారం మోస్తున్నారని,జీ ఎస్ టి స్లాబులు 5,18, 40 స్లాబులు గా నిర్ణయించడాన్ని ఆహ్వాని స్తున్నా మన్నారు

ప్రతి వస్తువు పై గతంలో ఎంత రేటు ఉండే ఎంత తగ్గిం చారనే వివరాలతో దుకాణాల ఎదుట బోర్డు ఏర్పాటు చేయాల న్నారు.జీ ఎస్ టి తగ్గింపు ఫలాలు వినియోగదారునికి అందే విధంగాజిల్లా పరిపాలన యంత్రాంగం పర్యవేక్షించాలని జీవన్ రెడ్డి అన్నారు.పన్నుల్లో రాష్ట్రాలకు 60 % వాటా కేటాయిం చాలని కోరారుక్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ చేసి పెట్రో ఉత్పత్తులపై ఒకే పన్ను విధానాన్ని అమలు చేయాలని అభిప్రా యపడ్డారు.జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ప్రతి వ్యాపార సంస్థ ఎదుట నూతన పన్ను విధానం ప్రదర్శించేలా చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, దుర్గయ్య, రాజేందర్, చాంద్ తదితరులుపాల్గొన్నారు.



## మహాలక్ష్మి దేవిగా వనదుర్గమ్మ..



పాపన్నపేట, (మనసులోమాట) 26: మంజీరా ఏడు పాయలుగా చీలి ప్రవహిస్తున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాదేవి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. ఐదవ రోజు శుక్రవారం చవితి పురస్కరించుకొని వనదుర్గామాతను మహాలక్ష్మి(స్కందమాత) దేవి రూపంలో, పెసర రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారుఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారికి అభిషేకం, అర్చనలు నిర్వహించి పెసర రంగు చీర, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అమ్మ దర్శనం కల్పించారు. జిల్లాలోని నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మను దర్శించి తరిస్తున్నారు. మొక్కులు చెల్లించుకొని చల్లంగా చూడమ్మా.. దుర్గమ్మ తల్లి.. అంటూ వేడుకుంటున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.నేడు కాత్యాయని దేవిగా వనదుర్గమ్మ దర్శనం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజైన శనివారం వనదుర్గామాత లలితా త్రిపుర సుందరి (కాత్యాయని) దేవి రూపం, ముదురు నీలం రంగు వస్త్రంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్, అర్చకులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి



బాన్సువాడ,(మనసులోమాట) 26: ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. కామారెడ్డి జిల్లా నస్రుల్లబాద్ మండల పరిధిలో శుక్రవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పర్యటించారు. నస్రుల్లబాద్ మండలంలోని అంకోల్, కామశెట్టిపల్లి, గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని, కేటాయించిన లబ్ధిదారులు తక్షణమే పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్మాణంలో ఆలస్యం చేయకుండా ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇళ్ల పనులను పూర్తి చేయడంలో ఎటువంటి సమస్యలు ఉన్నా గ్రామ స్థాయి అధికారులు, సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. గ్రామంలో జరుగుతున్న నిర్మాణ పనులను సక్రమంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## లయన్స్ క్లబ్ ల సేవలు అభినందనీయం...

బోధన్ (మనసులోమాట) 26: లయన్స్ క్లబ్ ల సేవలు అభినందనీయమని, నిరంతర విద్యుత్ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యామని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రి ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ శ్రీ హరి సేవా ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు కుక్కర్లు, చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్ వైజర్లకు 110 కుక్కర్లు అందజేశారుఐఐటీ లో సీటు సాధించిన విద్యార్థికి లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ జూబిలీ హిల్స్ ల ఆధ్వర్యంలో లాప్ టాప్ అందజేశారు. ముందుగా లయన్స్ కంటి ఆసుపత్రికి 28లక్షల రూపాయలతో సమకూర్చిన నూతన వాహనాన్ని పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. అంతకు ముందుగా డివిజన్ లోని సాలూర మండలంలోని జాడీ గ్రామంలో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసి మాట్లాడారు. చక్కెర కర్మాగారం ప్రారంభించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ చెరకు సాగుకు రైతులు ముందుకు రావడం లేదని ఎమ్మెల్యే అన్నారు. రైతులు అయిల్ ఫామ్ సాగుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో




విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసారని అన్నారు. ఉపాధ్యాయులను నియమించడం, వివిధ ప్రభుత్వ శాఖలలో అధికారులను, సిబ్బందిని, నియమిస్తుంటే బిఆర్ఎస్ పార్టీ నానా గొడవలు సృష్టిస్తున్నాయని అన్నారు. కోర్టులకెక్కి నియామకాలు జరుగకుండా అడ్డుతగులు తున్నారని అన్నారు.విద్యుత్ సమస్యలు పరిష్కరించాడానికి కృషి చేస్తున్నామని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో సుమారు 50కోట్ల రూపాయలతో మూడు సబ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

### ఇందిరమ్మ ఇల్లును
## ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ(మనసులోమాట) 26: దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల కొర్ర తండాలో శుక్రవారం రూ.5 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ నాయక్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పేదల ఆత్మగౌరవానికి చిహ్నమైన సొంతింటి కల నెరవేర్చే అవకాశం రావడం నా అదృష్టమని వారు అన్నారు. పేదలకు ఇండ్లు కడితే కమీషన్లు రావన్న ఆలోచనతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్ను కట్టి భారీ అవినీతికి పాల్పడిందనీ వారు ఆరోపించారు. మైనంపల్లి గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్



కరీంనగర్,(మనసులోమాట) 26: మన చుట్టు పరిసరాలను పరిశు భ్రంగా చేస్కొని... కాలుష్యాన్ని నివారిస్తూ... పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు నిచ్చారు. స్వచ్చతా హీ సేవా 2025 కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో " ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్" నినాధంతో మానేరు డ్యాం పరివాక ప్రాంతంలో శ్రమదాన కార్యక్రమం జరిగింది. కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ నరెందర్ రెడ్డి అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకిడే, కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మానేరు డ్యాం పై శ్రమదానం చేశారునగరపాలక సంస్థ ఉద్యోగులు, పారిశు ధ్య కార్మికులు, పలు ఇనిస్టిట్యూట్ ల విద్యార్థులతో కలిసి పరిసరాల్లో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి... కలుపు మొక్కలను తొలగిస్తూ.. పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం స్వచ్చతా ప్రతిజ్ఞ చేసి... మంత్రి ప్రసంగిస్తూ... పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణ, కాలుష్య నివారణ, పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త పొడి చెత్త, వివిధ వ్యర్థల పై వివరిస్తూ... స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... పరిసరాల శుభ్రత, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన చేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారకాలుష్యాన్ని నివారించి పర్యావరణాన్ని కాపాడుకొవడం మన అందరి బాధ్యత అని పిలుపు నిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించి... భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం అందించాలని పిలుపు నిచ్చారు. డిల్లీ లాంటి మహా నగరంలో వాతావరణ కాలుష్యం అధికమై ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి చూశామని... అలాంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రం రాకుండ ప్రభుత్వం పెద్ద ఎత్తున మొక్కలు నాటి పెంచే కార్యక్రమాలను చేస్తుందని అన్నారు. వాతావరణం కలుషితం కాకుండ ప్రభుత్వం వేకిహిల్స్ పొల్యూషన్ రాకుండ ఈవీ పాలసీని తెచ్చి అనేక రకాల చర్యలు తీస్కుంటున్నట్లు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజల బాగస్వామ్యం ఉండాలని పిలుపు నిచ్చారకరీంనగర్ నగరపాలక సంస్థ చేపట్టిన స్వచ్చతా కార్యక్రమం అభినందనీయమని... ప్రతి ఒక్కరు బాగస్వాములై మన చుట్టు పరిసరాలను, మన ప్రాంతాలను పరిశుభ్రం చేస్కోవాలని పిలుపు నిచ్చారు. మన నిత్య జీవితంలో ఇది అంతర్బాగంగా భావించి.... నిరంతర ప్రక్రియగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కరీంనగర్ నగరాన్ని మనమందరం కలిసి స్వచ్ఛమైన, సుంధరమైన నగరంగా మార్చాలని పిలుపు నిచ్చారు. కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ... ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ నినాదం తో నగరపాలక సంస్థ నగర వ్యాప్తంగా స్వచ్చతా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. వారంలో ఒక రోజు ఒక ప్రాంతంలో పరిశుభ్రత పనులు చేపడుతూ... నగరాన్ని స్వచ్ఛ నగరంగా మార్చేందుకు కృషి చేస్తుందని తెలిపారు.

## అక్టోబర్ 9 నుంచి ఉర్సు

నల్లగొండ టౌన్,(మనసులోమాట) 26: అక్టోబర్ 9 నుంచి హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు ప్రారంభమవుతాయని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు కమిటీ, ఇనాంధార్ ముతవల్లి ల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా గణనీయమైన చరిత్ర కలిగి ఉందని, ప్రతి సంవత్సరం దేశంలోని పలు రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారని తెలిపారు. అక్టోబర్ 9న గంధం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇప్పటికే అధికారులకు ఆదేశించారని అన్నారు. ప్రతిసారి లాగానే ఈసారి దాదాపు నెల రోజుల పాటు ముతవల్లీలు, ఇనాంధార్లు ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా కన్నుల పండుగలా నిర్వహించనున్నట్టు వెల్లడించారుఈ ఉత్సవాలు గంగా జమున తహజీబ్ కు నల్లగొండ హజరత్ సయ్యద్ షా లతీపుల్ల ఖాద్రి దర్గా నిదర్శనమని తెలిపారు. కుల మతాలకు అతీతంగా ఈ ఉర్సు ఉత్సవాలు ఎన్నో సంవత్సరాలుగా నిర్వహించడం నల్లగొండ కే గర్వకారణమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారి డి.ఈ. అశోక్, మాజీ కౌన్సిలర్ నవీన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## పాకాలవాగు ఒడ్డున ధన్వంతరి శిల్పాలు!

మహబూబాబాద్, (మనసులోమాట) 26: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని పాకాలవాగు ఒడ్డున అరుదైన కాకతీయానంతర శైలి శిల్పాన్ని తెలంగాణ వారసత్వశాఖ అధికారి మల్లునాయక్ గుర్తించారు. సమపాద స్థానకభంగిమలో పద్మపీఠంపైన నిల్చొని ఉన్న ఈ మూర్తి ద్విభుజుడి రూపంలో ఉంది. కుడిచేతిలో జలపాత్ర, ఎడమచేతిలో శంఖం ధరించి ఉన్నాడు. మెడలో హార, గ్రైవేయకాలున్నాయిదండరెట్టలమీద, ముంజేతులకు కంకణాదులున్నాయి. కాళ్లకు కడియాలు, పాం జీబులున్నాయి. కౌపీనం ధరించి ఉన్నాడు. పరివారంగా చక్రపురుషుడు, గదాదేవి ఉన్నారు. ప్రతిమా క్షణాలను బట్టి ఈ మూర్తి ధన్వంతరి. ఈ శిల్పం నిరాలంబంగా ఉంది. ధన్వంతరి శిల్పాలు సర్వాభరణాలంకృతమై కనిపిస్తాయిశైలిని బట్టి ఈ శిల్పం కాకతీయానంతరశైలికి చెందినదని కొత్త తెలంగాణ చరిత్ర బృందం కన్వీనర్ శ్రీరామోజు హరగోపాల్ పేర్కొన్నారు. ఈ శిల్పాన్ని పాకాలవాగు ఒడ్డున నుంచి వరంగల్ పురావస్తు ప్రదర్శనశాలకు తరలించాలని కొత్త తెలంగాణ చరిత్ర బృందం తెలంగాణ వారసత్వశాఖను కోరుతున్నది. ఈ మూర్తి ప్రతిమా లక్షణాలను గుర్తించడంలో సుపర్ణమహి (టీ మహేశ్, అద్దంకి) సహకరించారు.




## మోగనున్న స్థానిక నగారా




కరీంనగర్, సెప్టెంబరు 25 (విజయ క్రాంతి): ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగనుంది. ఈ నెలాఖరులోగా సద్దుల బతుకమ్మ కు ముందు రోజుస్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఏ క్షణంలో ఆదేశాలు జారీ చేసినా స్థానిక ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. అందులో భాగంగా ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఆ తర్వాత సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం మరో మారు జీవో జారీ చేసి ఎన్నిక్షలకు వెళ్లనుంది. ఇప్పటికే జిల్లా కలెక్టర్ల సమక్షంలో డీపీవోలు, ఆర్డీవోలు, తహసిల్దార్లు సంబధిత అధికారులు రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసినట్లు సమాచారం. ఎన్నికలు నిర్వహించేందుకు రిజర్వేషన్ల ప్రకటనే తరాయిగా మిగిలింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జిల్లాల వారీగా చూసుకుంటే కరీంనగర్ జిల్లాలో మొత్తం జడ్పీటీసీ స్థానాలు 15 ఉండగా 170 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. అలాగే జగిత్యాల జిల్లాలో 20 జడ్పీటీసీ స్థానాలు ఉండగా 216 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి.పెద్దపల్లి జిల్లాలో 14 జడ్పీటీసీ స్థానాలు ఉండగా 137 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 జడ్పీటీసీ స్థానాలు ఉండగా 123 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉండటంతో స్థానిక ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ఆశావహులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా స్థానిక ఎన్నికల కోసం పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నాయి. స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించేందుకు ఇప్పటి నుంచే వ్యూహ రచనలు చేస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించేందుకు కసరత్తుచేస్తున్నాయి.


## పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి



మహబూబాబాద్, (మనసులోమాట) 26: స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఏ క్షణంలోనైనా విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయనే ప్రచారంతో పల్లెల్లో ఎన్నికల సందడి ఊపందుకుంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 18 మండలాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు రెండు రోజుల క్రితం ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి చేసి సీల్ కవర్లో భద్రపరిచినట్లు ప్రచారం సాగుతోందిరాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఆమోదం తెలిపి ఆ మేరకు స్థానిక సంస్థల స్థానాలను ఖరారు చేసేందుకు అధికారులకు మార్గదర్శకాలు జారీ చేయగా, ఆ మేరకు రిజర్వేషన్లను కూడా ఖరారు చేసినట్లు ప్రచారం సాగుతోంది. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా 193 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, జెడ్పిటిసి స్థానాలు 18, ఎంపీపీ స్థానాలు 18 ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 482 గ్రామపంచాయతీలు ఉండగా 5,61,999 మంది ఓటర్లు ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం 1,066 పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. 63 మంది రిటర్నింగ్ అధికారులు, 63 మంది అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడానికి ఏర్పాట్లు చేశారు. గత స్థానిక సంస్థల ఎన్నికలతో పోలిస్తే ఈసారి జిల్లాలో సీరోల్, ఇనుగుర్తి కొత్త మండలాలు ఏర్పడ్డాయిబీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ప్రభుత్వం కట్టుబడి 42 శాతం అమలు చేస్తే జిల్లా వ్యాప్తంగా గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి బీసీలకు మరిన్ని స్థానాలు పెరుగుతాయని, ఇతర సామాజిక వర్గాలకు సీట్లు తగ్గుతాయానే భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ప్రకటన అనంతరం రిజర్వేషన్ల అంశంపై సందిగ్ధత తొలిగిపోనుంది. స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం గ్రామాల్లో వార్డు, గ్రామ సర్పంచి, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాల వారిగా ఓటర్ల విభజన నిర్వహించారు. ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురించి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరించి అనంతరం ఈనెల10న తుది ఓటర్ల జాబితా కూడా ప్రకటించారు. అలాగే ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేశారు. ఇందుకు సంబంధించి ఆన్లైన్ ప్రక్రియ కూడా పూర్తి చేశారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం అన్ని చర్యలు దాదాపు పూర్తి చేసినట్లు ప్రచారం సాగుతోంది. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు వెలువడమే తరువాయిగా మిగిలిందని చెబుతున్నారు.రిజర్వేషన్లపై ఉత్కంఠస్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల్లో రిజర్వేషన్ల ప్రకటన ఉత్కంఠ నెలకొంది. చాలాకాలంగా స్థానిక సంస్థల ఎన్నికల ఆశల పల్లకిలో ఉన్న స్థానిక నేతలు ఎన్నికల బరిలో నిలిచేందుకు రిజర్వేషన్లు పెద్ద అడ్డంకిగా భావిస్తున్నారు. స్థానికంగా పోటీ చేసే స్థానాలు తమకు అనుకూలమైన రిజర్వేషన్లు రాకపోతే పరిస్థితి ఏమిటనే ఉత్కంఠ నెలకొంది. చాలాకాలంగా స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు ఇప్పుడు రిజర్వేషన్ల ప్రకటన కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. గత కొన్ని నెలలుగా స్థానిక సంస్థలు ఇప్పుడు అప్పుడు అంటూ దాటవేస్తుండగా, కొద్దిరోజుల క్రితం ఎన్నికల నిర్వాహన కోసం ప్రభుత్వం, అధికారులు ప్రక్రియ వేగవంతం చేయడంతో ఈ నెలాఖరులోగా ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనే ఆశా భావంతో ఉన్నారు. అయితే అనుకున్నది జరిగేది ఇంకొకటి అనే తరహాలో రిజర్వేషన్లు మారిపోతే ప్రత్యామ్నయం ఏమిటనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఏది ఏమైనా స్థానిక ఎన్ని'కల' నెరవేర్చుకోవడమే లక్ష్యంగా పల్లెల్లో స్థానిక నేతలు ఎన్నికల సమరం కోసం సన్నద్ధమవుతున్నారు.మండలాల వారీగా ఎంపీటీసీ స్థానాలుమహబూబాబాద్ లో13, గూడూరు 17, కేసముద్రం 11, నెల్లికుదురు 13, ఇనుగుర్తి 6, డోర్నకల్ 10, మరిపెడ 15, కురవి 15, దంతాలపల్లి 11, నర్సింహులపేట 10, చిన్న గూడూరు 6, సీరోల్ 6, గంగారం 5, కొత్తగూడ 8, గార్ల 11, బయ్యారం 12, తొర్రూరు 15, పెద్దవంగర 9 ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి.

# పీఎఫ్ విత్‌డ్రా: వేరే అవసరాలకు వాడితే సొమ్ము తిరిగి చెల్లించాల్సిందే

ఇంటర్నెట్ డెస్క్: పీఎఫ్ చందాదారులకు అలర్ట్. మీ కార్పస్ నుంచి సొమ్ము విత్‌డ్రా చేద్దామనుకుంటే ఈ విషయం తెలుసుకోవాల్సిందే. పీఎఫ్ నగదు విత్‌డ్రా చేసి ఆ మొత్తం వేరే అవసరాలకు వినియోగిస్తే దానిని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. కొన్నిసార్లు జరిమానా చెల్లించాల్సి రావొచ్చు. ఈ మేరకు ఈపీఎఫ్ఓ తాజాగా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టిందిసాధారణంగా రిటైర్మెంట్ తర్వాత లేదా 58 సంవత్సరాల వయసు పూర్తి చేసిన తర్వాత మాత్రమే పీఎఫ్ మొత్తం తీసుకునే అవకాశం ఉంటుంది. ఇల్లు కొనుగోలు లేదా నిర్మాణం, పెళ్లి, పిల్లల విద్య, తీవ్రమైన అనారోగ్యం వంటి కొన్ని సందర్భాల్లో మాత్రం పాక్షిక ఉపసంహరణకు అనుమతిస్తారు. వీటికి డాక్యుమెంట్లు, కారణాలు తప్పనిసరి. ఉదాహరణకు ఒకవేళ మీరు ఇల్లు కొనుగోలు కోసం తీసుకున్న డబ్బును వేరే అవసరాలకు వినియోగిస్తే, ఆ మొత్తాన్ని తిరిగి వసూలు చేసే అధికారం ఈపీఎఫ్ఓకు ఉంది.ఈపీఎఫ్ఓ ఏం చెప్పిం"తప్పుడు కారణంతో పీఎఫ్ విత్‌డ్రా చేస్తే, ఈపీఎఫ్ స్కీమ్, 1952 కింద రికవరీ చర్యలు తప్పవు. సహేతుక కారణాలతోనే పీఎఫ్‌ను వినియోగించండి. పీఎఫ్ అనేది జీవితకాల భద్రతా కవచం అని గుర్తుంచుకోండి" అంటూ ఈపీఎఫ్ఓ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. నియమాలకు విరుద్ధంగా విత్‌డ్రా చేస్తే ఈపీఎఫ్ స్కీమ్ 1952లోని సెక్షన్ 68బీ(11) ప్రకారం.. ఇతర అవసరాలకు వినియోగించినట్లు తేలితే ఆ సభ్యుడు మూడేళ్ల వరకు పీఎఫ్ విత్‌డ్రా చేయలేడు. తీసుకున్న మొత్తం, వడ్డీతో కలిపి తిరిగి చెల్లించే వరకు కొత్త అడ్వాన్స్‌కు అనుమతి ఉండదు.దేనికి ఏ ఫారంఉద్యోగుల భవిష్య నిధి ఖాతాలో జమ చేసిన మొత్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో పాక్షికంగా లేదా పూర్తిగా విత్‌డ్రా చేసుకునే సదుపాయం ఉంది. విద్య, వైద్యం, వివాహం, ఇంటి నిర్మాణం.. ఇలా పలు సందర్భాల్లో ఈ ఫండ్ నుంచి నగదు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇందుకోసం వేర్వేరు ఫారాలు అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్‌లోనే ఈ ప్రక్రియను పూర్తి చేయొచ్చు. ఫైనల్ సెటిల్‌మెంట్ కోసం ఫారం-19 వినియోగించాల్సి ఉంటుంది. పెన్షన్ విత్‌డ్రాల్ కోం ఫారం-10సీ సమర్పించాల్సి ఉంటుంది. పాక్షిక క్లెయిమ్‌ల కోసం ఫారం-31 వాడాలి. క్లెయిమ్ చేసేందుకు యాక్టివ్ యూఏఎన్‌తో పాటు దానికి మొబైల్ నంబర్ అనుసంధానం అయ్యి ఉండాలి. అలాగే, ఆధార్, ఇ-కేవైసీ, బ్యాంక్ అకౌంట్ వివరాలు ఉండాలి.




# తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా.



పెళ్లిళ్లు, శుభకార్యాలు అనగానే ముందుగా గుర్తొచ్చేది బంగారమే. అంతగా మన సంస్కృతి, సంప్రదాయాలతో ముడిపడిపోయింది ఈ లోహం. అంతేకాదు.. పెట్టుబడికి పెట్టాలనుకునే వారికి పసిడి మంచి సాధనం. పసిడితో పాటు వెండికీ మంచి గిరాకీనే ఉంది. అందుకే వీటి ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. మరి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖ నగరాల్లో వాటి ధరలు ఎలా ఉన్నాయో చూడండిబంగారం గురించి. బంగారం స్వచ్ఛతను క్యారట్లల్లో కొలుస్తారు. క్యారట్ల వాల్యూ పెరిగే కొద్దీ బంగారం స్వచ్ఛత, ధర పెరుగుతాయి. మేలిమి బంగారాన్ని 24 క్యారట్లుగా చెబుతారు. అంటే ఇది 99.9 స్వచ్ఛమైన బంగారమన్నమాట. ఇది కాయిన్స్ (%+శీశ్రీస జశీఱఅం%), బార్స్, బిస్కెట్ల రూపంలో మాత్రమే దొరుకుతుంనగల తయారీకి 22 క్యారట్ల స్వచ్ఛతతో కూడిన బంగారాన్ని వినియోగిస్తారు. ఇందులో ఇతర లోహాలు కలుపుతారు. బంగారంతో చేయించుకునే ఆభరణాలన్నీ 22 క్యారెట్లు/916 స్వచ్ఛతతో ఉంటాయి. ఈ ధర కోసం మేలిమి బంగారం ధరను 91.6 శాతంతో గుణిస్తే సరిపోతుం బంగారం, వెండి వంటి విలువైన లోహాల ధరలు అంతర్జాతీయ విపణికి అనుగుణంగానే ఉంటాయి. అక్కడ పెరిగితే ఇక్కడా పెరుగుతుంది. తగ్గినా అంతే. మన దేశం బంగారం కోసం దాదాపుగా దిగుమతులపైనే ఆధారపడినందున డాలర్ మారకపు విలువ కూడా దేశీయంగా పుత్తడి ధరలపై ప్రభావం చూపుతు కొన్ని దుకాణాలు, ప్రాంతాల్లో పన్నులు, సుంకాలు ముందుగా కలపకుండా లోహాల ధరలను ప్రకటిస్తుంటాయి. దీనివల్ల ధర తక్కువగా కనపడుతుంది. ఆభరణం నచ్చి, బిల్లు వేయమన్నప్పుడు, పన్నులు/సుంకాలు కలిపితే.. ఏ ప్రాంతంలో అయినా బంగారానికి ఒకటే ధర అవుతుంది. ఆభరణం తయారీ, తరుగు ఛార్జీల్లో మాత్రం ప్రతి దుకాణానికీ తేడా ఉంటుంది. కొంతమంది వ్యాపారులు బిల్లు లేకుండా విక్రయిస్తాం.. అప్పుడు 3 శాతం జీఎస్‌టీ కట్టాల్సిన అవసరం ఉండదని చెబుతుంటారు. అయితే బిల్లు లేకుండా కొంటే కొన్ని చిక్కులు ఎదుర్కోవాలి. బంగారం నాణ్యత సరిగా లేకుంటే భారీగా నష్టపోవాల్సి వస్తుంది. ఆభరణం మరమ్మతులకూ బాధ్యత వహించరు. కాబట్టి బంగారం కొనేటప్పుడు బిల్లు ముఖ్యం.

## ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లపై రాబడులివే..




స్టాక్ మార్కెట్‌లో అస్థిరత గురించి ఆందోళన చెందేవారికి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు ఒక మంచి మార్గమని చెప్పొచ్చు. సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించినట్లయితే మీరు రిస్క్ తగ్గించుకుని మెరుగైన రాబడి పొందే అవకాశం ఉంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం వివిధ రంగాలలో పెట్టుబడి పెట్టే విభిన్న ఈక్విటీ ఫండ్లు చాలా కాలంగా ఉన్నాయి. ఇప్పుడు ఫ్లెక్సీక్యాప్ ఫండ్లుగా పిలిచే వాటిని 2020కు ముందు మల్టీక్యాప్ పథకాలుగా పిలిచేవారు. స్మాల్/మిడ్ క్యాప్ ఫండ్లతో పోలిస్తే, ఫ్లెక్సీక్యాప్ పథకాలు మితమైన రిస్క్‌ను కలిగి ఉంటాయిఫ్లెక్సీక్యాప్ ఫండ్‌లు, కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో సంబంధం లేకుండా ఏదైనా కంపెనీలో పెట్టుబడి పెట్టవచ్చు. ఫండ్ మేనేజర్ దాని పరిమాణంతో సంబంధం లేకుండా వివిధ కంపెనీల వృద్ధి సామర్థ్యాన్ని అంచనా వేస్తారు. ఫ్లెక్సీక్యాప్ ఫండ్లు విభిన్నమైన పోర్ట్‌ఫోలియోను అందిస్తాయి. దీని కారణంగా ఫండ్ రిస్క్, రిటర్న్ అంశాలను బ్యాలెన్స్ చేస్తుంది. మంచి రాబడి కోసం కొంత రిస్క్ తీసుకోగలిగే వారికి ఇది మంచి ఎంపిక3, 5, 10 సంవత్సరాలలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఫ్లెక్సీక్యాప్ మ్యూచువల్ ఫండ్లను ఇక్కడ చూడండి..

ధరలను తగ్గించిన మారుతీ సుజుకీ..

## ఎంట్రీ లెవల్ కార్లపై భారీ డిస్కౌంట్



దిల్లీ: ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ ప్రయాణికుల వాహన ధరలను తగ్గించింది. తన వాహన శ్రేణిపై గరిష్ఠంగా రూ.1,29,600 వరకు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.ఇది సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి రానుంది. ఆటోమొబైల్స్‌పై జీఎస్టీ తగ్గించిన నేపథ్యంలో ఆ ప్రయోజనాలను వినియోగదారులకు బదిలీ చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. మరీ ముఖ్యంగా చిన్న కార్లపై జీఎస్టీకి మించి తగ్గింపు అందిస్తోంది. ద్విచక్ర వాహనదారులు కార్లను కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టింది. ఎంట్రీ-లెవెల్ కార్లపై గణనీయమైన తగ్గింపును ప్రకటించింది. తద్వారా ప్యాసింజర్ వెహికల్ మార్కెట్‌కు ఊతమివ్వడమే తమ లక్ష్యమని తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించిందిప్రస్తుతం మన దేశంలో వెయ్యి మందికి 34 కార్లే ఉన్నాయని మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ %డ% సేల్స్) పార్థో బెనర్జీ అన్నారు. ద్విచక్ర వాహన వినియోగదారులు సులభంగా కార్లకు అప్‌గ్రేడ్ కావాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. ఎంట్రీ-లెవెల్ కార్ల విక్రయాలు గత కొన్నేళ్లుగా తగ్గిన నేపథ్యంలో ఈ ధరల తగ్గింపు మళ్లీ మార్కెట్‌లో వాటి కొనుగోళ్లను పెంచడంలో సహాయపడుతుందని చెప్పారు. సర్వీస్, మెయింటెనెన్స్‌లో ఉపయోగించే కారు విడిభాగాలపై జీఎస్టీ రేటు తగ్గింపును కూడా కస్టమర్లకు అందిస్తామని తెలిపారు.

ఎంట్రీ-లెవెల్ మోడళ్ల ధరల్లో తగ్గింపు ఇలా..

ఎస్ ప్రెస్సో- రూ.1,29,600 వరకు ఆల్టో కే10 - రూ.1,07,600 వరకు సెలేరియో - రూ.94,100 వరకు వ్యాగనార్- రూ.79,600 వరకు ఇగ్నిస్ - రూ.71,300 వరకఇతర మోడళ్లపై తగ్గింపు స్విఫ్ట్ - రూ.84,600 వరకబాలెనో - రూ.86,100 వరకటూర్ ఎస్ - రూ.67,200 వరక డిజైర్ - రూ.87,700 వరకు ఫ్రాంక్స్ - రూ.1,12,600 వరక బ్రెజా - రూ.1,12,700 వరక గ్రాండ్ విటారా - రూ.1.07 లక్ష వరక జిమ్నీ - రూ.51,900 వరకఎర్టిగా - రూ.46,400 వరక- రూ.52,000 వరకఇతర వాహనాల ధరల్లో తగ్గింప ఇన్విక్టో - రూ.61,700 వరక ఈకో - రూ.68,000 వరక సూపర్ క్యారీ %ూజఎ% - రూ.52,100

## వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కు అధిక ప్రాధాన్యమిస్తే: గూగుల్ మాజీ సీఈఓ కీలక వ్యాఖ్యలు



వర్క్-లైఫ్ బ్యాలెన్స్ గురించి గూగుల్ మాజీ సీఈఓ ఎరిక్ స్మిత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ విధానానికి అతి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పోటీతత్వం దెబ్బతింటుందని అభిప్రాయపడ్డారు. అలాగే వర్క్ ఫ్రమ్ హోమ్ విధానానికి కూడా తాను వ్యతిరేకమని వెల్లడించారు"టెక్ రంగంలో విజయం సాధించాలంటే కొన్ని విషయాల్లో రాజీ పడాల్సి ఉంటుంది. పని-జీవన సమతుల్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల పోటీతత్వం దెబ్బతింటుంది. ఇక ఇంట్లో ఉండి పనిచేయడం వల్ల నేర్చుకోవడం కుంటుపడుతుంది. వర్క్‌ఫ్రమ్ హోమ్ వల్ల మార్గదర్శకత్వ లోటు ఏర్పడుతుంది. ఆవిష్కరణలపై ప్రభావం పడుతుంది" అని ఎరిక్ ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడారుయూఎస్ సాంకేతికరంగం చైనా నుంచి సవాలు ఎదుర్కొంటోందని అన్నారు. అక్కడ చాలా సంస్థలు '996' పని సంస్కృతి అవలంబిస్తుంటాయి. దానిప్రకారం.. ఉదయం తొమ్మిది నుంచి రాత్రి తొమ్మిది వరకు ఆరు రోజుల పాటు సిబ్బంది విధుల్లో ఉంటారు. అధిక పని గంటలకు వ్యతిరేకంగా అక్కడ చట్టాలు ఉన్నప్పటికీ.. ఇదే విధానం కొనసాగిస్తున్నారని ఆయన వెల్లడించారు. దీని ద్వారా అమెరికా వ్యాపారాలు తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నాయన్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ సంస్కృతి వల్లే కృత్రిమ మేధ విషయంలో కాస్త వెనకబడిందని గతంలో గూగుల్ (%+శీశీస్త్రశ్రీవ%)పై ఆయన ఘాటు విమర్శలు చేశారు కూడా. కాగా.. కరోనా సమయంలో టెక్ సంస్థలు వర్క్ ఫ్రమ్‌హోమ్‌కు ప్రాధాన్యం ఇవ్వాల్సి వచ్చింది. ప్రస్తుతం కొన్ని సంస్థలు ఉద్యోగులు కార్యాలయాలకు రావాలని ఆదేశించగా.. మరికొన్ని హైబ్రిడ్ మోడల్‌లో పనిచేయించుకుంటున్నాయి. ఈ క్రమంలో ఈ అంశంపై ఇప్పటికీ చర్చ నడుస్తోంది.

## వాట్సప్‌లో మరో అద్భుత ఫీచర్.. మెసేజ్‌లు మీకు నచ్చిన భాషలో

: మెటాకు చెందిన ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ . మరో అద్భుతమైన సదుపాయాన్ని యూజర్లకు అందుబాటులోకి తెచ్చింది. కొత్తగా మెసేజ్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. ఇదివరకే వాయిస్ మెసేజ్‌లను టెక్ట్స్ రూపంలో అందించే సదుపాయం తెచ్చిన వాట్సప్.. తాజాగా మెసేజ్‌లను నచ్చిన భాషలో చదువుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ ఫీచర్ భాష అంతరాలను తొలగించనుందని వాట్సప్ తన బ్లాగ్‌పోస్ట్‌లో పేర్కొంతాము తీసుకొచ్చిన ఈ ఫీచర్ వ్యక్తిగత చాట్స్‌తోపాటు, గ్రూప్ సందేశాలు, ఛానల్‌లో వచ్చే సందేశాలకూ పనిచేస్తుందని వాట్సప్ పేర్కొంది. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యూజర్లకు ఈ ఫీచర్‌ను రోల్ ఔట్ చేస్తున్నట్లు తెలిపింది. అంటే త్వరలో యూజర్లందరికీ ఇది అందుబాటులోకి రానుంది. ఆండ్రాయిడ్‌లో ఇంగ్లిష్, స్పానిష్, హిందీ, పోర్చుగీస్, రష్యన్, అరబిక్ భాషలకు సపోర్ట్ చేస్తుంది. ఐఓఎస్‌లో మొత్తం 19 భాషలను ఇది అనువదించగలదు.ఎలా పనిచేస్తుందివాట్సప్‌లో వచ్చే సందేశాన్ని మీరు అనువాదం చేయాలనుకుంటే ఆ సందేశంపై లాంగ్ ప్రెస్ చేయాల్సిఉంటుంది. అక్కడ మీకు ట్రాన్స్‌లేట్ అనే ఫీచర్ కనిపిస్తుంది. అప్పుడు మీరు ఏ భాషలోకి అనువదించాలని అనుకుంటున్నారో దాన్ని ఎంపిక చేసుకుంటే సరిపోతుంది. ఆండ్రాయిడ్ కావాలంటే ఆటోమేటిక్ ట్రాన్స్‌లేషన్ ఫీచర్‌ను కూడా ఎంపిక చేసుకోవచ్చు. అప్పుడే వచ్చే ప్రతి




సందేశం కూడా ఆటోమేటిక్‌గా అనువాదం అవుతుంది. ఈ అనువాద ప్రక్రియ డివైజ్‌లోనే జరుగుతుందని, వాట్సప్ ఈ సందేశాలను చదవబోదని తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. వాట్సప్‌కు ఇటీవల ఏఐని జోడించిన నేపథ్యంలో ఈ సదుపాయాన్ని తీసుకొచ్చింది. భవిష్యత్‌లో మరిన్ని భాషలకు ఈ అనువాద సదుపాయం విస్తరించనుంది.

## క్రెడిట్ కార్డు బిల్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు..

ఈ పరిమితి దాటితేనజం




ఆదాయపు పన్ను పరిమితికి మించి సంపాదన ఉన్నవారు ఐటీఆర్ దాఖలు చేయడం తప్పనిసరి. కానీ, మీ ఆదాయం.. పరిమితి కంటే తక్కువగా ఉన్నప్పటికీ మీరు చేసే కొన్ని ఆర్థిక లావాదేవీలు.. మిమ్మల్ని ఆదాయ పన్నుశాఖ దృష్టికి తీసుకెళ్లొచ్చు. కొన్ని సందర్భాల్లో నోటీసులు అందుకోవాల్సి రావొచ్చు. ఇటువంటి సమస్య ఎదురవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చార్టర్డ్ అకౌంటెంట్, ట్యాక్స్ నిపుణుడు నితిన్ కౌశిక్ తాజాగా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.ఏడాదిలో రూ.10 లక్షలకు పైగా నగదు డిపాజిటుఒక ఆర్థిక సంవత్సరంలో మీ అన్ని సేవింగ్స్ అకౌంట్లలో కలిపి రూ.10 లక్షలకు పైగా నగదు డిపాజిట్ చేస్తే ఆ విషయం ఆదాయపు పన్ను విభాగం దృష్టికి వెళ్లే అవకాశముంది. ఆ మొత్తాన్ని ఒక్క అకౌంట్‌లో కాకుండా బహుళ ఖాతాలకు విభజించినప్పటికీ బ్యాంకులు వాటిని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ (సీబీడీటీ)కు రిపోర్ట్ చేస్తాయి.ఎఫ్‌డీల్లో రూ.10 లక్షలకు మించి పెట్టుబడులవేర్వేరు బ్యాంకుల్లో కలిపి రూ.10 లక్షలకు పైగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినా కూడా ఆ వివరాలు ఐటీ విభాగానికి రిపోర్ట్ అవుతాయి. డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయం పన్ను లోబడి ఉంటుంది. మీ ఆదాయం, డిక్లేర్ చేసిన ఆదాయ వివరాలకు మధ్య పొంతన లేకపోతే ఐటీ విభాగం ఆరా తీయొచ్చు.క్రెడిట్ కార్డు బిల్లు..ఒక ఆర్థిక సంవత్సరంలో మీరు రూ.లక్షకు పైగా నగదు లేదా రూ.10 లక్షలకు పైగా చెక్/డిజిటల్ మార్గంలో క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులు చేస్తే ఆ లావాదేవీ ఐటీ విభాగానికి రిపోర్ట్ అవుతాయి. మీరు కష్టపడి సంపాదించిన సొమ్మే అయినా అధికంగా ఖర్చు చేస్తే ఆ వివరాలు ఆదాయపు పన్ను విభాగానికి చేరుతాయి.ఆస్తుల కొనుగోలు లేదా విక్రయరూ.30 లక్షలకు పైగా ఆస్తి కొనుగోలు లేదా అమ్మకం జరిగితే అది ఐటీ డిపార్ట్‌మెంట్ దృష్టిలోకి వస్తుంది. ఆ లావాదేవీకి సంబంధించిన డక్యుమెంటేషన్, నిధుల మూలాన్ని సరైన రీతిలో ఐటీఆర్‌లో చూపించడం చాలా ముఖ్యం.మ్యూచువల్ ఫండ్లు, షేర్లు, బాండుఒక ఆర్థిక సంవత్సరంలో మీరు మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, బాండ్లలో రూ.10 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టినట్లయితే ఐటీ విభాగం వాటిని గమనిస్తుంది. క్యాపిటల్ గెయిన్స్, డివిడెండ్ ఆదాయాన్ని రిటర్నుల్లో క్లియర్‌గా డిక్లేర్ చేయాలి. ఒక స్కీమ్ నుంచి మరో స్కీమ్‌కు బదిలీ అయినపుడు రిపోర్ట్ చేయాల్సిన అవసరం లేదు.రూ.2 లక్షలకు పైగా విదేశీ ప్రయాణ ఖర్చులువిదేశీ ప్రయాణానికి ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షలకు పైగా ఖర్చు చేస్తే అది కూడా ఐటీ పరిధిలోకి వెళుతుంది. ఇందుకు సరిపోయే ఆదాయం మీ ఐటీఆర్‌లో చూపకపోతే నోటీసు వచ్చే అవకాశం ఉంటుంది.చివరిగా: ఒక ఏడాదిలో ఇవన్నీ చేసినంత మాత్రాన ఐటీ విభాగం నుంచి నోటీసు వస్తుందని కాదు. వాటిని ఐటీఆర్‌లో రిపోర్ట్ చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తొచ్చు. మీరు చూపించే ఆదాయానికి, మీరు చేసే జీవన వ్యయాలకు ఎక్కడా పొంతన కుదరకపోతే ఐటీ నోటీసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి సరైన సమయానికి ఐటీఆర్ దాఖలు చేయడంతో పాటు పూర్తి పారదర్శకతతో ఆదాయాన్ని చూపించాలి. అలాగే, రిటర్నులు సబ్మిట్ చేసే ముందు 26ఏఎస్, %ూ×ూ%లోని వివరాలను సరిపోల్చుకోండి.

# జీఎస్టీ 2.0 ఎఫెక్ట్: భారీగా తగ్గనున్న టీవీ ధరలు



దిల్లీ: రేపటి నుంచి కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో వినియోగదారులకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను బదిలీ చేసేందుకు టెలివిజన్ తయారీదారులు తమ ఉత్పత్తుల ధరలను తగ్గించారు. టీవీల మీద రూ.2,500 నుంచి రూ.85,000 వరకు తగ్గింపు ప్రకటించారు. దీంతో వినియోగదారులకు పండగ సీజన్ ఆఫర్లతో పాటు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనమూ కలిసి రానుంది. 32 అంగుళాల పైబడిన టీవీలపై జీఎస్టీ రేటు 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. దీంతో తయారీదారులు స్క్రీన్ సైజులు, స్పెసిఫికేషన్ల ఆధారంగా ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. సోనీ, ఎల్‌జీ, పానాసోనిక్ వంటి అగ్ర టీవీ బ్రాండ్లు సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చే కొత్త ధరల జాబితాను విడుదల చేశాయి. టీవీలతో పాటు సౌండ్ బార్లు, పార్టీ స్పీకర్ల అమ్మకాలు కూడా గణనీయంగా పెరుగుతాయని అంచనా. ఏ టీవీపై ఎంత రేటు తగ్గిందో చూద్దాంసోనీ ఇండియా.43 నుంచి 98 అంగుళాల వరకు ఉన్న బ్రావియా టీవీ మోడళ్లపై రూ.5వేల నుంచి రూ.71 వేల వరకు ధరలు తగ్గించనుంది 43 అంగుళాల బ్రావియా 2 రూ.59,900 నుంచి రూ.54,900కి తగ్గనుం 55 అంగుళాల టీవీ 7 ధర రూ.2.80 లక్షల నుంచి రూ.2.50 లక్షలకు తగ్గింది 98 అంగుళాల టాప్ ఎండ్ బ్రావియా 5 రూ.9 లక్షల నుంచి రూ.8.29 లక్షలకు దిగి రానుందిఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా.43 అంగుళాల నుంచి 100 అంగుళాల వరకు ఉన్న మోడళ్లపై రూ.2,500 నుంచి రూ.85,800 వరకు ధరలు తగ్గిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది 43 అంగుళాల మోడల్ రూ.30,990 నుంచి రూ.28,490 వరకు తగ్గనుంది

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సూపర్ ఓవర్లో భారత్ గెలుపు



### మరో 3 రోజుల్లో
## మహిళల ప్రపంచకప్

భారత పురుషుల జట్టు ఖాతాలో రెండు వన్డే ప్రపంచకప్‌లు, రెండు టీ20 ప్రపంచకప్‌లు ఉన్నాయి. కానీ మహిళల జట్టు మాత్రం ఇప్పటిదాకా ఏ ఫార్మాట్లోనూ కప్పు కలను నెరవేర్చుకోలేకపోయింది. గతంలో వన్డే ప్రపంచకప్‌లో రెండు పర్యాయాలు ఫైనల్ చేరినా ట్రోఫీ మాత్రం దక్కలేదు. ఈసారి సొంతగడ్డపై జరగనున్న ఈ మెగా టోర్నీలో కప్పును వదలకూడదని పట్టుదలతో ఉంది భారత్. కానీ అది జరగాలంటే ఏదో ఒక దశలో కంగారూల గండాన్ని దాటాలి. మహిళల క్రికెట్ ఆరంభం నుంచి తిరుగులేని ఆధిపత్యం చలాయిస్తున్న ఆస్ట్రేలియా మరోసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఆ జట్టును దాటి కప్పును చేరుకోవడం హర్మన్‌ప్రీత్ సేనకు అంత తేలిక కాదు.ఇప్పటిదాకా ఆస్ట్రేలియా మహిళల జట్టు ఆడిన వన్డేలు 381. అందులో ఆ జట్టు ఓడిన మ్యాచ్‌లు 68 మాత్రమే. 304 విజయాలు నమోదు చేసింది. మరే మహిళల జట్టూ 300 వన్డే విజయాలు సాధించింది లేదు. ఇక వన్డే ఫార్మాట్లో 12 ప్రపంచకప్‌లు జరిగితే అందులో ఏకంగా ఏడు ఆస్ట్రేలియా సొంతమయ్యాయి. మహిళల క్రికెట్లో ఆస్ట్రేలియా ఆధిపత్యం గురించి చెప్పడానికి ఇంతకంటే రుజువులేం కావాలి? ఎప్పట్లాగే ఈసారీ కంగారూ జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఆ జట్టుకు స్వదేశం, విదేశం అని తేడా ఉండదు. ఎక్కడైనా ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టిస్తూనే ఉంటుంది. కాబట్టే ఈసారి ప్రపంచకప్ జరుగుతోంది భారత్‌లో అయినా.. కంగారూల అవకాశాలను ఎవ్వరూ కొట్టిపారేయడం లేదు. ప్రస్తుతం భారత జట్టు ఫామ్ కూడా బాగుంది కాబట్టి.. కప్పు మీద ఎక్కువ ఆశలే ఉన్నాయి. కానీ భారత్ ఎంత బాగున్నా.. కంగారూల సవాల్‌ను కాచుకుని నిలవడం మీదే కప్పు సొంతమవుతుందా లేదా అన్నది ఆధారపడి ఉందిఎటు చూసినా..: ఆస్ట్రేలియా క్రికెట్‌కు సంబంధించి అటు పురుషుల్లో అయినా, ఇటు మహిళల్లో అయినా వారి ప్రత్యేకతను చాటేది ప్రొఫెషనలిజమే. క్రికెట్ అంటే ఇలా ఆడాలి అనిపించేలా ఉంటుంది వారి ఆటతీరు. పురుషులతో పోలిస్తే మహిళల క్రికెట్లో వేగం ఉండదని, భారీ షాట్లు కొట్టలేరని, వేగంగా బంతులేయలేరని విమర్శించే వాళ్లు కూడా ఆస్ట్రేలియాను చూస్తే అభిప్రాయం మార్చుకుంటారు. పురుషుల క్రికెట్‌కు ఏమాత్రం తీసిపోని విధంగా దూకుడు ఉంటుంది వారి ఆటలో. కంగారూలకు, మిగతా జట్లకు మధ్య అంతరం స్పష్టంగా కనిపిస్తుంది. గత రెండేళ్లలో ఆ జట్టు 23 వన్డేలు ఆడితే.. అందులో ఓడింది మూడు మ్యాచ్‌లే. గత ఏడాది కాలంలో ఒక్క ఓటమే చవి చూసింది. ఆ ఓటమి ఇటీవల భారత జట్టు చేతిలో కావడం విశేషం. ఏకంగా 102 పరుగుల తేడాతో ఆస్ట్రేలియాను ఓడించి, ఈసారి కంగారూల సవాలును కాచుకోగలమని చాటింది హర్మన్‌ప్రీత్ సేన. కానీ ప్రపంచకప్‌లో ఆ జట్టు అంత తేలిగ్గా లొంగుతుందని అనుకోలేం. అన్ని రంగాల్లో ఆ జట్టుకు ప్రపంచ స్థాయి క్రికెటర్లు అందుబాటులో ఉన్నారు. ఆస్ట్రేలియా ఇప్పటిదాకా గెలిచిన 6 టీ20 ప్రపంచకప్‌ల్లోనూ భాగమైన ఆల్‌రౌండర్ ఎలీస్ పెర్రీ.. వన్డే ప్రపంచకప్‌లను రెండుసార్లు అందుకుంది. మహిళల క్రికెట్ చరిత్రలోనే ఆమెను మించిన ఆల్‌రౌండర్ లేరంటే అతిశయోక్తి కాదు. ఆష్లీ గార్డ్‌నర్, తాలియా మెక్‌గ్రాత్, అనాబెల్ సదర్లాండ్‌ల రూపంలో మరి కొందరు ఆల్‌రౌండర్లు ఆ జట్టుకు అందుబాటులో ఉన్నారు. వీళ్లందరూ బ్యాటుతో, బంతితో ఇక బ్యాటర్లలో కెప్టెన్ అలీసా హీలీ, బెత్ మూనీ, లిచ్‌ఫీల్డ్, జార్జియా వోల్.. వీళ్లంతా దూకుడుగా ఆడుతూ పెద్ద ఇన్నింగ్స్‌లతో జట్టును గెలిపించగలవాళ్లే.బౌలింగ్‌లో కూడా ఆసీస్‌కు తిరుగులేదు. మెగాన్ షట్, కిమ్ గార్త్, డార్సీ బ్రౌన్‌లతో పేస్ విభాగం.. అలానా కింగ్, జార్జియా వేర్‌హామ్‌లతో స్పిన్ దళం బలంగా కనిపిస్తోంది. అన్ని విభాగాల్లోనూ ఒకరిద్దరు విఫలమైనా వేరే వాళ్లు అందుకునేలా బలమైన ప్లేయర్లు ఆసీస్‌కు అందుబాటులో ఉన్నారు. ఆ జట్టు సమష్టిగా విఫలమైన రోజే ప్రత్యర్థులకు అవకాశముంటుంది. టోర్నీలో ఏ దశలో అయినా కంగారూలను ఓడించాలంటే అద్భుత ప్రదర్శన అవసరం. హర్మన్‌ప్రీత్ సేన మిగతా అడ్డంకులను దాటినప్పటికీ.. ఆసీస్‌తో ఎలా ఆడుతుందన్న దాన్ని బట్టే కప్పు గెలవడమా లేదా అన్నది ఆధారపడి ఉంటుందనడంలో సందేహం లేదు"వన్డే ప్రపంచకప్‌లో సొంతగడ్డపై జట్టును నడిపించడం చాలా ప్రత్యేకం. మాపై అభిమానులకు ఎన్నో అంచనాలు ఉంటాయి. అలా అని ఒత్తిడి పెంచుకోకుండా ఆటను ఆస్వాదించడం ముఖ్యం"





ఆసియా కప్ లీగ్ దశలో, ఆపై సూపర్-4లో ఎదురే లేకుండా ఫైనల్ చేరిన జట్టు భారత్.. అటు చూస్తే సూపర్-4లో వరుసగా రెండు ఓటములతో టోర్నీ నుంచి నిష్క్రమించిన శ్రీలంక. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ ఈసారి టోర్నీలో అత్యధిక స్కోరు నమోదు చేసింది. ఛేదనలో లంక తొలి ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. ఇంకేముంది.. ప్రత్యర్థిని భారత బౌలర్లు చుట్టేయడం, భారత్ ఖాతాలో మరో ఘనవిజయం చేరడం లాంఛనమే అనుకున్నారంతా! కానీ తర్వాత అంతా మారిపోయింది. నిశాంక సంచలన శతకానికి... కుశాల్ పెరీరా మెరుపు ఇన్నింగ్స్ తోడవడంతో భారత్‌ను లంక ఓడించినంత పని చేసింది. కానీ ఆఖర్లో పుంజుకున్న భారత్ మ్యాచ్‌ను సూపర్ ఓవర్‌కు మళ్లించింది. అందులో అర్ష్‌దీప్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో లంక పనైపోయింది. భారత్ అజేయంగా పాక్‌తో ఫైనల్‌కు సిద్ధమైందిఆసియా కప్ టీ20 టోర్నీలో పాకిస్థాన్‌తో ఫైనల్ ముంగిట భారత్ స్ఫూర్తిదాయక విజయం సాధించింది. ఉత్కంఠ రేపిన చివరి సూపర్-4 మ్యాచ్‌లో భారత్.. సూపర్ ఓవర్లో గెలిచింది. మొదట అభిషేక్ శర్మ (61బీ 31 బంతుల్లో 8ఐ4, 2ఐ6), తిలక్ వర్మ (49 నాటౌట్‌బీ 34 బంతుల్లో 4ఐ4, 1ఐ6), సంజు శాంసన్ (39బీ 23 బంతుల్లో 1ఐ4, 3ఐ6) రాణించడంతో భారత్ 5 వికెట్లకు 202 పరుగులు చేసింది. అనంతరం లంక కూడా 20 ఓవర్లలో 5 వికెట్లే కోల్పోయి సరిగ్గా 202 పరుగులే చేసింది. నిశాంక (107బీ 58 బంతుల్లో 7ఐ4, 6ఐ6) సంచలన శతకం సాధించగా.. కుశాల్ పెరీరా (58: 32 బంతుల్లో 8ఐ4, 1ఐ6) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. లంక ఇన్నింగ్స్‌లో తేలిపోయిన అర్ష్‌దీప్.. సూపర్ ఓవర్లో గొప్పగా బౌలింగ్ చేశాడు. అతను 5 బంతుల్లోనే 2 వికెట్లు తీయడంతో లంక ఇన్నింగ్స్ 2 పరుగుల వద్దే ముగిసింది. తొలి బంతికే కుశాల్ పెరీరా ఔట్ కాగా.. నాలుగో బంతికి శానకను శాంసన్ రనౌట్ చేశాడు. కానీ రనౌట్ కంటే ముందే అంపైర్ క్యాచ్ ఔట్ ఇవ్వగా.. రివ్యూ ద్వారా అతను బతికిపోయాడు. అయితే తర్వాతి బంతికే అతణ్ని అర్ష్‌దీప్ ఔట్ చేయడంతో లంక ఇన్నింగ్స్ ముగిసింది. ఆ స్కోరును భారత్ తొలి బంతికే వికెట్ కోల్పోకుండా ఛేదించింది. భారత్, పాక్ మధ్య ఆదివారం ఫైనల్ జరుగుతుంఆఖర్లో మలుపు: భారీ లక్ష్యం ముందుండగా హార్దిక్ వేసిన తొలి ఓవర్లోనే కుశాల్ మెండిస్ (0) వికెట్‌ను కోల్పోయిన లంక.. మ్యాచ్‌లో పోటీలో ఉంటుందని కూడా ఎవ్వరూ అనుకోలేదు. కానీ పోరాడితే పోయేదేమీ లేనట్లు ఆడిన నిశాంక, కుశాల్ పెరీరా.. భారత బౌలర్లకు చుక్కలు చూపించారు. నిశాంక, పెరీరా పోటీ పడి ఫోర్లు, సిక్సర్లు కొట్టడంతో 6 ఓవర్లకు లంక 72/1తో భారత్‌తో సమానంగా నిలిచింది. తొలి ఓవర్లో వికెట్ తీసిన హార్దిక్‌తో ఆశ్చర్యకరంగా సూర్య తర్వాత బౌలింగే చేయించలేదు. స్పిన్నర్లు కుల్‌దీప్, వరుణ్ వచ్చాక స్కోరు వేగం తగ్గినా.. వికెట్ మాత్రం పడలేదు. 12 ఓవర్లకు లంక 134/1తో తిరుగులేని స్థితికి చేరుకుంది. కుల్‌దీప్ వేసిన తర్వాతి ఓవర్లో పెరీరా స్టంపౌటైనా.. అసలంక (5), కమిందు (3) నిరాశపరిచినా.. మరో ఎండ్‌లో నిశాంక మాత్రం తగ్గలేదు. శానక అతడికి సహకరించడంతో లంక విజయానికి చేరువైంది. చివరి ఓవర్లో (హర్షిత్) ఆ జట్టు విజయానికి 12 పరుగులు అవసరమయ్యాయి. అయితే తొలి బంతికే నిశాంక ఔటైపోగా.. తర్వాతి 3 బంతుల్లో 5 పరుగులే వచ్చాయి. అయిదో బంతికి ఫోర్ కొట్టిన శానక.. చివరి బంతికి 2 పరుగులు తీయడంతో మ్యాచ్ టై అయిందిఅభిషేక్.. అదే దూకుడు: మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. శుభ్‌మన్ గిల్ (4) ఇన్నింగ్స్ రెండో ఓవర్లోనే తీక్షణకు రిటర్న్ క్యాచ్ ఇచ్చాడు. కానీ అది జట్టుకు పెద్దగా ఇబ్బంది కాలేదు. కారణం.. అభిషేక్ శర్మ. ఆసియా కప్ ఆరంభం నుంచి చెలరేగిపోతున్న ఈ కుర్రాడు.. మరోసారి విధ్వంసం సృష్టించాడు. అతను ఏ బౌలర్‌నూ లెక్క చేయకుండా ఫోర్లు, సిక్సర్లతో చెలరేగిపోవడంతో పవర్ ప్లేలో స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. 6 ఓవర్లకే స్కోరు 71 పరుగులకు చేరుకుంది. అయితే మరో ఎండ్‌లో కెప్టెన్ సూర్యకుమార్ తడబడ్డాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో మినహా రాణించలేకపోయిన సూర్య.. ఈ మ్యాచ్‌లో 13 బంతుల్లో 12 పరుగులే చేసి స్పిన్నర్ హసరంగ బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోయాడు. కాసేపటికే అభిషేక్ కూడా ఔటైపోవడంతో భారత్ 92/3తో నిలిచింది. అభిషేక్ ఔటయ్యాక కొన్ని ఓవర్ల పాటు స్కోరు వేగం తగ్గినా.. కుదురుకున్నాక సంజు, తిలక్ దూకుడు పెంచడంతో భారత్‌కు ఇబ్బంది లేకపోయింది. ఇద్దరూ స్పిన్నర్ల బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడారు. దీంతో 15 ఓవర్లకే స్కోరు 150 దాటేసింది. తర్వాత వరుస ఓవర్లలో సంజు, హార్దిక్ (2)ల వికెట్లు పడ్డప్పటికీ.. అక్షర్ పటేల్ (21 నాటౌట్‌బీ 15 బంతుల్లో 1ఐ4, 1ఐ6) అండతో తిలక్ స్కోరును 200 దాటించాడు.భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ (సి) కుశాల్ మెండిస్ (బి) అసలంక 61బీ శుభ్‌మన్ (సి) అండ్ (బి) తీక్షణ 4బీ సూర్యకుమార్ ఎల్బీ (బి) హసరంగ 12బీ తిలక్ నాటౌట్ 49బీ శాంసన్ (సి) అసలంక (బి) శానక 39బీ హార్దిక్ (సి) అండ్ (బి) చమీర 2బీ అక్షర్ నాటౌట్ 21బీ ఎక్స్‌ట్రాలు 14 మొత్తం: (20 ఓవర్లలో 5 వికెట్లకు) 202బీ వికెట్ల పతనం: 1-15, 2-74, 3-92, 4-158, 5-162బీ బౌలింగ్: తుషార 4-0-43-0బీ తీక్షణ 4-0-36-1బీ చమీర 4-0-40-1బీ హసరంగ 4-0-37-1బీ శానక 2-0-23-1బీ అసలంక 2-0-18-1

శ్రీలంక ఇన్నింగ్స్: నిశాంక (సి) వరుణ్ (బి) హర్షిత్ రాణా 107బీ కుశాల్ మెండిస్ (సి) శుభ్‌మన్ (బి) హార్దిక్ 0బీ కుశాల్ పెరీరా (స్టంప్డ్) శాంసన్ (బి) వరుణ్ 58బీ అసలంక (సి) శుభ్‌మన్ (బి) కుల్‌దీప్ 5బీ కమిందు మెండిస్ (సి) అక్షర్ (బి) అర్ష్‌దీప్ 3బీ శానక నాటౌట్ 22బీ లియనాగె నాటౌట్ 2బీ ఎక్స్‌ట్రాలు 5 మొత్తం: (20 ఓవర్లలో 5 వికెట్లకు) 202బీ వికెట్ల పతనం: 1-7, 2-134, 3-157, 4-163, 5-191బీ బౌలింగ్: హార్దిక్ పాండ్య 1-0-7-1బీ అర్ష్‌దీప్ 4-0-46-1బీ హర్షిత్ రాణా 4-0-54-1బీ అక్షర్ 3-0-32-0బీ కుల్‌దీప్ 4-0-31-1బీ వరుణ్ 4-0-31-1



## ఆ స్ఫూర్తి క్రికెట్ నుంచే



ముంబయి: ట్రాక్‌లో సత్తా చాటేందుకు క్రికెటే తనకు స్ఫూర్తినిచ్చిందని జమైకా దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ అన్నాడు. భారత్ పర్యటనలో భాగంగా శుక్రవారం ముంబయిలోని జమ్నాబాయి నర్సీ ప్రాంగణానికి వచ్చిన సందర్భంగా బోల్ట్ ఇలా వ్యాఖ్యానించాడు. "చిన్నప్పటి నుంచి క్రికెట్ చూస్తూనే పెరిగా. ఈ ఆటలో ఎదిగేందుకు క్రికెటర్లు పడే కష్టమే స్ఫూర్తినిచ్చింది. వారిలాగే శ్రమించి అత్యుత్తమ స్థాయికి చేరుకోవాలనుకున్నా. పరుగు అంటే చాలా ఇష్టం. అందుకే ఈ రంగంలో సత్తా చాటాలనే లక్ష్యంతో కఠోరంగా శ్రమించా. ప్రపంచ నంబర్‌వన్ అథ్లెట్ కావడం.. ఆ స్థాయిని నిలబెట్టుకోవడం తేలికేం కాదు. ఇందుకోసం ఎన్నో అడ్డంకులు అధిగమించా. గాయాలను ఎదుర్కొన్నా" అని బోల్ట్ అన్నాడు.బోల్ట్ పుట్టిన జమైకా నుంచే మైకేల్ హోల్డింగ్, వాల్ష్, గేల్, జెఫ్ డూజెన్ లాంటి క్రికెట్ దిగ్గజాలు వచ్చారు. అథ్లెటిక్స్‌లో ఓ వెలుగు వెలిగిన బోల్ట్.. ఒలింపిక్స్‌లో ఎనిమిది, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పదకొండు స్వర్ణాలు నెగ్గాడు. 2009లో 100 మీటర్ల పరుగులో అతడు నెలకొల్పిన 9.58 సెకన్ల ప్రపంచ రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు.

# సూపర్ ఓవర్‌లో శ్రీలంకపై విజయం సాధించిన భారత్



దుబాయ్: ఆసియా కప్)లో భాగంగా శ్రీలంకతో జరిగిన సూపర్ ఓవర్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. నామమాత్రపు పోరులో తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ (61: 31 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్), తిలక్ వర్మ (49లి: 34 బంతుల్లో 4 ఫోర్లు ఒక సిక్స్), సంజూ శాంసన్ (39: 23 బంతుల్లో ఒక ఫోర్, 3 సిక్స్‌లు) చెలరేగడంతో టీమ్‌ఇండియా భారీ స్కోర్ చేసింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక 20 ఓవర్లో 5 వికెట్లు కోల్పోయి స్కోర్‌ను సమం చేసింది. ఓపెనర్ నిస్సాంక (107: 58 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లు) అద్భుత శతకం బాదగా, కుశాల్ పెరీరా (58: 32 బంతుల్లో 8 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగి ఆడాడు. చివరి బంతికి ఆ జట్టు విజయానికి 3 పరుగులు అవసరం కాగా 2 పరుగులే రావడంతో మ్యాచ్ టై అయింది. దీంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు వెళ్లింది. సూపర్ ఓవర్‌లో అర్ష్‌దీప్ బౌలింగ్ ప్రతాపానికి శ్రీలంక 5 బంతుల్లో 2 వికెట్లు కోల్పోయి కేవలం 2 పరుగులే చేసింది. అనంతరం భారత్ తొలి బంతికే మూడు పరుగులు చేసి విజయం సాధించింది. నిస్సాంకకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వచ్చింది.

**నిస్సాంక మెరుపు ఇన్నింగ్స్..**


నామమాత్రపు పోరే అయినప్పటికీ ఈ మ్యాచ్‌లో శ్రీలంక గెలుపు తీరాలకు వచ్చి చివరిమెట్టుపై బోల్తాపడింది. 203 పరుగుల భారీ లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక తొలి ఓవర్ నాలుగో బంతికే వికెట్ కోల్పోయింది. హార్దిక్ బౌలింగ్‌లో గిల్‌కు క్యాచ్ ఇచ్చి కుశాల్ మెండిస్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే తొలి వికెట్ తీసిన ఆనందం భారత్‌కు ఎక్కువసేపు లేకుండా చేశారు ప్రత్యర్థి బ్యాటర్లు. మెండిస్ ఔట్‌తో క్రీజులోకి వచ్చిన కుశాల్‌తో కలిసి నిస్సాన్ భారీ ఇన్నింగ్స్ నిర్మించాడు. ఎడాపెడా బౌండరీలతో విరుచుకుపడడంతో శ్రీలంక 10 ఓవర్లు ముగిసే సరికి 114 పరుగులతో నిలిచింది. 25 బంతుల్లో అర్ధశతకం చేసిన నిస్సాంక ఆ తర్వాత సైతం దూకుడుగా ఆడాడు. ఈ క్రమంలో వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో 13వ ఓవర్ రెండో బంతికి కుశాల్ పెరీరా (58) స్టంపౌట్‌గా వెనుదిరిగాడు.

దీంతో 127 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెరపడింది. 15 ఓవర్లకు శ్రీలంక 157/2తో నిలిచింది. అప్పటికి శ్రీలంక విజయానికి 30 బంతుల్లో 46 పరుగులు అవసరం. దీంతో భారత్ విజయంపై ఆశలు కోల్పోయింది.ఆ సమయంలో నిస్సాంక శతకానికి చేరువలో ఉన్నాడు. అయితే 16వ ఓవర్ తొలి బంతికి కుల్‌దీప్ బౌలింగ్‌లో చరిత్ అసలంక (5) గిల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కి చేరాడు. ఆ ఓవర్లో కేవలం 4 పరుగులే వచ్చాయి. ఆ తర్వాత అర్ష్‌దీప్ బౌలింగ్‌లో కమిందు మెండిస్ (3) అక్షర్ పటేల్‌కు చిక్కాడు. ఈ క్రమంలో 52 బంతుల్లో నిస్సాంక అంతర్జాతీయ టీ20ల్లో తొలి శతకం నమోదు చేశాడు. చివరి రెండు ఓవర్లలో శ్రీలంక విజయానికి 23 పరుగులు అవసరం కాగా, 19 ఓవర్లో 11 పరుగులు వచ్చాయి. దీంతో శ్రీలంక విజయానికి 6 బంతుల్లో 12 అవసరం అయ్యాయి. దీంతో ఇరు జట్లలో ఉత్కంఠ తారస్థాయికి చేరింది. చివరి ఓవర్ వేసిన హర్షిత్ రాణా తొలి బంతికే నిస్సాంకను ఔట్ చేయడంతో ఒక్కసారిగా భారత శిబిరంలో ఆనందం వెల్లివిరిసింది. తర్వాతి మూడు బంతులకు 2, 1, 2 పరుగులు వచ్చాయి. ఐదో బంతికి శనక ఫోర్ కొట్టాడు. దీంతో శ్రీలంక విజయ సమీకరణం చివరి బంతికి మూడు పరుగులుగా మారింది. అయితే చివరి బంతికి రెండు పరుగులు రావడంతో మ్యాచ్ టై అయింది. భారత బౌలర్లలో హార్దిక్, వరుణ్, కుల్‌దీప్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా ఒక్కో వికెట్ తీశారు.

**మళ్లీ అదరగొట్టిన అభిషేక్..**

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. జట్టు స్కోర్ 15 పరుగుల వద్ద శుభ్‌మన్ గిల్ (4) ఔటయ్యాడు. అయితే సూర్యకుమార్ యాదవ్ (12)తో జట్టుకట్టిన అభిషేక్ శ్రీలంక బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో అభిషేక్ వరుసగా మూడు అర్ధశతకాలు బాదినట్లైంది. ఈ క్రమంలో 74 పరుగుల వద్ద సూర్య ఎల్బీగా వెనుదిరిగాడు. 92 పరుగుల వద్ద అసలంక బౌలింగ్‌లో అభిషేక్ శర్మ కమిందు మెండిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 10 ఓవర్లకు భారత్ 3 వికెట్ల నష్టానికి 100 పరుగులతో నిలిచింది. అభిషేక్ ఔటైన అనంతరం క్రీజులోకి వచ్చిన శాంసన్‌తో కలిసి తిలక్ వర్మ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఇద్దరు బ్యాటర్లు దూకుడుగా ఆడడంతో భారత్ 15 ఓవర్లకు 150 పరుగులతో నిలిచింది. 16వ ఓవర్లో శనక బౌలింగ్‌లో శాంసన్ ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన హార్దిక్ చమీరా బౌలింగ్‌లో వెనుదిరిగాడు. అనంతరం అక్షర్ పటేల్‌తో కలిసి తిలక్ వర్మ భారత్ స్కోర్‌ను 200 పరుగులు దాటించాడు. శ్రీలంక బౌలర్లలో తీక్షణ, చమీర, హసరంగ, శనక, అసలంక తలో వికెట్ తీసుకున్నారు.


SSLS CREATIONS
KANCHARLA ATCHYUTHRAO PRESENTS
ఉగాది శుభాకాంక్షలు
నిర్మాత కంచర్ల ఉపేంద్ర సహ నిర్మాతలు కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత
లైన్ ప్రొడ్యూసర్ కొల్లా వెంకట్రావు


SRI KANCHARLA ATCHUTA RAO
SSLS CREATIONS
KANCHARLA UPENDRA IN
PRODUCEER KANCHARLA ATCHUTA RAO
IPC 369
STORY - SCREENPLAY - WRITTEN - DIRECTION
VIJAY RAGHUNADHABHATLA
CO PRODUCEERS K SUBBALAKSHMI & K SUNEETHA
DOP GUNA SEKHARAN EDITING & DI SHYAM KUMAR P CO DIRECTORS RAJU & AKHIL
SFX


SSLS creations
విక్రమ్ కె దాస్
PRODUCER KANCHARLA ATCHUTA RAO
STORY - SCREEN PLAY - DIRECTOR BALU POLICHERLA
CO-PRODUCER KANCHARLA SUBBALAKSHMI KANCHARLA SUNITHA
DOP VIJAY J ANAND MUSIC PRITHIVY EDITOR GREY SON LYRICS SEERKAZHI SIRPI STUNT FIRE KARTHIK CHOREOGRAPHER DIANA
DESIGNING JINN FX


SRI KANCHARLA ATCHUTA RAO
PROUDLY PRESENTS
SSLS Creations
COMING SOON
Yadha Kumar's
VICTOR OVER ENEMIES
PRODUCER K.UPENDRA DIRECTOR YADHA KUMAR CO PRODUCERS K SUBBA LAKSHMI, K SUNITHA
GUNASEKARAN RAGHU KUNCHE SHYAM KUMAR .P PRASADULA MADHUBABU DRAGON PRAKASH B. KRISHNA DEVARAJ
RAJ KRISHNA BALU LOOKS RAJSEKHAR UTTAR KUMAR CHANDU RAMESH SURYANARAYANA TRINADH BABU
K. JANARDHAN VENKAT SEKHAR SURYA PRAKASH RAO PUSHYAMI RAMANA SUDHEER NAGARAJU



## హీరో మంచోడైతే నేను రెడీ అంటున్న అమ్మడు..!

ఓజీ సినిమా చూసిన వాళ్లందరికీ శ్రీయా రెడ్డి పేరు గుర్తుంటుంది. ఎందుకంటే ఆమె చేసిన రోల్ ఇంప్రెస్ చేస్తుంది. ఓజీ మాత్రమే కాదు ప్రశాంత్ నీల్, ప్రభాస్ కాంబోలో వచ్చిన సలార్ సినిమాలో కూడా ఆమె నటించింది. ఎక్కువగా నెగిటివ్ రోల్స్ చేయడానికి ఇష్టపడే శ్రీయా రెడ్డి ప్రశాంత్ నీల్ తనకు ఛాన్స్ ఇచ్చినప్పుడు నాకు క్యారెక్టర్ కావాలి.. అది కూడా మీ మగ హీరోలంతా మంచి వాళ్లు అయినప్పుడే అంటూ చెప్పిందట.. దానికి ప్రశాంత్ నీల్ మీ యాటిట్యూడ్ నాకు నచ్చిందని ఆమెకు సలార్ సినిమాలో ఛాన్స్ ఇచ్చారటఓజీ సినిమాల.ఇక సుజిత్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఓజీ సినిమాలో కూడా మరో పవర్ ఫుల్ రోల్ లో నటించింది శ్రీయా రెడ్డి. ఈ సినిమాకు వస్తున్న రెస్పాన్స్ చూసి ఆమె డైరెక్టర్ సుజిత్ ని ప్రశంసిస్తూ సోషల్ మీడియాలో మెసేజ్ చేసింది. సుజీత్ తనకు రాసిన క్యారెక్టర్ అద్భుతం సృష్టించింది. ఓజీ లాంటి సినిమా చేయడం.. అందులో గుర్తింపు తెచ్చుకోవడానికి ఒక సెల్ఫ్ కాన్ ఫిడెన్స్ ఉన్న డైరెక్టర్ అవసరం. సుజీత్ అలాంటి డైరెక్టరే అన్నారు శ్రీయా రెడ్డిఈ రోల్ కి తనని సెలెక్ట్ చేసినందుకు థాంక్స్. ఎప్పుడైనా సరే ఉన్నతంగా ఆలోచిస్తే అద్భుతాలు జరుగుతాయి. నేను చూసిన గొప్ప వ్యక్తుల్లో మీకు ఒకరు.. సుజీత్ ఈ విజయానికి మీరు పూర్తి అర్హులు అంటూ రాసుకొచ్చింది. కృషి, విశ్వాసం, మీరు చేసిన త్యాగాలు అన్నీ ఈ సినిమా విజయానికి నిదర్శనం అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు శ్రీయా రెడ్డితగిన పాత్ర ఇస్తే ఎప్పుడైన.తనకు తగిన పాత్ర ఇస్తే ఎప్పుడైనా సరే తాను నటించేందుకు రెడీ అంటూ శ్రీయా రెడ్డి మరోసారి ప్రూవ్ చేశారు. కెరీర్ మొదలు పెట్టి చాలా ఏళ్లు అవుతున్నా తనకు సూటయ్యే పాత్రలు చేస్తూ వచ్చారు ఆమె. ఐతే ఫిమేల్ నెగిటివ్ రోల్ చేయడం అంత ఈజీ కాదు. కానీ శ్రీయా రెడ్డి అందులో కూడా తన స్పెషాలిటీ చాటుతూ వచ్చారు.శ్రీయా రెడ్డి హీరోలు, కాంబినేషన్స్ బట్టి సినిమా చేయరు.. కథలో తన పాత్ర బాగుంటే చేస్తారు. సలార్ 1, ఓజీ ఇలా రెండు క్రేజీ ప్రాజెక్ట్స్ లో ఆమె భాగం అయ్యారు. కచ్చితంగా ఈ సినిమాల ఇంపాక్ట్ తో ఆమెకు మరిన్ని తెలుగు ఆఫర్లు వచ్చే ఛాన్సులు ఉన్నాయి.

## వైట్ డ్రెస్ లో అందాలతో ఆకట్టుకుంటున్న జాన్వీకపూర్!



సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత హీరోయిన్స్ ఎక్కువగా సోషల్ మీడియా లోనే కనిపిస్తూ ప్రేక్షకులకు, అటు అభిమానులకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా తమ వ్యక్తిగత విషయాలతో పాటు సినిమా విషయాలను కూడా ఇలా సోషల్ మీడియా ద్వారానే పంచుకుంటున్నారు. అంతేకాదు సినిమా ప్రమోషన్స్ ను కూడా ఇలా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ లో షేర్ చేస్తూ సినిమాకి కావాల్సిన ప్రమోషన్ కూడా చేసేస్తున్నారు. పైగా లేటెస్ట్ అప్డేట్ల కోసం ఈ సెలబ్రిటీలను ఫాలో అయ్యేవారు కూడా లేకపోలేదు.క్రమంగా వారికి ఫాలోవర్స్ పెరగడమే కాకుండా ఈ ఫాలోవర్స్ ఎక్కువ అవ్వడం వల్ల ఆదాయం కూడా భారీగానే లభిస్తోంది. వీటి ద్వారా పలు బ్రాండ్లకు ప్రమోషన్ చేస్తూ కూడా ఆదాయాన్ని సంపాదిస్తున్నారు.ఒకరకంగా చెప్పాలి అంటే.. ఈ సోషల్ మీడియా ఫ్లాట్ ఫార్మ్స్ హీరోయిన్స్ క్రేజ్ కి, ఆదాయానికి అతిపెద్ద పీట వేస్తున్నాయని చెప్పడంలో సందేహం లేదు. ఇదిలా ఉండగా.. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ.. తన గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న హీరోయిన్స్ లో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కూడా ఒకరు. నటనతోనే కాదు అందంతో కూడా ఆకట్టుకుంటున్న జాన్వీ కపూర్ శ్రీదేవి కూతురు అనిపించుకుంటోంది. తల్లికి తగ్గ అందంతో క్రేజ్ తో భారీ పాపులారిటీ సంపాదించుకున్న జాన్వీ కపూర్ తాజాగా వైట్ బాడీ కాన్ డ్రెస్ ధరించి అందాలతో మెస్మరైజ్ చేసింముఖ్యంగా ఎద అందాలను హైలెట్ చేస్తూ ధరించిన ఈ డ్రెస్ అభిమానులలో హీట్ పుట్టిస్తోంది అని చెప్పవచ్చు. అమ్మడి అందాలకు కుర్రాళ్ళు హీటెక్కిపోతున్నారు. ప్రస్తుతం జాన్వీ కపూర్ కి సంబంధించిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. జాన్వీ కపూర్ విషయానికి వస్తే.. ఇటీవల పరమ్ సుందరి అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈమె.. ఈ సినిమాతో ఫర్వాలేదు అనిపించుకుంది. ఇప్పుడు సన్నీ సంస్కారీకి తులసి కుమారీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. భారీ అంచనాల మధ్య రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ కార్యక్రమాలలో జోరుగా పాల్గొంటోంది జాన్వీ కపూర్ఈ సినిమా విషయానికి వస్తే.. కామెడీ రొమాంటిక్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రానికి శశాంక్ ఖైతాన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్, మెంటల్ డిసిపుల్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై కరణ్ జోహార్, అపూర్వ మెహతా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో వరుణ్ ధావన్ హీరోగా, జాన్వీ కపూర్ హీరోయిన్ గా సన్యా మల్హోత్రా, రోహిత్ సరాఫ్ తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు. వీరితోపాటు మనీష్ పాల్, అక్షయ్ ఒబెరాయ్ సహాయక పాత్రలు పోషిస్తూ ఉండడం గమనార్హం. దసరా సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## మగాళ్ల పట్ల ప్రపంచమంతా అన్యాయంగానే!: సిద్ధూ జొన్నలగడ్డ



అయితే ఇప్పుడు ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న సిద్ధూ జొన్నలగడ్డ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.

%టాలీవుడ్ యంగ్ హీరో, స్టార్ బాయ్ సిద్ధూ జొన్నలగడ్డ గురించి అందరికీ తెలిసిందే. ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఆయన.. స్పెషల్ ఫ్యాన్ బేస్ ను దక్కించుకున్నారు. పలు సినిమాలతో మంచి హిట్స్ ను అందుకున్న సిద్ధూ.. ఇప్పుడు సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు. వివిధ మూవీల్లో యాక్ట్ చేస్తున్నారఅయితే ఇప్పుడు ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న సిద్ధూ జొన్నలగడ్డ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం అవి సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ప్రస్తుత సమాజంతోపాటు ప్రపంచంలో అందరూ మగాళ్ళ పట్ల విచిత్రంగా ప్రవరిస్తున్నారని తెలిపారు. కొన్నిసార్లు కష్టాల్లో ఉన్నప్పుడు.. ఏమైపోయినా పట్టించుకోరని ఆవేదన వ్యక్తం చేశార"పురుషుల పట్ల సమాజంతోపాటు ప్రపంచం వింతగా ప్రవర్తిస్తాయి. మీరు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు.. ఎవరూ పక్కన ఉండరు. ఎవరూ పట్టించుకోరు. పోయినా పట్టించుకోరేమో. మీరు ఏదో ఒకటి చేయాలి, మీరు ఏదో సాధించాలి, అప్పుడు వెళ్లి నిల్చుంటే మర్యాద ఇస్తారు. కానీ ఆ మర్యాద చాలా జెలసీ" అని సిద్ధూ జొన్నలగడ్డ తెలిపారు"అది కూడా తప్పక ఒప్పుకోవడం. పురుషుడు ఏదో ఒకటి చేయకపోతే సర్వైవ్ కాలేడు. అది అసాధ్యం. అందుకే పురుషుల విషయంలో ప్రపంచమంతా అన్యాయంగా ప్రవర్తిస్తుంది" అని చెప్పారు. ప్రస్తుతం సిద్ధూ కామెంట్స్ ను అనేక మంది నెటిజన్లు సమర్థిస్తున్నారు. స్టార్ బాయ్ వ్యాఖ్యలపై తమ అభిప్రాయాలు కూడా వ్యక్తం చేస్తున్నారఇక సిద్ధూ కెరీర్ విషయానికొస్తే.. నాగచైతన్య జోష్ మూవీతో యాక్టివ్ మోడ్ లోకి వచ్చారు సిద్ధు. ఆ తర్వాత అనేక సినిమాల్లో నటించి మెప్పించారు. డీజే టిల్లు మూవీతో స్టార్ స్టేటస్ ను అందుకున్నారు. బ్లాక్ బస్టర్ హిట్ ను కూడా దక్కించుకున్నారు. ఆ తర్వాత డీజే టిల్లు సీక్వెల్ టిల్లు స్క్వేర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు సిద్ధురీసెంట్ గా జాక్ మూవీతో థియేటర్స్ లో సందడి చేసిన స్టార్ బాయ్.. డిజాస్టర్ ను అందుకున్నారు. ఆ సినిమా భారీ నష్టాలు తెచ్చిపెట్టింది. ఇప్పుడు తెలుసు కదా, టిల్లు క్యూబ్, బ్యాడాస్ సినిమాలు చేస్తున్నారు. అందులో తెలుసు

## ఓటీటీలోకి శివకార్తికేయన్ మదరాసి.. ఆ రోజు నుంచే స్ట్రీమింగ్!



%ప్రముఖ కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తమిళ్లో సినిమాలు చేస్తూ.. ఆ తమిళ్ చిత్రాలను ఇటు తెలుగులో కూడా డబ్బింగ్ ద్వారా విడుదల చేస్తూ ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ముఖ్యంగా రెమో, డాక్టర్ ఇలా పలు చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న శివ కార్తికేయన్ తాజాగా ఏ.ఆర్.మురగదాస్ దర్శకత్వంలో నటించిన చిత్రం 'మదరాసి'. ప్రముఖ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏ.ఆర్ మురగదాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్ గా నటించింది. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 5వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఈ సినిమా. కథా కథనం బలంగా లేకపోవడంతో ప్రేక్షకులు పెద్దగా ఈ సినిమాపై ఆసక్తి కనబరచలేదుపైగా ఈ సినిమాకి పోటీగా వచ్చిన ఘాటీ, లిటిల్ హార్ట్స్ సినిమాలు కూడా విడుదలయ్యాయి. ముఖ్యంగా మదరాసి, ఘాటీ సినిమాలతో పోల్చుకుంటే చిన్న సినిమాగా వచ్చిన లిటిల్ హార్ట్స్ మంచి విజయాన్ని అందుకుంది. ఇకపోతే ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలో ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి సిద్ధమైంది. ఈ మేరకు మేకర్స్ అధికారిక ప్రకటన చేశారు. అమెజాన్ ప్రైమ్ వేదికగా అక్టోబర్ ఒకటవ తేదీ నుంచి మదరాసి స్ట్రీమింగ్ కానుంది. నిజానికి ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ పై ఎప్పటినుంచో పలు రకాల డేట్స్ వినిపిస్తున్నప్పటికీ.. తాజాగా అధికారికంగా అమెజాన్ ప్రైమ్ ప్రకటించిందిమదరాసి సినిమా స్టోరీ విషయానికి వస్తే.. తమిళనాడులో తుపాకీ సంస్కృతిని అలవాటు చేసి ఆదాయాన్ని పెంపొందించుకోవాలని ఒక సిండికేట్ ప్రయత్నం చేస్తూ ఉంటుంది. విరాట్ (విద్యుత్ జమ్వాల్), చిరాగ్ (షబీర్ కల్లరక్కల్) అనే ఇద్దరు స్నేహితులను రంగంలోకి దింపి ట్రక్కుల కొద్దీ ఆయుధాలను ఆ సిండికేట్ తరలిస్తూ ఉంటుంది. అంతేకాదు ఇలా తరలించిన ఆయుధాలు అన్నింటిని ఒక ఫ్యాక్టరీకి చేరుస్తారు. ఈ విషయాన్ని ఎన్ఐఏ గ్రహిస్తుంది. వెంటనే ప్రేమ్ నాథ్ (బిజు మీనన్) నేతృత్వంలోని ఎన్ఐఏ దీనిని ఆపాలని ప్రయత్నం చేసినా అది వీలుపడదు. దాంతో ఆయుధాలు నిల్వ ఉంచిన ఫ్యాక్టరీ మొత్తాన్ని పేల్చివేయాలని ఒక ఆపరేషన్ నిర్వహిస్తారు. అయితే ఇందులో పాల్గొనాలి అంటే ఎవరైనా ఒకరు ప్రాణ త్యాగం చేయాల్సి ఉంటుందిఅలాంటి సమయంలో సరిగా ప్రేమ్ నాథ్.. వ్యక్తిగత కారణాలవల్ల ఆత్మహత్య చేసుకోవాలనుకున్న రఘురామ్ (శివ కార్తికేయన్) ను కలుస్తారు. అయితే ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి అయిందా? అసలు రఘురాం ఎవరు? ఎందుకు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నారు? ఈయనను ప్రేమ్ నాథ్ ఎలా కలిశారు? మరి వీళ్ళిద్దరి కలయికలో ఆ మిషన్ సక్సెస్ అయ్యిందా? ముఖ్యంగా రఘురామ్ కి ప్రాణాలంటే లెక్కలేనితనం ఎందుకు? ఇలా తదితర విషయాలన్నీ తెలియాలి అంటే సినిమా చూడాల్సిందే. నిజానికి ఈ సినిమా ఒక వర్గం ఆడియన్స్ ను బాగా మెప్పించింది.






Chief In Editor By KANCHARLA ATCHUTA RAO PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA...D.NO. 1-96-3,LIG-239/5,SECTOR-5,MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. "RNI,Title-Code:-APTEL/25/A2169", PRINTED By CHAITANYAVARADHI PRINTERSD.NO. 3-9, BHARINIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL : kancharlamediapvtltd@gmail.com, CELL : 8374758811*